

వైఎస్ షర్మిల మళ్లీ జగన్ దగ్గరికి రావడం ఖాయం


# అఖండ భూమి

AKANDA BHOOMI TELUGU DAILY

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య సంచలన దినపత్రిక




మోసపూరిత బడ్జెట్..50 రోజుల్లో రూ.65 వేల కోట్ల రిసిప్ట్స్‌పై అనుమానాలు


ప్రచురణ : కర్నూలు,ఆంధ్రప్రదేశ్ సంపుటి : 04 సంచిక : 24 ఎడిటర్ : ఎం ఈశ్వరయ్య పేజిలు : 08 శనివారం 21-03-2026 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,


### గ్యాస్ సరఫరాలో అపోహలు,

# ఆందోళలకు తావివ్వొద్దు

### ప్రజల్లో అనవసర భయాలను తొలగించాలి

- గృహ అవసరాల గ్యాస్ పక్కదారి పట్టకుండా చర్యలు
- వాణిజ్య అవసరాలకు ప్రాధాన్యతల ప్రకారం సరఫరా
- ఏజెన్సీల పెండింగ్ సరఫరాలు, అనుమానిత లావాదేవీలపై నిఘా
- ఆయిల్ కంపెనీల్లో గ్యాస్ నిల్వలు తగినంతగా ఉన్నాయి
- గ్యాస్ సరఫరాపై ఆయిల్ కంపెనీల ప్రతినిధులు, జాయింట్ కలెక్టర్లు, ఉన్నతాధికారులతో ఆహార, పౌరసరఫరాల శాఖ మంత్రివర్యులు శ్రీ నాదెండ్ల మనోహర్ గారి వీడియో కన్సరెన్స్



రాష్ట్రంలో ఎక్కడా గృహ అవసరాలకు సంబంధించిన వంట గ్యాస్ కొరత లేదు. ప్రజల్లో అపోహలు, భయాందోళనలు కలిగించే వారిపై అప్రమత్తంగా ఉండాలి. మిగతా 2లో

### ఉగాది రోజు కూడా చంద్రబాబు అబద్ధాలు'



ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉగాది పండుగ నాడు కూడా అబద్ధాలు చెప్పారని మాజీ మంత్రి ఆర్కే రోజా విమర్శించారు.

చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యాక జనం నవ్వుతున్నారని సిగ్గులేకుండా అబద్ధాలు చెబుతున్నారని మండిపడ్డారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉగాది పండుగ నాడు కూడా అబద్ధాలు చెప్పారని మిగతా 2లో

### ఇది నిరుద్యోగులను వంచించడమే..

# చంద్రబాబుది పచ్చి మోసం

### ఏపీలో నిరుద్యోగులకు కూటమి సర్కార్ మోసం : వైఎస్ షర్మిల

- ఉగాది పర్వదినం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విడుదల చేసిన జాబ్ క్యాలెండర్‌పై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.
- కేవలం 10,060 పోస్టులతో క్యాలెండర్ విడుదల చేసి, నిరుద్యోగ యువతను నమ్మించి నయవంచన చేశారని ఆమె ఆరోపించారు.



ఉగాది పర్వదినం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విడుదల చేసిన జాబ్ క్యాలెండర్‌పై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కేవలం 10,060 పోస్టులతో క్యాలెండర్ విడుదల చేసి, మిగతా 2లో

### షర్మిల పిల్లలకు జగన్ అన్యాయం: విజయమ్మ అఫిడవిట్



- వైఎస్ కుటుంబ ఆస్తుల వివాదంలో తల్లి విజయమ్మ వేసిన అఫిడవిట్ ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో సంచలనం సృష్టిస్తోంది.
- తన సొంత కుమారుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, తన మనవలైన షర్మిల పిల్లలకు అన్యాయం చేస్తున్నాడని ఆమె నేషనల్ కంపెనీ లా ట్రిబ్యూనల్ లో అఫిడవిట్ దాఖలు చేశారు.
- వైఎస్సార్ బ్రతికున్నంత వరకు ఆస్తుల పంపకం జరగలేదని, ఉన్నవన్నీ ఉమ్మడి కుటుంబ ఆస్తులేనని ఆమె కుండబద్దలు కొట్టారు.

వైఎస్ కుటుంబ ఆస్తుల వివాదంలో తల్లి విజయమ్మ వేసిన అఫిడవిట్ ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో సంచలనం సృష్టిస్తోంది. తన సొంత కుమారుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, తన మనవలైన షర్మిల పిల్లలకు అన్యాయం చేస్తున్నాడని మిగతా 2లో

### సంస్కృతికి సాంకేతికత

# జోడించి అభివృద్ధి

### ఓ వ్యక్తి వల్ల ఎక్కడ చూసినా భయం, విధ్వంసమే: సీఎం చంద్రబాబు

### పంట నష్టాలు తగ్గించండి

### పోలవరం, అమరావతిపై స్పష్టమైన హామీ

### కుటుంబ వ్యవస్థ పరిరక్షణకు కొత్త విధానాలు

### 2047 నాటికి తెలుగుజాతి నంబర్ వన్

- పరాభవ నామ సంవత్సర ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా వేడుకలను ఘనంగా నిర్వహించింది.
- ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ముఖ్యమంత్రి చంద్రబాబు, తెలుగు ప్రజలందరికీ ఉగాది శుభాకాంక్షలు తెలిపారు.
- 2047 నాటికి తెలుగు జాతిని ప్రపంచంలోనే నంబర్ వన్ కమ్యూనిటీగా నిలపాలన్నదే తన సంకల్పమని, ఆ దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.
- 2024కు ముందు రాష్ట్రంలో పండుగలు కూడా జరుపుకోలేని భయానక వాతావరణం ఉండేదని, అరాచకాలు, విధ్వంసంతో ప్రజలు విసిగిపోయారని చంద్రబాబు అన్నారు.
- రాష్ట్ర భవిష్యత్తును కాపాడాలనే సంకల్పంతో జనసేన, బీజేపీతో కలిసి ఎన్డీయే కూటమిగా ఏర్పడి ప్రజల ఆశీర్వాదంతో అధికారంలోకి వచ్చామని తెలిపారు.
- కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 21 నెలలుగా సమ్మిళిత సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని స్పష్టం చేశారు.

పరాభవ నామ సంవత్సర ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా వేడుకలను ఘనంగా నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ముఖ్యమంత్రి చంద్రబాబు, తెలుగు ప్రజలందరికీ ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ఈ నూతన సంవత్సరం అందరికీ శుభాలను, విజయాలను అందించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 2047 నాటికి తెలుగు జాతిని ప్రపంచంలోనే నంబర్ వన్ కమ్యూనిటీగా నిలపాలన్నదే తన సంకల్పమని, ఆ దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనే లక్ష్యాలుగా ఎన్డీయే ప్రభుత్వం రాష్ట్రాన్ని మిగతా 2లో



### పవన్ నాయకుడు మాత్రమే కాదని నమ్మకమని, ఆదరణ, ఆశ్రయం




- మళ్లీ వైసీపీలోకి అంటూ ప్రచారం..

పుల్‌స్టాప్ పెట్టిన బాలినేని ట్వీట్

- మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరావు మళ్లీ వైసీపీలోకి వెళ్తున్నారంటూ ప్రకాశం జిల్లా ఒంగోలు నియోజకవర్గంలో జోరుగా ప్రచారం జరుగుతోంది.అయితే ఈ ప్రచారంపై బాలినేని శ్రీనివాసరావు ఎక్స్ వేదికగా క్లారిటీ ఇచ్చారు.
- పవన్ నాయకుడు మాత్రమే కాదని నమ్మకమని, ఆదరణ, ఆశ్రయమని పేర్కొన్నారు.
- పవన్ కల్యాణ్‌తో తాను, తన కొడుకు ఉన్న ఫొటోను షేర్ చేశారు.

మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరావు మళ్లీ వైసీపీలోకి వెళ్తున్నారంటూ ప్రకాశం జిల్లా ఒంగోలు నియోజకవర్గంలో మిగతా 2లో

### ఇరాన్ యొక్క యురేనియం శుద్ధి చేసే సామర్థ్యాన్ని భారీగా దెబ్బతీశాం



- పశ్చిమ ఆసియా లో యుద్ధ మేఘాలు కమ్ముకున్న వేళ కీలక పరిణామం చోటుచేసుకుంది.

పశ్చిమ ఆసియా లో యుద్ధ మేఘాలు కమ్ముకున్న వేళ కీలక పరిణామం చోటుచేసుకుంది. మిగతా 2లో

### దశాబ్దాల తర్వాత వ్యతిరేక ఓట్లను ప్రకటించిన ప్రభుత్వం



ఉత్తర కొరియాలో జరిగిన పార్లమెంటు ఎన్నికల ఫలితాల్లో ఎప్పటిలాగే అధికార వర్కర్స్ పార్టీ ఆఫ్ కొరియా ఘన విజయం సాధించింది.

ఉత్తర కొరియాలో జరిగిన పార్లమెంటు ఎన్నికల ఫలితాల్లో మిగతా 2లో

### ట్రంప్ మాత్రమే ప్రపంచ శాంతిని సాధించగలరు



పశ్చిమాసియాలో యుద్ధం పతాకస్థాయికి చేరిన వేల జపాన్ ప్రధాన మంత్రి సనాఏ తకాఇచి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌పై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.

పశ్చిమాసియాలో యుద్ధం పతాకస్థాయికి చేరిన వేల జపాన్ ప్రధాన మంత్రి సనాఏ తకాఇచి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌పై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. మిగతా 2లో

### ముస్లిం సోదరులకు మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్‌సీపీ అ్యధ్యక్షుడు శ్రీ వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి 'ఈద్ ముబారక్'.



- ఎంవీఎస్ నాగిరెడ్డి తల్లి మృతి పట్ల వైఎస్ జగన్ సంతాపం
- ముస్లింలకు ఎంతో పవిత్రమైన రంజాన్ పండుగ సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్‌సీపీ అధ్యక్షుడు శ్రీ వైయస్ జగన్ ఈద్ ముబారక్ (శుభాకాంక్షలు) తెలిపారు.

ముస్లింలకు ఎంతో పవిత్రమైన రంజాన్ పండుగ సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్‌సీపీ అధ్యక్షుడు మిగతా 2లో

- ఉగాది పర్వదినాన తమ కూటమి ప్రభుత్వం రాష్ట్ర యువతకు తీపి కబురు చెప్పిందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు.
- రాష్ట్రంలో 10,060 ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేసినట్లు ఆయన ప్రకటించారు.
- నిర్దేశిత సమయంలోనే ఈ ఉద్యోగాల భర్తీ ప్రక్రియను పూర్తి చేస్తామని స్పష్టం చేశారు.
- ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని ప్రభుత్వం యువత ఆకాంక్షలను మనసుతో అర్థం చేసుకుంటోందని తెలిపారు.
- ఈ ఏడాది విడుదల చేసే నోటిఫికేషన్ల ద్వారా గ్రూప్ 1, గ్రూప్ 2, ఇంజనీరింగ్, టీచింగ్, యూనిఫాం సర్వీసెస్ వంటి పలు విభాగాల్లో పోస్టులను భర్తీ చేయనున్నట్లు వివరించారు.
- గత 20 నెలల కాలంలో తమ ప్రభుత్వం 30,607 ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించిందని పవన్ గుర్తుచేశారు.

### యువత ఆకాంక్షలను మనసుతో

# అర్థం చేసుకుంటోంది

### యువత కళ్లలో ఆనందం చూశాం

### నిర్దేశిత సమయంలో ఈ ఉద్యోగాలు భర్తీ చేస్తాం.

### ఉగాది నాడు మా కూటమి ప్రభుత్వం తీపి కబురు చెప్పింది: పవన్ కల్యాణ్

### సమయం వృథా చేయకుండా ప్రిపరేషన్‌లో నిమగ్నం కావాలి

ఉగాది పర్వదినాన తమ కూటమి ప్రభుత్వం రాష్ట్ర యువతకు తీపి కబురు చెప్పిందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు. రాష్ట్రంలో 10,060 ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేసినట్లు ఆయన ప్రకటించారు. నిర్దేశిత సమయంలోనే మిగతా 2లో



### 'హిందూ ధర్మ రక్ష' అంటూ ప్రకటనలు హాస్యాస్పదం



- మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై మంత్రి కొలుసు పార్థసారథి తీవ్ర విమర్శలు చేశారు.
- 'హిందూ ధర్మాన్ని భక్షించే వారే 'హిందూ ధర్మ రక్ష' అని సాక్షి పత్రికలో ప్రకటనలు ఇవ్వడం హాస్యాస్పదం' అని వ్యాఖ్యానించారు.

మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై మంత్రి కొలుసు పార్థసారథి తీవ్ర విమర్శలు చేశారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. 'హిందూ ధర్మాన్ని భక్షించే వారే 'హిందూ ధర్మ రక్ష' అని సాక్షి పత్రికలో ప్రకటనలు ఇవ్వడం మిగతా 2లో

## ఇరాన్ యొక్క యురేనియం శుద్ధి చేసే సామర్థ్యాన్ని భారీగా దెబ్బతీశాం

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన ప్రత్యక్ష విజ్ఞప్తి మేరకు, ఇరాన్‌లోని అత్యంత కీలకమైన 'అసలుయే' నాచురల్ గ్యాస్ ఫీల్డ్‌పై దాడులు చేయకూడదని ఇజ్రాయెల్ నిర్ణయించుకుంది.ఈ మేరకు ఇజ్రాయేల్ ప్రధాన మంత్రి బెంజమిన్ నెతన్యాహు అధికారిక ప్రకటన చేశారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కోరిక మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లుగా ప్రకటించారు. అంతర్జాతీయ ఇంధన మార్కెట్లను దృష్టిలో ఉంచుకుని, చమురు, గ్యాస్ సరఫరాకు ఆటంకం కలగకుండా ఉండేందుకు ట్రంప్ ఈ విజ్ఞప్తి చేసినట్లుగా తెలుస్తోంది. ఇరాన్ ఇంధన వనరులపై దాడులకు తాత్కాలిక విరామం ప్రకటించినప్పటికీ, ఇరాన్ సైనిక సామర్థ్యాన్ని ఇప్పటికే కోలుకోలేని విధంగా దెబ్బతీశామని నెతన్యాహు స్పష్టం చేశారు.గత 20 రోజులుగా అమెరికా-ఇజ్రాయెల్ సంయుక్తంగా నిర్వహించిన దాడుల వల్ల ఇరాన్ రక్షణ వ్యవస్థ ఛిన్నాభిన్నమైందని నెతన్యాహు పేర్కొన్నారు.

## దశాబ్దాల తర్వాత వ్యతిరేక ఓట్లను ప్రకటించిన ప్రభుత్వం

ఎప్పటిలాగే అధికార వర్కర్స్ పార్టీ ఆఫ్ కొరియా ఘన విజయం సాధించింది. ఈ నెల 15న జరిగిన ఈ ఎన్నికల్లో కిమ్ జోంగ్ ఉన్ నాయకత్వంలోని పార్టీ, దాని మిత్రపక్షాలు ఏకంగా 99.93 శాతం ఓట్లను కైవసం చేసుకున్నాయి. అయితే, ఈసారి ఫలితాల్లో ఒక అనూహ్యమైన, ఆసక్తికరమైన పరిణామం చోటుచేసుకుంది. దశాబ్దాల చరిత్రలో తొలిసారిగా అధికార అభ్యర్థులకు వ్యతిరేకంగా ఓట్లు పోలైన విషయాన్ని ఆ దేశ ప్రభుత్వమే అధికారికంగా ప్రకటించింది.ఉత్తర కొరియా 15వ సుప్రీం పీపుల్స్ అసెంబ్లీ కోసం జరిగిన ఈ ఎన్నికల్లో దేశవ్యాప్తంగా అన్ని స్థానాలనూ అధికార కూటమి అభ్యర్థులే గెలుచుకున్నారు. దేశంలో నమోదైన ఓటర్లలో ఏకంగా 99.99 శాతం మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని, ఇది ఒక రికార్డు అని ప్రభుత్వ మీడియా సంస్థ కొరియన్ సెంట్రల్ న్యూస్ ఏజెన్సీ ప్రకటించింది. విదేశాల్లో లేదా సముద్రంలో విధుల్లో ఉన్న కొద్దిమంది మాత్రమే ఓటు వేయలేదని తెలిపింది.ఫలితాల ప్రకారం అధికార పార్టీకి అనుకూలంగా 99.93 శాతం ఓట్లు పోలయ్యాయి. మిగిలిన 0.07 శాతం ఓట్లు అధికార అభ్యర్థులను తిరస్కరిస్తూ పోలైన వ్యతిరేక ఓట్లు అని ప్రభుత్వం అంగీకరించింది.

## ట్రంప్ మాత్రమే ప్రపంచ శాంతిని సాధించగలరు

ట్రంప్ మాత్రమే ప్రపంచ శాంతిని సాధించగలరని ఆకాశానికెత్తారు. వాషింగ్టన్‌లోని వైట్ హౌస్‌లో ట్రంప్‌తో జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. ప్రస్తుత ప్రపంచం తీవ్రమైన భద్రతా సవాళ్లను ఎదుర్కొంటోందని అన్నారు. అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థ భారీగా దెబ్బ తినే పరిస్థితి ఏర్పడుతోందని పేర్కొన్నారు. ఈ కఠిన పరిస్థితుల్లో శాంతి సాధనకు అవసరమైన ధైర్యం, దృఢ సంకల్పం ట్రంప్ వద్ద మాత్రమే ఉన్నాయని స్పష్టం చేశారు. అంతర్జాతీయ సమాజం తరఫున ఈ సందేశాన్ని ట్రంప్‌కు అందిస్తున్నట్లు తెలిపారు.ఇదే సందర్భంగా తకాఇచి ఇరాన్‌తో కూడా సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలిపారు. గల్ఫ్ దేశాలపై ఇరాన్ దాడులను ఖండిస్తున్నామని అన్నారు. హార్ముజ్ జలసంధి మూసివేత విషయంలో ఇరాన్ వైఖరిని తీవ్రంగా తప్పుబట్టారు. ఆ ప్రాంతంలో శాంతి భద్రతలు కాపాడటం అంతర్జాతీయ వాణిజ్యానికి అత్యంత కీలకమని పేర్కొన్నారు.

## షర్మిల పిల్లలకు జగన్ అన్యాయం: విజయమ్మ అఫిడవిట్

ఆమె నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ లో అఫిడవిట్ దాఖలు చేశారు.వైఎస్సార్ బ్రతికున్నంత వరకు ఆస్తుల పంపకం జరగలేదని, ఉన్నవన్నీ ఉమ్మడి కుటుంబ ఆస్తులేనని ఆమె కుండబద్దలు కొట్టారు. తన నలుగురు మనవలు, మనవరాళ్లకు ఆస్తులను సమానంగా పంచాలన్నదే వైఎస్సార్ ఆఖరి కోరిక , ఆజ్ఞ అని ఆమె గుర్తు చేశారు.జగన్ తన మేనల్లుడు, మేనకోడలికి దక్కాల్సిన వాటాను ఇవ్వకుండా మోసం చేయడంపై విజయమ్మ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. సరస్వతి సిమెంట్స్ షేర్లతో పాటు, బెంగళూరులోని యలహంక ఇల్లు కూడా షర్మిలదేనని, ఇది వైఎస్సార్ స్వయంగా ఇచ్చిన ఆదేశమని ఆమె స్పష్టం చేశారు. కేవలం రాజకీయ కారణాలతో లేదా ఇతర విభేదాలతో తన చెల్లెలి పిల్లలకు రావలసిన ఆస్తులను జగన్ అడ్డుకోవడం ధర్మం కాదని ఆమె అఫిడవిట్‌లో పేర్కొన్నారు. షర్మిల అడుగుతున్నది కేవలం తన పిల్లల భవిష్యత్తు కోసం ఆమెకు రావాల్సిన రాజ్యాంగబద్ధమైన వాటాయే తప్ప, జగన్ ఇచ్చే బహుమతి కాదని విజయమ్మ తేల్చి చెప్పారు.ఈ వివాదంలో తనను బినామీగా చిత్రించడంపై విజయమ్మ తీవ్రంగా విచారం వ్యక్తం చేశారు. దేవుడి సాక్షిగా నేను చెబుతున్నవి వాస్తవాలు. షర్మిల ఆస్తుల కోసం పాకులాడుతోందని జరుగుతున్న ప్రచారం అబద్ధం అని ఆమె పేర్కొన్నారు. ఇప్పటికైనా జగన్ మనసు మార్చుకుని తన మేనల్లుడు, మేనకోడలికి న్యాయం చేస్తాడని ఒక తల్లిగా ఆశిస్తున్నట్లు ఆమె తన అఫిడవిట్‌లో బాధపడ్డారు.ఎన్‌సీఎల్‌టీలో జగన్ వేసిన పిటిషన్‌కు కౌంటర్‌గా విజయమ్మ నేరుగా షర్మిల వైపు నిలబడటంతో ఈ వివాదం పతాక స్థాయికి చేరింది. జగన్ పేర్కొంటున్న బహుమతి వాదనను ఆమె పూర్తిగా ఖండించారు. వైఎస్సార్ వారసులుగా అందరికీ సమాన హక్కులు ఉండాలని కోరుతూ విజయమ్మ వేసిన ఈ అఫిడవిట్, జగన్ వైఖరిని తప్పుపడుతూ షర్మిల పోరాటానికి నైతిక బలాన్ని చేకూర్చింది.

## పవన్ నాయకుడు మాత్రమే కాదని నమ్మకమని, ఆదరణ, ఆశ్రయం

జోరుగా ప్రచారం జరుగుతోంది.అయితే ఈ ప్రచారంపై బాలినేని శ్రీనివాసరావు ఎక్స్ వేదికగా క్లారిటీ ఇచ్చారు. పవన్ నాయకుడు మాత్రమే కాదని నమ్మకమని, ఆదరణ, ఆశ్రయమని పేర్కొన్నారు. పవన్ కల్యాణ్‌తో తాను, తన కొడుకు ఉన్న ఫొటోను షేర్ చేశారు.కాగా బాలినేని తొలుత వైసీపీలో పని చేసిన విషయం తెలిసిందే. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జనసేనలో చేరారు. కానీ నియోజవర్గంలో జరుగుతున్న పరిణామాలతో మళ్లీ వైసీపీలోకి బాలినేని వెళ్తున్నారంటూ ఊహాగానాలు చెలరేగాయి. వీటన్నింటికీ ఉగాది సందర్భంగా ఆయన చెక్ పెట్టారు.మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి జనసేనాని పవన్ కల్యాణ్‌తో భేటీ అయిన సంగతి తెలిసిందే. తాడేపల్లిలోని జనసేన కార్యాలయంలో దాదాపు గంటన్నర పాటు వీరి సమావేశం జరిగింది. తన కుమారుడితో కలిసి పవన్ ను బాలినేని కలిశారు. సమావేశం ముగిసిన తర్వాత... మరో నాలుగు రోజుల్లో మరోసారి కలుద్దామంటూ బాలినేనికి పవన్ చెప్పారు. మరోవైపు, బాలినేని వైసీపీలో చేరుతారనే ప్రచారం జరుగుతోంది. మూడు రోజుల క్రితం ఒంగోలు వైసీపీ నేతలతో జరిగిన సమావేశంలో బాలినేని పేరును జగన్ ప్రస్తావించడం గమనార్హం.

## ముస్లిం సోదరులకు మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్‌సీపీ అ్యధ్యక్షుడు శ్రీ వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి 'ఈద్ ముబారక్'.

శ్రీ వైయస్ జగన్ ఈద్ ముబారక్ (శుభాకాంక్షలు) తెలిపారు. దీక్షలు, ఉపవాసాలు, దైవారాధన, దానధర్మాలు, చెడును త్యజించడం, సాటి మానవులకు సేవ, వంటి సత్కార్యాల ద్వారా అల్లాహ్ స్మరణలో తరించే ఈ రంజాన్ పండగ, సామరస్యానికి, సుహృద్భావానికి, సర్వమానవ సమానత్వానికి, కరుణకు, దాతృత్వానికి ప్రతీక అని ఆయన అన్నారు. అల్లాహ్ దీవెనలతో రాష్ట్ర ప్రజలకు, ప్రపంచ మానవాళికి సకల శుభాలు కలగాలని ఆకాంక్షించారు. పవిత్ర దివ్య ఖురాన్ అవతరించిన ఈ మాసంలో కఠిన ఉపవాస దీక్షలకు రంజాన్ ఒక ముగింపు వేడుక అని ఆయన గుర్తు చేశారు. మనిషిలోని చెడు భావనల్ని, అధర్మాన్ని, ద్వేషాన్ని రూపుమాపే గొప్ప పండుగ రంజాన్ అని శ్రీ వైయస్ జగన్ తన సందేశంలో తెలిపారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ మిషన్ మాజీ వైస్ చైర్మన్ ఎంవీఎస్ నాగిరెడ్డి మాతృమూర్తి మలిరెడ్డి నాగసుందర మణిమ్మ(89) మరణం పట్ల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు.

## 'హిందూ ధర్మ రక్ష' అంటూ ప్రకటనలు హాస్యాస్పదం

హాస్యాస్పదం' అని వ్యాఖ్యానించారు. పండుగల సమయంలో ప్రజలందరికీ మేలు జరగాలని కోరుకోకుండా.. కేవలం జగన్ బాగుండాలని మాత్రమే కోరుకోవడమే వైసీపీ నైజమని ఆరోపించారు. గత ఐదేళ్లలో హిందూ సంప్రదాయాలను గౌరవించిన దాఖలాలు లేవని, కల్తీ నెయ్యితో లడ్డూ తయారీ ద్వారా భక్తుల మనోభావాలను దెబ్బతీశారని మంత్రి ఆరోపించారు.జగన్ ఆలయాలకు వెళ్లకుండా ఇంట్లోనే సెట్టింగ్‌లు వేసి పూజలు చేస్తున్నట్లు నటించడం అలవాటుగా మారిందని మంత్రి విమర్శించారు. అబ్దుల్ కలాం వంటి మహానుభావులు సంప్రదాయాలను గౌరవించి డిక్లరేషన్ ఇచ్చారని.. కానీ జగన్ ఎప్పుడూ ఆ పని చేయలేదన్నారు.

## వైఎస్ షర్మిల మళ్లీ జగన్ దగ్గరికి రావడం ఖాయం

షర్మిల మళ్లీ జగన్ మోహన్ రెడ్డి దగ్గరికి రావడం ఖాయమని మాజీ మీాా రాచమల్లు శివప్రసాద్ రెడ్డి అన్నారు.వివేకా హత్య వ్యవహారంలో జగన్‌పై వైఎస్ షర్మిల చేస్న?న్న కామెంట్స్‌పై ఆయన స్పందించారు. వైఎస్ జగన్‌పై షర్మిల హద్దులు మీరి మాట్లాడారని రాచమల్లు మండిడ్డారు. షర్మిల, సునీత వైఎస్ కుటుంబ గౌరవాన్ని దిగజార్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆస్తులకు సంబంధించి షర్మిలకు జగన్ విడతలవారీగా రూ.236 కోట్లు ఇచ్చారని ఆరోపించారు. సీఎం చంద్రబాబు నాయుడుకు ప్రయోజనం చేకూర్చడమే షర్మిల ఉద్దేశమని విమర్శించారు. షర్మిల, వైఎస్ సునీతను ఎప్పటికైనా చంద్రబాబు నాయుడు మోసం చేస్తారని రాచమల్లు శివప్రసాద్ రెడ్డి వ్యాఖ్యానించారు.

## మోసపూరిత బడ్జెట్..50 రోజుల్లో రూ.65 వేల కోట్ల రిసిప్ట్స్‌పై అనుమానాలు

హైదరాబాద్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ మోసపూరితంగా ఉందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్‌కుమార్ ఆరోపించారు. శుక్రవారం అసెంబ్లీ ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ప్రవేశపెట్టిన బడ్జెట్ అంకెల గారడీలా ఉందని విమర్శించారు.2025--26 ఆర్థిక సంవత్సరంలో రూ.2,29,720 కోట్ల రెవెన్యూ సంపాదిస్తామని గత బడ్జెట్లో ప్రభుత్వం ప్రకటించి కేవలం రూ.2,03,000 కోట్లు మాత్రమే ఆదాయం వచ్చిందని ఈ బడ్జెట్లో పేర్కొన్నారని తెలిపారు. కాగ్ నివేదిక ప్రకారం జనవరి 2026 వరకు ప్రభుత్వం రెవెన్యూ ఆదాయం కేవలం రూ.1,38,371 కోట్లు మాత్రమే వచ్చిందని వెల్లడించిందని వివరించారు.ప్రభుత్వ లెక్కల ప్రకారం రూ.2,03,000 కోట్లు సాధించాలంటే, జనవరి 2026 నుండి ఇప్పటివరకు అంటే 50 రోజుల్లో రూ.65 వేల కోట్ల రెవెన్యూ రిసెప్ట్స్ వచ్చాయని మంత్రి ప్రకటించడంపై అనుమానాలు వ్యక్తం చేశారు.

# సంస్కృతికి సాంకేతికత జోడించి అభివృద్ధి

ముందుకు నడిపిస్తుందని ఆయన భరోసా ఇచ్చారు.ఉగాది పండుగ తెలుగువారి తొలి పండుగ అని, మన సంస్కృతి, సాంప్రదాయాల్లో సైన్స్ ఇమిడి ఉందని చంద్రబాబు వివరించారు. ఉగాది పచ్చడి జీవితంలోని కష్టసుఖాలకు ప్రతీక అని పేర్కొన్నారు. మన ఆచారాలైన వాస్తు, యోగా, ధ్యానం వెనుక శాస్త్రీయత దాగి ఉందని, ఆరోగ్యకరమైన జీవనశైలికి ఇవి దోహదపడతాయని అన్నారు. గతంలో తాను ఐటీ ప్రాముఖ్యతను గుర్తించి ప్రోత్సహించడం వల్లే నేడు తెలుగువారు ప్రపంచవ్యాప్తంగా ఉన్నత స్థానాల్లో ఉన్నారని గుర్తుచేశారు. ఇప్పుడు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, క్వాంటం కంప్యూటింగ్ వంటి నూతన సాంకేతికతలను అందిపుచ్చుకుని భవిష్యత్తుకు బాటలు వేయాలని సూచించారు. తాను కూడా సెల్ ఫోన్ ద్వారానే పాలన సాగిస్తూ, టెక్నాలజీని సద్వినియోగం చేసుకుంటున్నానని తెలిపారు.

సంక్షేమం, అభివృద్ధే ధ్యేయం

2024కు ముందు రాష్ట్రంలో పండుగలు కూడా జరుపుకోలేని భయానక వాతావరణం ఉండేదని, అరాచకాలు, విధ్వంసంతో ప్రజలు విసిగిపోయారని చంద్రబాబు అన్నారు. రాష్ట్ర భవిష్యత్తును కాపాడాలనే సంకల్పంతో జనసేన, బీజేపీతో కలిసి ఎన్డీయే కూటమిగా ఏర్పడి ప్రజల ఆశీర్వాదంతో అధికారంలోకి వచ్చామని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 21 నెలలుగా సమ్మిళిత సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని స్పష్టం చేశారు. సమాజంలో అట్టడుగున ఉన్న 20 శాతం మందిని పైకి తీసుకురావడానికి, ఆర్థికంగా నిలదొక్కుకున్న 10 శాతం మంది చేయూతనివ్వాలని కోరుతూ 'మార్గదర్శి బంగారు కుటుంబం' అనే కొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు వెల్లడించారు.యువత భవిష్యత్తుకు తమ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఉగాది పండుగ సందర్భంగా చంద్రబాబు కీలక ప్రకటన చేశారు. ఇకపై ప్రతి ఏటా ఉగాది రోజున ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా 10,060 ఉద్యోగాల భర్తీకి ప్రకటన చేశారు. ఇందులో గ్రూప్-1, గ్రూప్-2, హోంశాఖ, ఉన్నత విద్య, ఇంజనీరింగ్ వంటి పలు విభాగాల్లో ఖాళీలను భర్తీ చేయనున్నట్లు తెలిపారు. మే 15 నుంచి అక్టోబర్ 15 మధ్య ఈ ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇచ్చి నియామక ప్రక్రియ పూర్తి చేస్తామన్నారు. ఇప్పటికే అధికారంలోకి వచ్చాక తొలి సంతకంతో మెగా డీఎస్సీ ద్వారా 15,941 టీచర్ పోస్టులు, 5,757 కానిస్టేబుల్ పోస్టులతో సహా మొత్తం 30,607 ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చామని, ప్రైవేటు రంగంలో 6.28 లక్షల ఉద్యోగాలు కల్పించామని గుర్తుచేశారు.రాష్ట్ర సమగ్రాభివృద్ధికి కట్టుబడి ఉన్నామని, అందులో భాగంగానే పోలవరం, అమరావతి ప్రాజెక్టులను పూర్తి చేస్తామని చంద్రబాబు పునరుద్ఘాటించారు. వచ్చే ఏడాది గోదావరి పుష్కరాలు ప్రారంభమయ్యేలోగా పోలవరం ప్రాజెక్టును పూర్తిచేసి జాతికి అంకితం చేస్తామని స్పష్టం చేశారు. దీనికి అవసరమైన నిధుల కోసం కేంద్ర ప్రభుత్వం సహకరిస్తోందని, త్వరలోనే మిగిలిన నిధులను కూడా సమకూర్చుకుని పనులు వేగవంతం చేస్తామన్నారు. అమరావతి దేవతల రాజధాని మాత్రమే కాదని, అది ఐదు కోట్ల ప్రజల రాజధాని అని పేర్కొన్నారు. అమరావతిని అత్యున్నత స్థాయిలో అభివృద్ధి చేసి, సమస్యలు లేని రాష్ట్రంగా తీర్చిదిద్దాలని వెంకటేశ్వర స్వామిని ప్రతిరోజూ ప్రార్థిస్తానని తెలిపారు.మారుతున్న కాలంతో పాటు కుటుంబ వ్యవస్థలో వస్తున్న మార్పులపై చంద్రబాబు ఆందోళన వ్యక్తం చేశారు. జనాభా తగ్గుదల వల్ల భవిష్యత్తులో అనేక సమస్యలు తలెత్తుతాయని, అందుకే జనాభా నిర్వహణపై కొత్త పాలసీ తీసుకురానున్నట్లు తెలిపారు. "ఒకరు వద్దు, ఇద్దరు ముద్దు, ముగ్గురుంటే ఇంకా మంచిది" అనే నినాదంతో ముందుకెళ్తామన్నారు. ఇద్దరు, ముగ్గురు పిల్లలను కనే దంపతులకు ఆర్థిక ప్రోత్సాహకాలు అందిస్తామని ప్రకటించారు. 'తల్లికి వందనం' వంటి పథకాల ద్వారా ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి ఆర్థిక సహాయం అందించి కుటుంబాలను ప్రోత్సహిస్తామని చెప్పారు. పెద్ద కుటుంబాలు సుఖసంతోషాలకు నిలయాలని, విడిపోవడం కంటే కలిసి ఉండటానికే ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని స్పష్టం చేశారు.ప్రపంచ రాజకీయ, ఆర్థిక పరిస్థితులు మనపై ప్రభావం చూపుతాయని, ఇలాంటి సమయంలో మనం తప్పులు చేయకుండా జాగ్రత్తగా ముందుకు సాగాలని చంద్రబాబు హితవు పలికారు. పరాభవ నామ సంవత్సరం తెలుగుజాతి కీర్తి ప్రతిష్ఠలను ప్రపంచానికి చాటిచెప్పే సంవత్సరంగా నిలవాలని ఆకాంక్షించారు. 2047 నాటికి భారతదేశ స్వాతంత్ర్య శతాబ్ది ఉత్సవాల నాటికి తెలుగువారు ప్రపంచంలోనే నంబర్ వన్‌గా నిలవాలనే సంకల్పాన్ని ప్రతి ఒక్కరూ తీసుకోవాలని కోరారు. సంపదతో పాటు విలువలను కాపాడుకుంటూ, సంస్కృతి, సాంప్రదాయాలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని గుర్తుచేస్తూ, అందరికీ మరోసారి ఉగాది శుభాకాంక్షలు తెలిపి తన ప్రసంగాన్ని ముగించారు.గత ఐదేళ్లు ఓ వ్యక్తి వల్ల ఎక్కడ చూసినా భయం, విధ్వంసాలేనని, ఉగాది(ఖస్త్రుఃఎఱ ఖీవర్) పండగ కూడా చేసుకోలేని పరిస్థితి ఉండేదని సీఎం చంద్రబాబు నాయుడుఅన్నారు.విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించిన ఉగాది వేడుకల్లో ఆయన ప్రసంగించారు. అమరావతితో పాటు అన్ని ప్రాంతాలను డెవలప్‌మెంట్ చేస్తున్నామని తెలిపారు. కుట్రలపై ఏమరుపాటు లేకుండా రాజీలేకుండా పోరాటం చేస్తామని తెలిపారు. నీటి భద్రత, ప్రకృతి పరిరక్షణపై ప్రత్యేక శ్రద్ధ పెట్టామని చెప్పారుఈసారి మూడోసారి తాను కృష్ణా పుష్కరాలను నిర్వహించబోతున్నానని తెలిపారు. ఉగాది షడ్రుచుల మాదిరిగానే మన జీవితాల్లో కష్టాలు, సుఖాలు ఉంటాయని తెలిపారు. పండగలు ప్రజల ఆరోగ్యకరమైన జీవనశైలిని నేర్పిస్తాయని చంద్రబాబు పేర్కొన్నారు.తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ఇందుకోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నామని తెలిపారు. బడ్జెట్ అంటే కేవలం అంకెల చుట్టూ తిరిగే సంఖ్యల గారడీ కాదని.. వాస్తవాలకు దగ్గరగా, ప్రజల అవసరాలకు అనుగుణంగా దీనిని రూపొందించామని అన్నారు. గొప్పల కోసం మేము ఎప్పుడూ అబద్ధాలు చెప్పబోమన్నారు. తమ ప్రభుత్వంలో సంక్షేమానికి, మహిళాభివృద్ధికి తొలి ప్రాధాన్యత ఉంటుందని ఆయన వెల్లడించారు. మహిళా సాధికారత దిశగా కీలక కేటాయింపులు చేసినట్లు సూచించారు. రాష్ట్ర సంస్కృతిని కాపాడటంలో తమ ప్రభుత్వం ముందుంటుందని, గద్దర్ అవార్డుల ద్వారా కళాకారులను గౌరవించామని తెలిపారు. అలాగే మేడారం జాతరను అత్యంత వైభవోపేతంగా నిర్వహించామని గుర్తు చేశారు.రాష్ట్ర వార్షిక బడ్జెట్ రూ.3,24,234 కోట్లుని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తెలిపారు.

# యువత ఆకాంక్షలను మనసుతో అర్థం చేసుకుంటోంది

ఈ ఉద్యోగాల భర్తీ ప్రక్రియను పూర్తి చేస్తామని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ సోషల్ మీడియాలో స్పందిస్తూ... ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని ప్రభుత్వం యువత ఆకాంక్షలను మనసుతో అర్థం చేసుకుంటోందని తెలిపారు. ఈ ఏడాది విడుదల చేసే నోటిఫికేషన్ల ద్వారా గ్రూప్ 1, గ్రూప్ 2, ఇంజనీరింగ్, టీచింగ్, యూనిఫాం సర్వీసెస్ వంటి పలు విభాగాల్లో పోస్టులను భర్తీ చేయనున్నట్లు వివరించారు.గత 20 నెలల కాలంలో తమ ప్రభుత్వం 30,607 ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించిందని పవన్ గుర్తుచేశారు. ఇటీవల ఉపాధ్యాయ, కానిస్టేబుల్ పోస్టులకు ఎంపికైన వారికి నియామక పత్రాలు అందించినప్పుడు యువత కళ్లలో ఆనందం చూశామని తెలిపారు. తాజా ప్రకటన నేపథ్యంలో ఉద్యోగార్థులు ఏమాత్రం సమయం వృథా చేయకుండా ప్రిపరేషన్‌లో నిమగ్నం కావాలని ఆయన పిలుపునిచ్చారు.ఉగాది పర్వదినాన రాష్ట్ర యువత కోసం జాబ్ క్యాలెండర్ ప్రకటించి మా కూటమి ప్రభుత్వం తీయటి కబురు చెప్పింది అని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ హర్షం వ్యక్తం చేశారు. జాబ్ క్యాలెండర్‌పై ఆయన ఎక్స్ వేదికగా స్పందించారు. 'మొత్తంగా 10,060 ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీకి జాబ్ క్యాలెండర్ విడుదల చేశాం. నిర్దేశిత సమయంలో ఈ ఉద్యోగాలు భర్తీ చేస్తాం. సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం యువత ఆకాంక్షలను మనసుతో అర్థం చేసుకుంటోంది. ఈ 20 నెలల కాలంలో 30,607 ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చాం. ఉపాధ్యాయ, కానిస్టేబుల్ పోస్టులకి ఎంపికైన వారికి నియామకపత్రాలు అందించినప్పుడు వారి కళ్లలో ఆనందం చూశాం' అని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

వీటి టెండర్లలో రూ.1000 కోట్ల స్కాం జరిగిందని అన్నారు. ఇందులో బీజేపీ వారికి ఒకటి, రెండు ప్యాకేజీలు దక్కాయని తెలిపారు. సమయం వచ్చినప్పుడు ఆ వివరాలన్నీ బయటపెడతామని స్పష్టం చేశారు.రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు 76 ఇంటిగ్రేటెడ్ స్కూళ్లకు టెండర్లు పూర్తి చేయగా, అందులో ఒక్కటంటే ఒక్కటి కూడా బీఆర్ఎస్ సిట్టింగ్ ఎమ్మెల్యేలున్న 26 నియోజక వర్గాలకు ఇవ్వలేదని హరీశ్‌రావు తెలిపారు. కక్షపూరితంగానే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు స్కూళ్లు మంజూరు చేయలేదని విమర్శించారు. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన 10 మంది పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలకు, అలాగే కొందరు బీజేపీ ఎమ్మెల్యేలకు మాత్రం స్కూళ్లు కేటాయించారని తెలిపారు.ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల టెండర్లలో భారీ అవినీతి జరుగుతోందని హరీశ్‌రావు అన్నారు. కాంట్రాక్టర్లు ఆర్గనైజ్డ్ రింగ్ గా అయ్యి పనులను పంచుకుంటున్నారని అన్నారు. 76 స్కూళ్లకు సంబంధించిన ప్రతి టెండర్ కి ఎక్సెస్ ధర కోట్ చేసి దక్కించుకున్నారని తెలిపారు. టెండర్లలో కనిష్టంగా 4.59% నుంచి గరిష్టంగా 4.96% ఎక్సెస్‌తో, నిబంధనల ప్రకారం 5% దాటకుండా పక్కా ప్లాన్‌తో కొల్లగొట్టారని విమర్శించారు. ఒక్కో స్కూలుకు రూ. 250 కోట్లు కేటాయించగా, అందులో సివిల్ వర్క్స్ కోసమే సుమారు రూ. 150 కోట్లకు పైగా ఖర్చు చేస్తున్నారని చెప్పారు. 76 స్కూళ్లకు సంబంధించి ప్రభుత్వ అంచనా వ్యయం రూ. 10,199.54 కోట్లు కాగా, కాంట్రాక్టర్లు దాన్ని రూ. 10,693.55 కోట్ల ఎక్సెస్‌తో దక్కించుకున్నారని అన్నారు. అంటే కేవలం ఈ టెండర్ల ద్వారా సుమారు రూ. 494 కోట్లు ప్రజాధనాన్ని అదనంగా దోచిపెడుతున్నారని స్పష్టం చేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న కొడంగల్ తో పాటు, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నియోజకవర్గం మధిరల్లో అత్యధికంగా 4.95% ఎక్సెస్ ధరకు టెండర్లు కేటాయించడం పలు అనుమానాలకు కలిగిస్తున్నాయని హరీశ్‌రావు అన్నారు. డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క నియోజకవర్గంలో 4.95 ఎక్సెస్.. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నియోజకవర్గం హుజూర్ నగర్ లో 4.95 ఎక్సెస్ కు టెండర్ ఇచ్చారని తెలిపారు. మంత్రి పొన్నం ప్రభాకర్ నియోజకవర్గం హుస్నాబాద్ లో 4.95 ఎక్సెస్ కు టెండర్ ఇచ్చారని.. మంత్రి జూపల్లి కృష్ణారావు నియోజకవర్గం కొల్లాపూర్ లో 4.77 ఎక్సెస్ కు టెండర్ ఇచ్చారని చెప్పారు. మంత్రి కొండా సురేఖ నియోజకవర్గం వరంగల్ ఈస్ట్ లో 4.99 ఎక్సెస్ కు టెండర్ ఇచ్చారన్నారు. మంత్రి కోమటి రెడ్డి వెంకటరెడ్డి నియోజకవర్గం నల్గొండలో 4.87 ఎక్సెస్ కు టెండర్ ఇచ్చారన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నియోజకవర్గం ఖమ్మంలో 4.95 ఎక్సెస్ కు టెండర్ ఇచ్చారని తెలిపారు. మంత్రి సీతక్క నియోజవర్గం ములుగులో 4.95 ఎక్సెస్ కు టెండర్ ఇచ్చారని పేర్కొన్నారు. మంత్రి దామోదర రాజనర్సింహా నియోజకవర్గం ఆంథోల్ లో 4.99 కు ఎక్సెస్ టెండర్ ఇచ్చారని.. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ నియోజకవర్గం వికారాబాద్ లో 4.89 కు ఎక్సెస్ టెండర్ ఇచ్చారని.. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు నియోజకవర్గం మంథనిలో 4.89 కు ఎక్సెస్ టెండర్ ఇచ్చారని తెలిపారు.

# గ్యాస్ సరఫరాలో అపోహలు, ఆందోళలకు తావివ్వొద్దు

గ్యాస్ సరఫరా వాస్తవ పరిస్థితిని జాయింట్ కలెక్టర్లు, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారులు ఎప్పటికప్పుడు మీడియా ముఖంగా ప్రజలకు తెలియజేయాలి. ప్రజల్లో నెలకొన్న అనవసర అపోహలు, భయాలను పారద్రోలేలా పని చేయాలని రాష్ట్ర ఆహార, పౌర సరఫరాల శాఖ మంత్రివర్యులు శ్రీ నాదెండ్ల మనోహర్ గారు అధికారులకు సూచించారు. వాణిజ్య అవసరాలకు సంబంధించిన గ్యాస్ సరఫరాను కూడా ప్రాధాన్యత ప్రకారం ఇబ్బంది లేకుండా అందించాలని కోరారు. రాష్ట్రంలో గ్యాస్ సరఫరా పరిస్థితిపై శుక్రవారం ఆయిల్ కంపెనీల ప్రతినిధులు, పౌరసరఫరాల శాఖ ఉన్నతాధికారులు, జిల్లా జాయింట్ కలెక్టర్లు, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారులతో మంత్రివర్యులు వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయిల్ కంపెనీల ప్రతినిధులు రాష్ట్రంలో రోజువారీ గ్యాస్ బుకింగ్ లు, నిల్వలు, డెలివరీలపై గత వారం రోజుల నివేదిక వివరాలను మంత్రి గారికి తెలియజేశారు. అనంతరం జిల్లాల వారీగా ప్రస్తుత పరిస్థితిని శ్రీ నాదెండ్ల మనోహర్ గారు అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా శ్రీ మనోహర్ గారు మాట్లాడుతూ... " సోషల్ మీడియాలో కొందరు కావాలని గ్యాస్ సరఫరా విషయంలో ప్రజల్లో భయాందోళనలు కలిగించేలా మాట్లాడుతున్నారు. దీనివల్ల ప్రజల్లో అపోహలు, ఆందోళనలు ఎక్కువవుతున్నాయి. గత వారం రోజుల్లో ఇలాంటి అపోహల వల్లనే అధికంగా బుకింగ్స్ జరిగాయి. రాష్ట్రంలో ఎక్కడా గ్యాస్ కొరత లేదు. ముఖ్యంగా గృహ అవసరాలకు ఏ మాత్రం ఇబ్బందులు లేకుండా సాఫీగా గ్యాస్ సరఫరా చేస్తున్నాం. వాణిజ్య అవసరాలకు కూడా ప్రస్తుతానికి పెద్ద ఇబ్బందులేవీ లేవు. ఆస్పత్రులు, పాఠశాలలు, వసతి గృహాలు, అత్యవసర సర్వీసులకు మొదటి ప్రాధాన్యం ఇస్తూ వాణిజ్య అవసరాల గ్యాస్ ను సరఫరా చేస్తున్నాం. క్రమంగా గ్యాస్ సరఫరా మరింత మెరుగయ్యేలా ప్రణాళికాబద్ధంగా సమష్టిగా పనిచేయాలి. జిల్లాస్థాయిలోనూ జాయింట్ కలెక్టర్లు, పౌర సరఫరాల శాఖ అధికారులు ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకొని గ్యాస్ సరఫరా వాస్తవ పరిస్థితిని పత్రికల ద్వారా ప్రజలకు చేరవేయాలి. దీనివల్ల ప్రజల్లో భయాందోళనలు తగ్గుతాయి.

సప్లై చైన్ బ్రేక్ కాకుండా చూడాలి

గ్యాస్ సరఫరా సప్లై చైన్ బ్రేక్ కాకుండా చూసుకోవాలి. గృహ అవసరాలకు కేటాయించిన గ్యాస్ పక్కదారి పట్టకుండా చూసుకోవల్సిన బాధ్యతను క్షేత్రస్థాయిలో సమర్థంగా చేపట్టాలి. అప్పుడే క్షేత్రస్థాయిలో పరిస్థితి క్రమపద్ధతిలో వెళ్తుంది. బుకింగ్ చేసుకున్న వినియోగదారులకు గ్యాస్ సరఫరా తేదీని సైతం ఏజెన్సీల నిర్వాహకులు ఫోన్ లో స్పష్టంగా తెలియజేయండి. అప్పుడు ఏజెన్సీ కార్యాలయాల వద్దకు వినియోగదారులు రాకుండా ఉంటారు. రద్దీ లేకుండా కనిపిస్తుంది. తహశీల్దార్లు, ఆర్డీవోలతో పాటు, తూనికలు, కొలతల శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో విస్తృతంగా తనిఖీలు చేపట్టండి. ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి గ్యాస్ పక్కదోవ పట్టకుండా, బ్లాక్ మార్కెటింగ్ వైపు వెళ్లకుండా చూడాలి. గత వారం ఆందోళనలతో కూడిన గ్యాస్ బుకింగ్స్ అధికంగా జరిగాయి.

# ఇది నిరుద్యోగులను వంచించడమే.. చంద్రబాబుది పచ్చి మోసం

నిరుద్యోగ యువతను నమ్మించి నయవంచన చేశారని ఆమె ఆరోపించారు. రాష్ట్రంలో లక్షల సంఖ్యలో ఖాళీలుంటే, ప్రభుత్వం ప్రకటించిన పోస్టుల సంఖ్య "ఖాళీలు బారెడు.. నోటిఫికేషన్లు చారెడు" అన్నట్లుగా ఉందని ఎద్దేవా చేశారు.ఉగాది రోజున సీఎం చంద్రబాబు 10,060 పోస్టుల భర్తీకి జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేశారు. మే 15 నుంచి అక్టోబరు వరకు ఈ నియామకాలు పూర్తి చేస్తామని, ఇకపై ప్రతి ఏటా ఉగాదికి క్యాలెండర్ ఇస్తామని ప్రకటించారు. ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు సృష్టిస్తామన్న హామీని నెరవేరుస్తామని స్పష్టం చేశారు.అయితే, ప్రభుత్వ ప్రకటనపై షర్మిల ఘాటుగా స్పందించారు. "కొండంత రాగం తీసి కూసంత పాట పాడినట్లు" కూటమి ప్రభుత్వ తీరు ఉందని విమర్శించారు. జాబ్ క్యాలెండర్ పేరుతో చంద్రబాబు చేసింది పచ్చి మోసమని, ముష్టి 10 వేల పోస్టులకు షెడ్యూల్ ఇచ్చి గొప్పలు చెప్పుకోవడం సిగ్గుచేటని మండిపడ్డారు. రెండేళ్లుగా నిరుద్యోగులను ఊరించి చివరకు ఉసూరుమనిపించారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వివిధ శాఖల్లోని ఖాళీలపై ఆమె ప్రభుత్వాన్ని నిలదీశారు. "విద్యాశాఖలో 30 వేలు, పోలీస్ శాఖలో 19,999, ఇంజనీరింగ్ విభాగంలో 20 వేలు, పంచాయతీ రాజ్‌లో 26 వేలు, మున్సిపల్ శాఖలో 27 వేలు, రెవెన్యూలో 13 వేలు, వైద్యశాఖలో 26 వేల ఖాళీలను వెంటనే నింపుతామని ఇచ్చిన హామీలు ఏమయ్యాయి?" అని షర్మిల ప్రశ్నల వర్షం కురిపించారు.రాష్ట్రంలోని 153 విభాగాల్లో కలిపి 1.80 లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని, రెండేళ్లకు కలిపి కనీసం 50 వేల ఉద్యోగాలనైనా భర్తీ చేయాల్సి ఉందని ఆమె అన్నారు. 50 లక్షల మంది నిరుద్యోగులున్న రాష్ట్రంలో ఇలాంటి క్యాలెండర్లు కాకుండా భారీ స్థాయిలో ఖాళీలను భర్తీ చేయాలని కాంగ్రెస్ పార్టీ పక్షాన డిమాండ్ చేశారు. అలాగే, ప్రతిపక్షంలో ఉండగా ఇచ్చిన హామీ మేరకు ఉద్యోగాల దరఖాస్తుకు వయోపరిమితిని 42 నుంచి 46 ఏళ్లకు పెంచాలని ఆమె ప్రభుత్వాన్ని కోరారు. కోచింగ్ సెంటర్లలో లక్షలు ఖర్చు చేసి ఎదురుచూస్తున్న యువతకు న్యాయం చేయాలని షర్మిల డిమాండ్ చేశారు.కూటమి ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ అంటూ రెండేళ్లుగా ఊరించి ఉసూరుమనిపించిందని ఏపీ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఆరోపించారు. కొండంత రాగం తీసి కూసంత పాట పాడినట్లుందని, నిరుద్యోగ బిడ్డలను నమ్మించి నయవంచన చేసిందని ట్విటర్ వేదికలో విమర్శించారు.జాబ్ క్యాలెండర్ పేరుతో చంద్రబాబు చేసింది పచ్చి మోసమని, ముష్టి 10 వేల పోస్టులకు షెడ్యూల్ ఇచ్చి, మాట నిలబెట్టుకున్నామని, జాబ్ ఫస్ట్ విధానమని గొప్పలు చెప్పడం సిగ్గుచేటని పేర్కొన్నారు.

# ఉగాది రోజు కూడా చంద్రబాబు అబద్ధాలు'

మాజీ మంత్రి ఆర్‌కే రోజా విమర్శించారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యాక జనం నవ్వుతున్నారని సిగ్గులేకుండా అబద్ధాలు చెబుతున్నారని మండిపడ్డారు. 2024 ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం దొడ్డిదారిన అధికారంలోకి వచ్చిందని ధ్వజమెత్తారు. 'జగనన్న పాలనలో ప్రతి పేదవాడు,ఉద్యోగి, రైతు, సంతోషంగా ఉన్నారు. చంద్రబాబు సీఎం అయ్యాక మొదటి రోజు నుంచి సూపర్ సిక్స్ అని ,మ్యానిఫెస్టోలో పెట్టారు. సూపర్ సిక్స్‌తో సూపర్ మోసం చేశారు. 18 ఏళ్లు దాటిన మహిళలకు 1500 ఇస్తామని,మోసం చేశారు. రైతులుకు ఇన్ పుట్ సబ్సిడీ ఇవ్వలేదు. ఎక్కడైనా ఇచ్చారా..? ఏవిధంగా సంతోషంగా ఉంటారు. నిరుద్యోగ భృతి మూడు వేలు ఇస్తామని చెప్పి మోసం చేశారు. ఎవరు సంతోషంగా లేరు. కూటమి ప్రభుత్వంలో రైతులు ఆత్మహత్య చేసుకుంటున్నారు, నిరుద్యోగులు ఆత్మహత్య చేసుకుంటున్నారు. సిగ్గులేని బీఆర్ నాయుడు.. చైర్మన పదవి నాకు ఏమైనా అన్నం పెడుతుందా అంటాడు.. హైదరాబాద్‌లో వ్యాపారాలు ఉన్నాయి అంటాడు.. అర్హత లేని వాళ్లకు గౌరవం ఇస్తే ఇలానే ఉంటుంది.. రాజీనామా చెయ్.. బీఆర్ నాయుడు లాంటి అర్హత లేని వాళ్లను తరిమి తరమి కొట్టాలి' అని ఆర్‌కే రోజా విమర్శించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పంచాంగ శ్రవణం సాక్షిగా ప్రజలకు అబద్ధాలు చెప్పారని మాజీ మంత్రి, వైసీపీ నాయకురాలు ఆర్కే రోజా మండిపడ్డారు. ప్రజలు సంతోషంగా ఉన్నారన్న సీఎం చంద్రబాబు వ్యాఖ్యలపై ఆమె ధ్వజమెత్తారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను తుంగలో తొక్కిందని దుయ్యబట్టారు. 18 ఏళ్లు దాటిన ప్రతి మహిళకు నెలకు రూ. 1,500 ఇస్తామన్న హామీ ఏమైంది? అది కేవలం ఓట్ల కోసమేనా? అని ఆమె ప్రశ్నించారు. రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, గత జగనన్న పాలనలో రైతులు, పేదలు ఎలా సంతోషంగా ఉన్నారో ప్రజలందరికీ తెలుసని ఆమె గుర్తు చేశారు. నెలకు రూ. 3,000 నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి యువతను నట్టేట ముంచారని, రాష్ట్రంలో నిరుద్యోగులు, రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఇదే సమయంలో, టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు తీరుపై కూడా రోజా విమర్శలు గుప్పించారు. టీటీడీ ఛైర్మన్ పదవి నాకు అన్నం పెడుతుందా, నాకు హైదరాబాద్‌లో చాలా వ్యాపారాలు ఉన్నాయి అని బీఆర్ నాయుడు అన్నారని ఆమె మండిపడ్డారు. "అర్హత లేని వారికి పదవులు ఇస్తే ఇలానే మాట్లాడుతారు. తిరుమల పవిత్రతను దెబ్బతీసేలా ప్రవర్తిస్తున్న బీఆర్ నాయుడు తక్షణమే రాజీనామా చేయాలి. అలాంటి వ్యక్తులను తరిమి తరిమి కొట్టాలి" అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు.జాగృతి కార్యాలయంలో నిర్వహించిన ఉగాది వేడుకల్లో ఆమె చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా హాట్ టాపిక్‌గా మారాయి. తన పోరాటం ఎవరితోనో కాదని.. "డాడీ (కేసీఆర్), మోడీ (పీఎం నరేంద్ర మోడీ), చిన్నమోడీ (కేటీఆర్)" లపైనేనని ఆమె సంచలన ప్రకటన చేశారు.బీఆర్ఎస్ పార్టీతో తనకు ఉన్న అంతర్గత విభేదాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ తమకు అనుకూలంగా మార్చుకోవాలని చూస్తున్నట్టు కవిత మండిపడ్డారు.

# ఆపదలో అండగా నిలిచేది ముఖ్యమంత్రి సహాయ నిధి : ఎరిక్షన్ బాబు

18 మందికి రూ. 11,90,333/- CMRF చెక్కులను పంపిణీ చేసిన ఎరిక్షన్ బాబు



**మార్చి 20 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు ఆధ్వర్యంలో వైద్యం చేయించుకుని ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు జవీ=ఖీ ద్వారా 18 మందికి రూ. 11,90,333/- ల చెక్కులను పంపిణి చేశారు. ఎరిక్షన్ బాబు గారు మాట్లాడుతూ... ఆపదలో అండగా నిలిచేది ముఖ్యమంత్రి సహాయ నిధి అని, ప్రతి ఒక్కరూ ముఖ్యమంత్రి చంద్రబాబు సహాయాన్ని మరువకూడదని తెలిపారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు కి ధన్యవాదములు తెలిపారు. కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు చిట్యాల వెంగళరెడ్డి , త్రిపురాంతకం మండల టీడీపీ అధ్యక్షులు మేకల వలరాజు యాదవ్ మరియు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# కార్ వాష్ షాపును ప్రారంభించిన ఎమ్మెల్యే యరపతినేని



**మాచవరం మార్చి 20 (అఖండ భూమి న్యూస్):** పిడుగురాళ్ల పట్టణంలోని ఎన్టీఆర్ వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఎదురుగా గురజాల నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి వడ్డవల్లి సాంబశివరావు నూతనంగా ఏర్పాటు చేసిన "రేవంత్ కార్ వాష్ నూతన వ్యాపార సముదాయాన్ని గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు శుక్రవారం ప్రారంభించారు అనంతరం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గురజాల నియోజకవర్గ పరిశీలకులు కల్లం రాజశేఖరరెడ్డి తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ కొత్త వెంకట సుబ్బారావు. పట్టణ టిడిపి అధ్యక్షులు ఆనందరావు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ఫైట్ మాస్టర్ ను అభినందించిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.



**ఆలమూరు,మార్చి 20(అఖండ భూమి న్యూస్):** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలం కొత్తూరు సెంటర్ లో కుంగ్ ఫు, కరాటే మాస్టర్ అబ్బులు బృందం ఏర్పాటు చేసిన అభినందన సభలో స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పాల్గొని ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలవచర్ల గ్రామానికి చెందిన వాడవిల్లి అంజిబాబు చిన్ననాటి నుండి కుంగ్ ఫు, కరాటే పై ఆసక్తితో బ్లాక్ బెల్ట్ వరకు శిక్షణ పొంది ఎన్నో జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో పోటీలలో బహుమతులు పొంది సినీ ఫీల్డ్ మీద ఆసక్తితో 2003 సంవత్సరంలో హైదరాబాద్ తెలంగాణ సినీ ఫిలిం స్టంట్ యూనియన్ సభ్యుడిగా అంచెలంచెలుగా ఫైట్ మాస్టర్ గా స్థిరపడిన మన ప్రాంతం యువకుడు అవ్వడం అభినందనీయమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిడిసి కుంగ్ ఫు గ్రాండ్ మాస్టర్ టి అబ్బులు, సీనియర్ కుంగ్ ఫూ మాస్టర్స్ లంకె వెంకటరెడ్డి, నార్గని సెంథిల్ కుమార్, టేకి వీరబాబు, మాస్టర్స్ ఎం దుర్గారావు, మల్లాడి శ్రీను, ఆకుల శ్రీను, వాడవిల్లి సురేష్, వాడవిల్లి శ్రీను,కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# రంజాన్ మాసంలో శుక్రవారం ఎంతో పవిత్రమైనది హెచ్ సి రాజశేఖర్



**మాచవరం మార్చి 20 (అఖండ భూమి న్యూస్):** రంజాన్ మాసంలో వచ్చే ప్రతి శుక్రవారం ముస్లిం సోదరులకు ఎంతో పవిత్రమైనదని మాచవరం పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ రాజశేఖర్ అన్నారు శుక్రవారం ముస్లిం సోదరులతో కలిసి మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు ఈ సందర్భంగా ఉపవాసదీక్షలు తీసుకున్న ముస్లింలకు ఉపవాస అనంతరం శీతల పానీయాలను పంపిణీ చేశారు ఎన్నో సంవత్సరాలుగా ఆయా మసీదుల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని హెచ్సి రాజశేఖర్ అన్నారు ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ నాయకులు వ్యవసాయ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ షేక్ అబ్దుల్లా ముస్లిం సోదరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు పవిత్ర రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు ఒకరిని ఒకరు ఆ లింగం చేసుకున్నారు

# ఈనెల 23న పిడుగురాళ్ల ప్రభుత్వ జూనియర్ కాలేజీలో జాబ్ మేళా




మాచవరం **మార్చి 20 (అఖండ భూమి న్యూస్):** ఈనెల 23న పిడుగురాళ్ల ప్రభుత్వ జూనియర్ కాలేజీలో జాబ్ మేళా ఈనెల 23వ తేదీన పిడుగురాళ్ల పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డిపార్ట్మెంట్ ఆఫ్ స్కిల్ డెవలప్మెంట్ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జాబ్ మేళా కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు ఈ సందర్భంగా పలనాడు జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి తమ్మాజీరావు గవర్నమెంట్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ బీవీ కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఈనెల 23 సోమవారం నిర్వహించే జాబ్ మేళాకు గురజాల నియోజకవర్గ పరిసర ప్రాంతాల యువతీ యువకులు అందరూ హాజరుకావాలని ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు ఈ జాబు మేళాకు సుమారు 10 కంపెనీలు పాల్గొంటారని, విద్య అర్హతను బట్టి సుమారు 12000 రూపాయలు నుండి 35 వేల రూపాయల వరకు జీతం ఉంటుందన్నారు ఈ జాబ్ కు ఎస్ఎస్సి ఇంటర్ ఐటిఐ డిగ్రీ బీటెక్ డిప్లమా ఫార్మసీ మరియు పీజీ విభాగాలకు చదువుకున్న 18 నుండి 35 సంవత్సరాల వయసు గల నిరుద్యోగ యువతీ యువకులు వారి యొక్క బయోడేటా ఎడ్యుకేషన్ సర్టిఫికెట్ జిరాక్స్ ఆధార్ నకలు మరియు పాస్పోర్ట్ సైజు ఫోటోలతో నేరుగా ఇంటర్వ్యూకు హాజరు కావాలన్నారు ఈ జాబ్ మేళా ఉదయం 9 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు నిర్వహిస్తున్నామన్నారు

# దివ్యాంగుల జీవితాల్లో కూటమి ప్రభుత్వం వెలుగులు నింపింది. కోడూరి అజయ్ బాబు



**మాచవరం మార్చి 20 (అఖండ భూమి న్యూస్):** దివ్యాంగుల జీవితాల్లో నూతన వెలుగు నింపిన ఘనత కూటమి ప్రభుత్వాన్ని గురజాల నియోజకవర్గ వికలాంగుల హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు మాచవరం కోడూరి అజయ్ బాబు అన్నారు. శుక్రవారం మాచవరంలో అజయ్ బాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాల్లో భాగంగా 6000 రూపాయల పెన్షన్ తో పాటు మ్యానిఫెస్టో లేని ఇంద్రధనస్సు పథకం గత డిసెంబర్ మూడో తేదీన ప్రపంచ వికలాంగుల దినోత్సవ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించడం ఎంతో హర్షించదగ్గ విషయం అన్నారు దివ్యాంగ శక్తి పథకంతో ఉచిత బస్సు ప్రయాణం అమలు చేయటం జరిగిందన్నారు గత ప్రభుత్వాలు ఎన్నడూ ఇటువంటి పథకాన్ని అమలు చేయలేదని కూటమి ప్రభుత్వం వచ్చాకే వికలాంగుల సంక్షేమానికి ఈ పథకాలను ఏర్పాటు చేసిందన్నారు ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మంత్రి నారా లోకేష్ అలాగే గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావుకు వికలాంగుల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# యువతకు ఉగాది కానుకగా కూటమి ప్రభుత్వ జాబ్ క్యాలెండర్ విడుదల...!!ఎమ్మెల్యే గిత్త



**నందికొట్కూరు మార్చి 20 (అఖండ భూమి న్యూస్):** నంద్యాల జిల్లా నందికొట్కూరు నియోజకవర్గం(మండలం)అల్లూరు గ్రామంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త.జయసూర్య పత్రిక మీడియా సమావేశంలో మాట్లాడుతూ యువతకు 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుంది అన్నారు,ఇప్పటికే 20 నెలల్లోనే 6,28,347 ఉద్యోగాలను యువతకు కూటమి ప్రభుత్వం కల్పించిందని అన్నారు.వీటితో పాటు రూ.23 లక్షల కోట్ల పెట్టుబడితో 25 లక్షల ఉద్యోగ అవకాశాలు సృష్టించే కంపెనీలతో కూటమి ప్రభుత్వం ఒప్పందం చేసుకోవడం జరిగింది అన్నారు.శ్రీ పరాభవ నామ సంవత్సరం కానుక భారీగా ఉద్యోగ కల్పనకు శ్రీకారం చుట్టింది.రాష్ట్రంలోని యువతకు బంగారు భవిష్యత్ అందించేందుకు జాబ్ క్యాలెండర్ ప్రకటించింది,శాఖల వారీగా భారీ నోటిఫికేషన్లు,జాబ్ క్యాలెండర్లో ప్రధానంగా విద్య,పోలీస్ శాఖలకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేయడం జరిగిందని అన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మెగా డీఎస్సీ ప్రకటించి భారీగా టీచర్ పోస్టులను భర్తీ చేసి చరిత్ర సృష్టించడం జరిగింది అన్నారు.అంతేకాకుండా నేడు మరోసారి డీఎస్సీని,జూనియర్ లెక్చరర్ పోస్టుల కోసం 3,000 ఖాళీలను కేటాయించింది అన్నారు.ఉన్నత విద్యను బలోపేతం చేసే దిశగా వివిధ యూనివర్సిటీల్లో ఖాళీగా ఉన్న 1,500 అధ్యాపక పోస్టులను భర్తీ చేస్తుంది,పరిపాలనా విభాగంలో అత్యంత ప్రతిష్టాత్మకమైన గ్రూప్-1,గ్రూప్-2 ఉద్యోగాల కోసం దాదాపు 600 పోస్టులతో పాటు శాంతిభద్రతల పరిరక్షణ కోసం 1,000 పోలీస్ కానిస్టేబుల్,400 ఎక్సైజ్ కానిస్టేబుల్ పోస్టుల భర్తీకి ప్రభుత్వం పచ్చజెండా ఊపింది అన్నారు.పారదర్శకతకు పెద్దపీట,నోటిఫికేషన్ విడుదల నుండి పరీక్షల నిర్వహణ,ఫలితాల వెల్లడి,నియామక ప్రక్రియ ముగిసే వరకు ప్రతి దశకూ ఈ క్యాలెండర్లో స్పష్టమైన గడువులను ప్రభుత్వం నిర్ణయించింది.అభ్యర్థులు ఎటువంటి గందరగోళం లేకుండా తమ ప్రిపరేషన్ ను ప్రణాళికాబద్ధంగా కొనసాగించే వీలు కలుగుతుంది.జాబ్ క్యాలెండర్ అంటే కేవలం ప్రకటన మాత్రమే కాదు,నిరుద్యోగులకు ఇచ్చే ఒక భరోసా అనే సదుద్దేశంతో జాబ్ క్యాలెండరు కుటమి ప్రభుత్వం ప్రకటించిందని అన్నారు.పారదర్శకంగా,వేగవంతంగా నియామక ప్రక్రియ చేపట్టి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే మా కూటమి ప్రభుత్వం లక్ష్యం అని నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త.జయసూర్య అన్నారు.

# నిరుద్యోగుల ఆశలకు ఊపిరి పోస్తున్న కూటమి ప్రభుత్వం

జాబ్ క్యాలెండర్ విడుదలపై హర్షం వ్యక్తం చేసిన ప్రైవేట్ ఉపాధ్యాయులు, నిరుద్యోగులు



**యర్రగొండపాలెం మార్చి 20 (అఖండ భూమి న్యూస్):** ఉగాది పర్వదినం పురస్కరించుకుని కూటమి ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ విడుదల చేయడం పట్ల ఎర్రగొండపాలెం ప్రైవేట్ టీచర్స్ యూనియన్ సభ్యులు, నిరుద్యోగులు హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం స్థానిక లితెలుగుదేశం పార్టీ కార్యాలయం లో నిర్వహించిన సమావేశంలో ఎర్రగొండపాలెం మండల ప్రైవేట్ టీచర్స్ అండ్ లెక్చరర్ల యూనియన్ అధ్యక్షులు నానా.నాగేశ్వరరావు,ఉపాధ్యక్షులు ముండ్ల సురేష్ బాబు మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ లోని కూటమి ప్రభుత్వం నిరుద్యోగుల ఆశలకు ఊపిరి పోస్తుందని,అన్నారు., ప్రభుత్వ కొలువులకై ఎదురు చూస్తున్న యువతకు 10060 ప్రభుత్వ ఉద్యోగులతో జాబ్ క్యాలెండర్ విడుదల చేసిన విద్యాశాఖమంత్రి నారా.లోకేష్ కి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. యువగళం పాదయాత్రలో ఇచ్చిన మాట ప్రకారం ఇప్పటికే మెగా డి.ఎస్సి ద్వారా 16,347 ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేసి నిరుద్యోగులను ఆదుకున్నారు.. ఇప్పుడు జాబ్ క్యాలెండర్ ద్వారా డి.ఎస్సి,గ్రూప్ 1,గ్రూప్ 2,పోలీస్,ఇంజనీరింగ్,ఉన్నత విద్యాశాఖలో కొలువులు రానున్నాయని,అంతేకాకుండా పారిశ్రామికంగా కుదుర్చుకున్న ఒప్పందాలలో భాగంగా లక్షల సంఖ్యలో ఉద్యోగాలు కల్పించేలా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు నిరుద్యోగుల పట్ల కూటమి ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని తెలియజేస్తుందన్నారు. నిరుద్యోగుల కలలు నిజం చేస్తున్న కూటమి ప్రభుత్వానికి రుణపడి ఉన్నామని ,ముఖ్యమంత్రి నారా.చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కి ప్రైవేట్ ఉపాధ్యాయులు, నిరుద్యోగులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో శేషయ్య,వెంకటేశ్వర్లు,మురళి, విజయరాజు, వెంకటేశ్వర్లు నాయక్, గోపి పాల్గొన్నారు.


# ఉగాది సంబరాల్లో రాజకీయ ఉత్సాహం డాక్టర్ చల్లా ఆధ్వర్యంలో జగ్గిరెడ్డికి ఘన స్వాగతం






**ఆలమూరు,మార్చి 20(అఖండ భూమి న్యూస్):** శ్రీ పరాభవ నామ ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజకవర్గం ఆలమూరు మండల రాజకీయ వాతావరణం ఉత్సాహభరితంగా మారింది. వైఎస్సార్ సిపి జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి ఉగాది సందర్భంగా ఆలమూరు విచ్చేసిన సందర్భంగా ప్రముఖ పారిశ్రామికవేత్త, జాతీయ అవార్డు గ్రహీత, రాష్ట్ర కాపు సంఘం ట్రెజరర్, సేవా ప్రతులు డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు.ఉగాది పండుగ సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో సాంప్రదాయబద్ధంగా ఉగాది సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ వాసంశెట్టి దుర్గ భవాని ఉగాది పచ్చడి జగ్గిరెడ్డికి తినిపించి ఆనందాన్ని పంచుకున్నారు. కార్యక్రమం అంతా సాంప్రదాయం, ఆత్మీయత, రాజకీయ ఉత్సాహం కలగలిపిన వాతావరణంలో సాగింది.ఈ సందర్భంగా జగ్గిరెడ్డి మాట్లాడుతూ ప్రజల ఆశీస్సులతో తిరిగి వైసిపి ప్రభుత్వం, జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో అధికారంలోకి వస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరికీ తమ రుణం తీర్చుకునే అవకాశం భగవంతుడు ప్రసాదించాలని కోరుతూ ఉగాది శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం చింతలూరు గ్రామంలోని శ్రీ నూకాంబికా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ కార్యక్రమంలో నాయుడు ప్రసాద్, ప్రముఖ వ్యాపార వేత్త వనుం సూరిబాబు,వైస్ ఎంపీపీ వాసంశెట్టి దుర్గాభవాని సాయిబాబా,ఎరుకొండ గణేష్,ఎలుగుబంట్ల బూరయ్య,లంకె వెంకటరెడ్డి,వెత్సా శ్రీనివాస్,శ్రీపతి వీర్రాజు,నార్గని వీరబాబు,నార్గని సెంథిల్‌కుమార్,అనసూరి మణికంఠ,నేతల అశోక్, చల్లా ఫాలోయర్స్ పాల్గొన్నారు.

# చొప్పెల్ల శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో పంచాంగ శ్రవణం





**ఆలమూరు,మార్చి 20(అఖండ భూమి న్యూస్):** ఆలమూరు మండలం చొప్పెల్ల శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది మహా పర్వదినాన్ని పురస్కరించుకుని పంచాంగ శ్రవణం కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయం పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించబడగా, భక్తులతో ఆలయం కిటకిటలాడింది.ఆలయ అర్చక స్వామి యలమంచిలి రాజశేఖర్ శర్మ నూతన సంవత్సరానికి సంబంధించిన పంచాంగ ఫలితాలను విశదీకరిస్తూ, ప్రజల ఆర్థిక, వ్యవసాయ, వర్షపాతం, సామాజిక పరిస్థితులపై విశ్లేషణ చేశారు. ఈ సంవత్సరంలో ప్రజలు శుభఫలితాలు పొందాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమానికి హాజరైన ల్యాండ్ లార్డు, టిడిపి కొత్తపేట నియోజకవర్గం వాణిజ్య విభాగం ప్రధానకార్యదర్శి నైనాల శ్రీరామచంద్రమూర్తి(చిన్నెసు)మాట్లాడుతూ శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దయతో గ్రామ ప్రజలందరూ సుఖశాంతులతో జీవించాలని కోరుకున్నారు.ప్రజలందరు ఇచ్చిన విరాళాలతో అత్యంత ఘనంగా అమ్మవారి నూతన ఆలయాన్ని ఆలయ కమిటీ వారు బాగా కట్టించారని,ఆలయ అభివృద్ధికి,ప్రతి శుక్రవారం ఆలయంలో అమ్మవారికి విశేషమైన ప్రత్యేక పూజలు చేయించడం,విరాళాలు ఇచ్చిన దాతల పేర్లు గ్రానైట్ రాళ్ళపై చెక్కించి ఆలయ గోడలపై అంటించడం మంచి నిర్ణయమని ఇలాంటి మంచి పనులు చేస్తున్న ఆలయ కమిటీ వారిని నైనాల శ్రీరామచంద్రమూర్తి అభినందించారు.ఆలయం మరింత అభివృద్ధి చెందాలని ఆయన ఆకాంక్షించారు.అనంతరం గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ వారు అర్చక స్వామి యలమంచిలి రాజశేఖర్ శర్మ ను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ దంగేటి చంద్రకళ, జనసేన నాయకులు పల్ల శ్రీనివాస్(నాగన్న గారి శ్రీను), దంగేటి బాపనయ్య, సోము గంగాధర్,ఆలయ కమిటీ సభ్యులు పిల్లా నారాయణమూర్తి(పిఎన్ఎమ్), మురకుండ సూరిబాబు, తోరాటి సత్తిబాబు(ర్యాలి సత్తిబాబు),భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.అమ్మవారి ఆలయానికి వచ్చిన భక్తులందరికి ఆలయ కమిటీ వారు ఉగాది పచ్చడి పెట్టినారు.

# తాటిమనుపాలెం పాఠశాల అభివృద్ధికి వసంతం ట్రస్ట్ చేయూత

అంతాడ సర్పంచ్ సుర్ల చంద్ర రావు



**కొయ్యూరు అల్లూరి జిల్లా మార్చి 20 (అఖండ భూమి న్యూస్):** విద్యాభివృద్ధికి వసంతం బాలల సంక్షేమ సంస్థ తోడ్పాటు అందించడం అభినందనీయమని కొయ్యూరు మండల విద్యాశాఖ అధికారి సింహాచలం కొనియాడారు. గురువారం మండలంలో తాటి మాని పాలెం ఎంపీ పి పాఠశాలకు వసంతం ట్రస్ట్ ఆధ్వర్యంలో సుమారు రూ,60వేలు విలువచేసే 10 బెంచీలు రెండు బ్లాక్ బోర్డులు, భోజనం ప్లేట్లు గ్లాసులు తదితర సామాగ్రిని అందించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో అంతాడ సర్పంచ్ సుర్ల చంద్రరావు మాట్లాడుతూ వసంతం ట్రస్ట్ ఆధ్వర్యంలో ఇప్పటికే అంతాడా పంచాయతీలో ఆరు గ్రామాల్లో మంచినీటి సౌకర్యం రామాలయాలు అభివృద్ధి వంటి పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని తెలిపారు. దీనిలో భాగంగానే తాటిమనిపాలెం పాఠశాలను దత్తత తీసుకొని అభివృద్ధి చేసేందుకు వసంతం ట్రస్ట్ ముందుకు రావడం పట్ల ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. తాటి మాను పాలెం పాఠశాల శిథిల అవస్థకు చేరిందని కొత్త భవనం మంజూరుకు కృషి చేయాలని ఎంఈఓ ను కోరారు. అనంతరం వసంతం ట్రస్ట్ సభ్యులు పెద్దబొడ్డేపల్లి ప్రభుత్వపాఠశాల ప్రధానోపాధ్యాయులు గొడ్డేటి రవికుమార్ మాట్లాడుతూ విశాఖపట్నం వసంతం ట్రస్ట్ వ్యవస్థాపకులు మాజేటి రఘు రామారావు చొరవతో పాఠశాలకు సామాగ్రిని అందించడం జరిగిందని తెలిపారు. వీటిని సద్వినియోగం చేసుకొని విద్యార్థులు చదువుల్లో రాణించాలని కోరారు. మరిన్ని సేవా కార్యక్రమాలు మా ట్రస్ట్ ద్వారా చేయాలని సంకల్పించడం జరిగిందన్నారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఇరవాడ దేముడు మాట్లాడుతూ ధనాన్ని దోచుకోగలరు గాని చదువును ఎవరు దొంగిలించలేరని దీనిని గుర్తించి విద్యార్థులంతా చదువుల్లో రాణించి మంచి బంగారు బాట వేసుకోవాలని అన్నారు. గిరిజన ప్రాంతాల్లో విద్యార్థులకు ట్రస్టుల ద్వారా విద్యాభివృద్ధికి సహకరించడం అభినందనీయమని అన్నారు. ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థ సభ్యులు ఉపాధ్యాయులు జలుమూరి గిరిబాబు మాట్లాడుతూ తమ సంస్థ ద్వారా ఏర్పాటుచేసిన రేకుల షెడ్డులో పాఠశాలను నడపడం అభినందనీయమని దీనికి ఫర్నిచర్ ఇతర సామాగ్రిని వసంతం ట్రస్ట్ అందజేయడం పాఠశాల అభివృద్ధికి నాంది పలికిందని అన్నారు. అంతేకాకుండా మండలంలో అనేక పాఠశాలల్లో మౌలిక వసతులు లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని ఇలాంటి ట్రస్ట్ ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని కోరారు. లోకేష్ సార్ మా పాఠశాలకు భవనం నిర్మించండి విద్యార్థులు విన్నపం అంతాడ పంచాయతీ తాటి మానుపాలెం ఎంపీపీ పాఠశాల శిథిలావస్థకు చేరుకోవడంతో దాతలు సహకారంతో నిర్మించిన రేకుల షెడ్డులో చదువులు కొనసాగిస్తున్నామని కావున విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ స్పందించి తమ పాఠశాలకు పక్కా భవనం నిర్మించాలని కోరారు. తమ పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యాబుద్ధులు నేర్పుతున్నప్పటికీ మౌలిక సదుపాయాలు, పక్కా భవనం లేకపోవడంతో ఎటు నుండి విష పురుగులు వస్తాయోనని ఆందోళన చెందుతూ చదువుల సక్రమంగా కొనసాగించలేకపోతున్నామని తెలిపారు. ఇప్పటికైనా తమ పాఠశాలకు నూతన భవనం మంజూరు చేయాలని విద్యార్థులు ముక్తకంఠంతో కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల ఉపాధ్యక్షులు ఉల్లి సత్యనారాయణ, రాజుపేట పాఠశాల హెచ్ఎం అర్జున్, స్థానిక పాఠశాల ఉపాధ్యాయులు లక్ష్మణ్, పాంగి కన్నబాబు, పాంగి సన్యాసిరావు సిగ్గే సన్యాసిరావు గ్రామస్తులు సి ఆర్ పి విద్యార్థులు తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సింగరేణిలో ఉన్న బొగ్గు బ్లాకుల వేలం పాట నాలుగు లేబర్ కోడ్స్ రద్దుకై కాంగ్రెస్ ప్రభుత్వం తీర్మానం చేసి కేంద్రసనికి పంపించాలి

సింగరేణి గని కార్మిక సంఘం డిమాండ్

**బెల్లంపల్లి మార్చి 20(అఖండ భూమి న్యూస్):** దేశంలో జరుగుతున్న ప్రైవేటీకరణ కాంట్రాక్టు కర్ణలను అడ్డుకోవడంలో జాతీయ కార్మిక సంఘాలు పూర్తిగా విఫలం అయ్యాయి. పైగా ప్రైవేటీకరణ కాంట్రాక్టు కరణ పాట్ల సింగరేణి పరిరక్షణ పట్ల వీరుకున్న చిత్తశుద్ధి ఏ పాటిదో కార్మిక వర్గం అర్థం చేసుకోవచ్చు,కార్మిక సంఘాలు సమ్మెలో చేయిస్తే ఒప్పందాలు చేసుకున్న చరిత్ర ను జాతీయ సంఘాల నేతలు ముఖ్యంగా ఏఐటీయూసీ నేతలు మరిచినట్టు ఉన్నారు.సింగరేణి బొగ్గు బ్లాక్ ల వేలం పాటలను వ్యతిరేకిస్తూ చిన్న సంఘాల ఆందోళన కార్యక్రమాలు చేస్తుండగా సిడిఎండి పిలుపునందుకొని సింగరేణి భవన్ కు చేరిన ఈ నాయకులు సింగరేణి భవిష్యత్తు,కొత్త గనులు పాత గనుల మూత లాంటి విషయాలతో స్టేటస్ రిపోర్టు చేతిలో పెడితే బసవన్న తలలూపి వచ్చిన ఈ జాతీయ సంఘాల నేతలు,తెలంగాణ డిప్యూటీ సీఎం కు సింగరేణి బొగ్గు గనుల వేలం పాటలకు నీ వ్యతిరేకం కాదు అని ప్రత్యుత్తరాలు నడిపించుకున్న మహానటులు ఏఐటీయూసీ తో పాటు మిగతా కార్మిక సంఘం నాయకులు లేరా?ఈరోజు కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కార్మిక వర్గంపై చేస్తున్న దాడిని ఎదుర్కోవడానికి బలమైన కార్మిక ఉద్యమం అవసరమై ఉన్నది. చిన్న పెద్ద అనే ఈ గోలకు పోకుండా మిలిటెంట్ కార్మిక వర్గ పోరాటాలను నిర్మించాల్సినటువంటి అవసరం ఉన్నది.ముఖ్యంగా ఎన్ని పాలకవర్గ పార్టీలతో ఓట్లు సీట్లు పంచుకున్న పొత్తులు



పెట్టుకున్న దేశవ్యాప్తంగా వస్తున్న కార్మిక వ్యతిరేక చట్టాలను విధానాలను మార్పులను ఏఐటియుసి తోపాటు జాతీయ సంఘాలు ఇవి కూడా అడ్డుకోలేకపోయాయి అనేది వాస్తవ సత్యం.రాష్ట్ర ప్రభుత్వం కూడా బేషరతుగా కేంద్ర ప్రభుత్వ బొగ్గు గనుల వేలం పాటలను రాష్ట్రంలో రద్దు చేయాలని,సింగరేణి ఎక్స్ప్లోరిషన్ చేసిన బొగ్గు నిక్షేపాలున్న అన్ని బ్లాక్ లను సింగరేణికి కేటాయించాలని డిమాండ్ చేయాలని కార్మిక వర్గానికి పిలుపునిస్తున్నది.ఈ కార్యక్రమంలో ఎస్జికేఎస్ సింగరేణి గణి కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు అంబాల మహేందర్, బెల్లంపల్లి ఏరియా నాయకులు ఎన్న0 శంకర్,జిల్లాల మోహన్ ప్రకటనలో తెలిపారు...

# జడ్చర్ల బస్టాండ్‌కు 'అభివృద్ధి మంత్రం' ఎప్పుడు?

పెరుగుతున్న రద్దీకి సరిపోని సదుపాయాలు...

ప్రయాణికుల ఇబ్బందులు తారాస్థాయికి

ఆధునీకరణకు తక్షణ చర్యలు తీసుకోవాలంటూ ఆర్టీసీ అధికారులకు బీజేపీ ఎస్సీ మోర్చా మెమోరాండం





**జడ్చర్ల, మార్చి 20 (అఖండ భూమి న్యూస్):** వేగంగా అభివృద్ధి చెందుతున్న జడ్చర్ల పట్టణానికి ప్రధాన రవాణా కేంద్రంగా ఉన్న బస్టాండ్‌లో మౌలిక సదుపాయాల కొరత తీవ్రంగా వేధిస్తోంది. రోజురోజుకు పెరుగుతున్న ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా అభివృద్ధి పనులు జరగకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో బస్టాండ్‌ను ఆధునీకరించి, సమగ్ర అభివృద్ధి చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు డా. కొంగాలి శ్రీకాంత్ (అడ్వకేట్) ఆధ్వర్యంలో మహబూబ్‌నగర్ ఆర్టీసీ డిప్యూటీ రీజినల్ మేనేజర్‌కు మెమోరాండం సమర్పించారు. జడ్చర్ల విద్యా, పారిశ్రామిక రంగాల్లో వేగంగా ఎదుగుతున్న ప్రాంతంగా గుర్తింపు పొందుతున్నప్పటికీ, బస్టాండ్‌లో మాత్రం పాతకాలపు సదుపాయాలే కొనసాగుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా ప్లాట్‌ఫారమ్ మరియు ఫ్లోరింగ్ అసమానంగా ఉండటం వల్ల వర్షాకాలంలో నీరు నిలిచిపోతూ ప్రయాణికులకు ఇబ్బందులు కలిగిస్తున్నదన్నారు. చిన్నపిల్లలు, వృద్ధులు జారిపడే ప్రమాదాలు కూడా ఉన్నాయని పేర్కొన్నారు. ప్రయాణికులకు కనీస సౌకర్యాలు కూడా అందుబాటులో లేవని, సరైన కూర్చునే ఏర్పాట్లు లేకపోవడంతో గంటల తరబడి నిలబడే పరిస్థితి ఏర్పడుతోందన్నారు. తాగునీటి సదుపాయం సరిగా లేకపోవడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. శానిటేషన్ పరంగా పరిస్థితి మరింత దయనీయంగా ఉందని, ముఖ్యంగా మహిళలు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. వాష్‌రూమ్‌లు పాడైపోయి, శుభ్రత లేకుండా ఉండటం వల్ల వెంటనే మరమ్మత్తులు చేసి క్రమం తప్పకుండా నిర్వహించాలని డిమాండ్ చేశారు. రాత్రి వేళల్లో బస్టాండ్‌లో సరైన లైటింగ్ లేకపోవడం వల్ల భద్రత సమస్యలు తలెత్తుతున్నాయని, ఆధునిక లైట్లు ఏర్పాటు చేసి అధునిక కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. అదేవిధంగా ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ బస్సుల రాకపోకలను ప్రత్యక్షంగా చూపించే డిజిటల్ డిస్ప్లే బోర్డులు ఏర్పాటు చేయాలని కోరారు. బస్టాండ్ పరిస్థితిని అంచనా వేసేందుకు వెంటనే క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టి, అభివృద్ధి పనులకు అవసరమైన నిధులు కేటాయించాలని అధికారులను విజ్ఞప్తి చేశారు. ఈ చర్యల ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే కాకుండా ఆర్టీసీ సంస్థకు ఆదాయం, విశ్వసనీయత పెరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ప్రధాన కార్యదర్శి వెంకట్, జిల్లా నాయకులు మాజీ సర్పంచ్ రమేష్, అడ్వకేట్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఈద్‌కు పటిష్ట భద్రతా కవచం

ఇద్గా వద్ద అదనపు ఎస్పీ సమీక్ష -- ట్రాఫిక్, పార్కింగ్‌పై ప్రత్యేక చర్యలు


**మహబూబ్‌నగర్, మార్చి 20 (అఖండ భూమి న్యూస్):** రంజాన్ పర్వదినం (ఈద్ ఉల్ ఫితర్) నేపథ్యంలో మహబూబ్‌నగర్ పట్టణంలో పోలీస్ శాఖ విస్తృత స్థాయిలో భద్రతా ఏర్పాట్లు చేపట్టింది. శనివారం జరగనున్న ఈద్ నమాజ్ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలను మరింత కట్టుదిట్టం చేసింది. జిల్లా ఎస్పీ డి. జానకి, ఐపీఎస్ ఆదేశాల మేరకు శుక్రవారం అదనపు ఎస్పీ ఎన్.బి. రత్నం పట్టణంలోని ఇద్గా వక్ఫ్-ఎ-రహ్మానియా ప్రాంగణాన్ని సందర్శించి బందోబస్తు ఏర్పాట్లను సమగ్రంగా పరిశీలించారు. ఈద్ ఉల్ ఫితర్ నమాజ్‌ను శనివారం ఉదయం 9.30 గంటలకు నిర్వహించనున్న నేపథ్యంలో భారీగా ముస్లిం సోదరులు హాజరుకానున్నారని అధికారులు అంచనా వేస్తున్నారు. దీనిని దృష్టిలో ఉంచుకుని భక్తుల రాకపోకలు సాఫీగా సాగేందుకు ప్రత్యేక ట్రాఫిక్ ప్రణాళికను రూపొందించారు. ఇద్గా పరిసర ప్రాంతాల్లో పోలీసు బలగాల మోహరింపుతో పాటు కీలక ప్రాంతాల్లో చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి ప్రతి వాహనాన్ని తనిఖీ చేయాలని ఆదేశించారు. అదనంగా, సీసీ కెమెరాల ద్వారా నిరంతర పర్యవేక్షణ కొనసాగించడంతో పాటు అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. ప్రజల భద్రత దృష్ట్యా ఇద్గా పరిసరాల్లో రోడ్లను భాగంగా మూసివేసి, ట్రాఫిక్‌ను ప్రత్యామ్నాయ మార్గాలకు మళ్లించే ఏర్పాట్లు చేపడుతున్నారు. వాహనాల పార్కింగ్ కోసం ప్రత్యేక ప్రదేశాలను గుర్తించి, అక్కడే వాహనాలు నిలిపివేయాలని సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఇజాజుద్దీన్, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేందర్ రెడ్డి, ఎస్ఐ భాస్కర్ రెడ్డి తదితర పోలీసు అధికారులతో సమావేశమై బందోబస్తు నిర్వహణపై అదనపు ఎస్పీ పలు మార్గదర్శకాలు ఇచ్చారు. విధుల్లో ఉన్న ప్రతి సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, చిన్నచిన్న అంశాలపైనా నిర్లక్ష్యం చూపరాదని స్పష్టం చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, సౌకర్యవంతంగా నమాజ్ నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పండుగ వేళ శాంతి భద్రతలను కాపాడటంలో ప్రజల సహకారం అత్యంత అవసరమని అధికారులు పేర్కొన్నారు. అనుమానాస్పద కదలికలు గమనించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని కోరారు. సోదరభావంతో, ప్రశాంత వాతావరణంలో ఈద్ పండుగను జరుపుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.





# తిరుపతిలో కళారత్న నేషనల్ అవార్డు అందుకున్న సబ్బనీ కృష్ణ









**బెల్లంపల్లి మార్చి 20 (అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలో గత 46సంవత్సరాల కళామతల్లి సేవకు గుర్తింపుగా ప్రజకళాకారుడు సబ్బని కృష్ణకు తిరుపతిలో "కళారత్న నేషనల్ అవార్డు"ను ప్రధానం చేసిన బహుజన సాహిత్య అకాడమీ(బి.ఎస్.ఎ)ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శిగా, రాష్ట్ర అధ్యక్షుడుగా,గౌరవ అధ్యక్షుడుగా, రచయితగా,గాయకుడిగా,దర్శకుడిగా,ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంతో పాటు తమిళనాడు,మహారాష్ట్ర,బిహార్, ఉత్తరప్రదేశ్,ఢిల్లీ తదితర రాష్ట్రాలలో కూడా వేలాది నాటికలను,నాటకాలను,నృత్య నాటికలను,వీధి నాటికలను,ఒగ్గు కథలను,వేలాది ప్రదర్శనలు ఇస్తూ,ప్రజల భాష,ప్రజల బాణీలు తీసుకొని వాటికి ప్రజల కష్టాలను జోడించి పాలకుల విధానాలను ఎండగట్టే పాటలు అల్లి ప్రజల్లో చైతన్యాన్ని రేకెత్తించి పోరుబాటలో నడిపించిన,ఈదోపిడి పాలనకు చరమగీతం పాడాలని నిరంతరం శ్రమిస్తున్న,ఎర్రకోటపై ఎర్రజెండాను ఎగురవేయాలని నినదించిన,విప్లవ భావజాలం మెండుగా ఉన్న,బహుముఖ ప్రజ్ఞాశాలి, ప్రజానాయకుడు,ఎంసీపీఐ(యూ)పార్టీ మాజీ కేంద్ర నాయకుడు,ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లోని అన్ని వర్గాల ప్రజలకు, కళాకారులకు సుపరిచితులు.ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో ప్రజలకు కళాకారులకు కామ్రేడ్ సబ్బని కృష్ణను బహుజన సాహిత్య అకాడమీ నేషనల్ ప్రెసిడెంట్ నల్ల రాధాకృష్ణ ఈనెల 15న ఆంధ్ర ప్రదేశ్ లోని తిరుపతి నగరంలో జరిగిన బహుజన రైటర్స్ 18వ సౌత్ ఇండియా కాన్ఫరెన్స్ లో కళారత్న నేషనల్ అవార్డును ప్రధానం చేసి ఘనంగా సన్మానించినారు.ఈ కార్యక్రమంలో డా.యు.సుబ్రహ్మణ్యన్ బి.ఎస్.ఎ నేషనల్ జనరల్ సెక్రటరీ, జి.విష్ణువర్ధన్ బి.ఎస్.ఎ సౌత్ ఇండియా జనరల్ సెక్రెటరీ,కాన్ఫరెన్స్ కన్వీనర్ మరియు ఏడు రాష్ట్రాలకు చెందిన కవులు కళాకారులు,రచయితలు గాయకులు,మేధావులు, అవార్డు గ్రహీతలు తదితరులు పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్రం నుంచి కళారత్న నేషనల్ అవార్డు అందుకున్న సబ్బని కృష్ణను కవులు,కళాకారులు, మేధావులు,అన్ని వర్గాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ,అభినందించారు...


# విద్యార్థులతో కలసి భోజనం చేసిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 20 (అఖండ భూమి న్యూస్):** జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ శుక్రవారం జుక్కల్ మండలంలో పర్యటించి ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ముందుగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ కార్యక్రమం కింద జుక్కల్ మండలంలో లబ్ధిదారులు నిర్మించుకుంటున్న ఇళ్ల పనుల పురోగతిని సబ్ కలెక్టర్ కిరణ్మయి తో కలిసి పరిశీలించారు. నిర్మాణ నాణ్యత, పనుల వేగం గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. త్వరగా పూర్తి చేసి గృహ ప్రవేశాలకు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. తదనంతరం ఆక్సిజన్ పార్క్‌ను సందర్శించి అక్కడి అభివృద్ధి పనులను పరిశీలించారు. పార్క్‌లో వృక్షాల సంరక్షణ, ప్రజలకు అందుబాటులో ఉన్న సౌకర్యాలపై వివరాలు తెలుసుకున్నారు. ఆపై కేజీబీవీ (కేజీబివి) విద్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజన పథకం కింద విద్యార్థులకు మెనూ ప్రకారం ఆహారం అందిస్తున్నారా లేదా అన్నది పరిశీలించారు. ఈ రోజు మెనూలో క్యారెట్ కర్రీ, సాంబారు, టమాట చారు, కోడి గుడ్డు, పెరుగు, నెయ్యి అందిస్తున్నట్లు గమనించారు. ఆహార నాణ్యతపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి భోజనం చేసి, వారితో ముచ్చటిస్తూ వారి విద్య, వసతి, ఆహారం తదితర అంశాలపై వివరాలు తెలుసుకున్నారు. ఇందులో పీడీ హౌసింగ్ విజయపాల్ రెడ్డి, డిఇఓ రాజు, డిపిఓ మురళి, తహసిల్దార్, సంబంధిత అధికారులు, తదితరులు ఉన్నారు.

# నేడు ఇంగ్లీష్ పరీక్ష ఏప్రిల్ 2 కి వాయిదా

మండల విద్యాశాఖ అధికారి సింహాచలం



**కొయ్యూరు అల్లూరి జిల్లా మార్చి 20 (అఖండ భూమి న్యూస్):** ఈనెల 21న జరగాల్సిన 10వ తరగతి పరీక్షలు ఏప్రిల్ 2 కి వాయిదా పడినట్లు మండల విద్యాశాఖ అధికారి పి. సింహాచలం తెలిపారు. ఈనెల 21న రంజాన్ పండుగ నేపథ్యంలో రాష్ట్రసప్రభుత్వము సెలవు ప్రకటించిందని దీంతో 10వ తరగతి పబ్లిక్ ఇంగ్లీష్ పరీక్షను వాయిదా వేయడం జరిగిందన్నారు. మిగిలిన పరీక్షలు యధావిధిగా కొనసాగుతాయని ఎంఈఓ సింహాచలం ఒక ప్రకటనలో తెలిపారు

# ముస్లిమ్స్ కుటుంబాలకు నాగరాజు బిర్యానీ పంపిణీ

నిజాంపట్నం నాగరాజు

తెలుగుదేశం పార్టీ యువ నాయకులు



**బాపట్ల జిల్లా క్రైమ్ బ్యూరో ఐడుగు కృష్ణ మార్చి 20 (అఖండ భూమి న్యూస్) :** రంజాన్ పర్వదిన వేడుకలను పురస్కరించుకొని బాపట్ల జిల్లా పిట్టల వాని పాలెం మండలం అల్లూరు గ్రామం నికి చెందిన తెలుగుదేశం పార్టీ యువ నాయకులు నిజాంపట్నం నాగరాజు అల్లూరు గ్రామం లో ముస్లిం సోదరి సోదరీమణుల కుటుంబాలకు బిర్యానీ పంపిణీ చేశారు

# ఉగాదిని పురస్కరించుకొని పంచాంగ శ్రవణం

నాతవరం రామాలయంలో



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం మార్చి 20 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం గ్రామంలో గురువారం ఉగాది పండుగను పురస్కరించుకొని గ్రామ పెద్దలు ప్రజలు భక్తులు వేకుజామునే స్వామివారికి పూజలు అభిషేకములు నిర్వహించి అనంతరం ఉగాది ప్రసాదాన్ని అందరికీ పంచి వేద పండితులచే పంచాంగ శ్రవణం ఏర్పాటు చేసి మంచి చెడ్డలను గడిచిన కాలం ను వచ్చే కాలక్రమీణాన్ని వివరించి అనంతరం గ్రామ పెద్దలు సమక్షమున శ్రీరామనవమి జరుపుటకు ముహూర్తం పెట్టి పంతులు గారు గ్రామ పెద్దలకు అందించడం జరిగింది . ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పారుపల్లి కొండబాబు అంకం రెడ్డి రాంబాబు పైల పోతురాజు పెరమళ్ళ శ్రీను పోలిరెడ్డి చిన్నరాజు తూతిక నాగేశ్వరరావు మండవెల్లి వెంకటేశ్వరరావు గ్రామ ప్రజలు మహిళలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# చింతలూరు శ్రీ నూకాలమ్మ అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే బండారు సత్యానందరావు






**ఆలమూరు,మార్చి 20(అఖండ భూమి న్యూస్):** చింతలూరు శ్రీ నూకాంబికా అమ్మవారిని ఉగాది పర్వదినం సందర్భంగా గురువారం కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన ఆయనకు దేవస్థానం పాలకమండలి చైర్మన్ వీరి అప్పారావు, ఈవో ఉండవల్లి వీర్రాజు చౌదరి ఆలయ సాంప్రదాయాలతో సాదర స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే బండారు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చల్లని తల్లి, చంటి పిల్లల సంరక్షిణి చింతలూరు నూకాలమ్మ అమ్మవారి జాతర గోదావరి జిల్లాల్లో అత్యంత ప్రసిద్ధి చెందిందని తెలిపారు. అమ్మవారి ఆశీస్సులు మనందరిపై ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే బండారు నర్సిపూడి ఊడుగులమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# నంద్యాల మీదుగా బెంగళూరు,కలకత్తాకు వారంతపు రెగ్యులర్ ట్రైన్...!!

నంద్యాల ఎం.పీ డాక్టర్ బైరెడ్డి.శబరి.



**నందికొట్కూరు మార్చి 20 (అఖండ భూమి న్యూస్):** నంద్యాల ఎం.పి.డాక్టర్ బైరెడ్డి.శబరి మాట్లాడుతూ ఒక సంవత్సరం నుంచి స్పెషల్ ఎక్స్ ప్రెస్ గా నడుస్తున్న రైలు నెంబర్ 02683/02684 సంత్రగాచి-ఎల్హంక-సంత్రగాచి కి నడుస్తున్న వారంతపు స్పెషల్ ఎక్స్ ప్రెస్ రైలు సర్వీసు ట్రైన్ ఆన్ డిమాండ్ గా పరిగణించి దక్షిణ మధ్య రైల్వే శాఖ 02- ఏప్రిల్ 2026 నుండి రెగ్యులర్ వారంతపు ఎక్స్ ప్రెస్ గా రైలు నెంబర్ 18063 ఉంటుందని రైల్వే అధికారులు సూచించారని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు,లోక్ సభ టీ.డీ.పీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి.శబరి శుక్రవారం తెలిపారు.ఈ రైలు ప్రతి గురువారం సంత్రగాచి(కలకత్తా)నుండి బయలుదేరి దువ్వాడ,విజయవాడ మీదుగా నంద్యాలకు మరుసటి రోజు శుక్రవారం మధ్యాహ్నం 3:15 గంటలకు చేరి,ఎల్హంక(బెంగళూరు) వైపు బయలుదేరుతుందని,18064 రైలు నెంబర్ ఎల్హంక లో ప్రతి శనివారం ఉదయం 4:50 నిమిషాలకు బయలుదేరి అనంతపురం,డోన్ మీదుగా నంద్యాలకు మధ్యాహ్నం1:00 గంటలకు చేరుకొని విజయవాడ,దువ్వాడ మీదుగా సంత్రగాచికి మరుసటి రోజు సాయంత్రం ఆదివారం 5 గంటలకు చేరుకుంటుందన్నారు.ఈ రైలు మొత్తం ఏ.సీ బోగీలతో నడుస్తుందని,స్పెషల్ ఎక్స్ ప్రెస్ గా ఉన్నప్పుడు ధర అధికంగా ఉండేది ఇప్పుడు రెగ్యులర్ రైలు కావడంతో 30% ధర తక్కువగా ఉంటుందని నంద్యాల ఎం.పీ డాక్టర్ బైరెడ్డి.శబరి అన్నారు.నంద్యాల మీదుగా కలకత్తా,బెంగళూరుకు వెళ్లే నంద్యాల పార్లమెంట్ రైలు ప్రయాణికులు,నంద్యాల జిల్లా వాసులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నంద్యాల ఎం.పీ డాక్టర్ బైరెడ్డి.శబరి కోరారు.

# తురకపాలెం లో వృద్ధులకు వితంతువులకు రంజాన్ తోఫా అందజేత



**మాచవరం మార్చి 20 (అఖండ భూమి న్యూస్):** మాచవరం మండలం తురకపాలెం గ్రామంలో రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని ఆ గ్రామ టిడిపి అధ్యక్షులు డాక్టర్ షేక్ అల్లావుద్దీన్ ఆధ్వర్యంలో 200 మంది వృద్ధులకు వితంతువులకు రంజాన్ తోఫా అందజేశారు. ఈ సందర్భంగా అల్లావుద్దీన్ మాట్లాడుతూ రంజాన్ మాసంలో పేదలకు అన్నదానం వస్త్ర దానం నగదును అందజేయడం వల్ల ఆ అల్లా ఎంతో దయ చూద్దామని ఈ సందర్భంగా ఆయన అన్నారు వృద్ధులకు వితంతువులకు నూతన వస్త్రాలు సేమియా జానీ మఖాన బాస్మతి రైస్ అందజేశారు ఈ కార్యక్రమంలో సీనియర్ టిడిపి నాయకులు కమల్ బుడే, మాజీ సర్పంచ్ షేక్ మాబు వలి మండల తెలుగు యువత అధ్యక్షులు షేక్ అస్సన్ వలి గ్రామ టిడిపి నాయకులు పాల్గొన్నారు

# పోలీస్ వాహనాల నిర్వహణకు ఆధునిక సదుపాయం

ఎంటీ పూల్‌లో హైడ్రాలిక్ లిఫ్ట్ షెడ్‌కు భూమిపూజ

ఖర్చులు తగ్గింపు -- సేవల్లో వేగం పెంపు లక్ష్యం: ఎస్పీ జానకి



**మహబూబ్‌నగర్, మార్చి 20 (అఖండ భూమి న్యూస్):** జిల్లా పోలీస్ శాఖలో వాహనాల నిర్వహణను మరింత సమర్థవంతంగా మార్చే దిశగా కీలక చర్యలు చేపట్టారు. మహబూబ్‌నగర్ జిల్లా మోటార్ ట్రాన్స్‌పోర్ట్ (మీ) పూల్‌లో హైడ్రాలిక్ లిఫ్ట్ (లాంచ్) ఏర్పాటు కోసం నిర్మించనున్న షెడ్‌కు శుక్రవారం జిల్లా ఎస్పీ డి. జానకి, ఐపీఎస్ భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, పోలీస్ శాఖలో వాహనాల సమయానుకూల నిర్వహణ కీలకమని స్పష్టం చేశారు. హైడ్రాలిక్ లిఫ్ట్ ఏర్పాటు వల్ల వాహనాల ఆయిల్ మార్పిడి, వాషింగ్, మరమ్మత్తులు వేగంగా, సులభంగా చేయవచ్చని తెలిపారు. దీనివల్ల వాహనాల నిర్వహణ ఖర్చులు గణనీయంగా తగ్గడమే కాకుండా, ఫీల్డ్ డ్యూటీలకు వాహనాలు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండేలా చేయవచ్చని వివరించారు. సాంకేతిక వసతులతో సామర్థ్యవృద్ధి ఆధునిక సాంకేతిక వసతుల వినియోగంతో పోలీస్ శాఖ పనితీరు మరింత మెరుగుపడుతుందని ఎస్పీ పేర్కొన్నారు. అందుబాటులో ఉన్న వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవడం ద్వారా ప్రజలకు అందించే సేవల నాణ్యతను పెంచవచ్చని సూచించారు. సిబ్బందికి స్పష్టమైన దిశానిర్దేశం పోలీస్ సిబ్బంది తమ బాధ్యతలను నిబద్ధతతో నిర్వర్తిస్తూ శాఖ ప్రతిష్టను నిలబెట్టాలని, ప్రతి వాహనాన్ని సమయానికి నిర్వహించడంతో పాటు డ్యూటీలలో ఎలాంటి అంతరాయం కలగకుండా చూసుకోవాలని ఎస్పీ జానకి సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎన్.బి. రత్నం, ఏఆర్ అదనపు ఎస్పీ సురేష్ కుమార్, డీఎస్పీ డీసీఆర్బీ రమణా రెడ్డి, వర్టికల్ డీఎస్పీ బాలాజీ, ఎంటీవో నగేష్, ఆర్ఐ అడ్మిన్ కృష్ణయ్య, ఆర్ఐ హెచ్‌జీలు అశోక్ కుమార్ తదితర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## తురకపాలెం లో వృద్ధులకు వితంతువులకు రంజాన్ తోఫా అందజేత



**మాచవరం మార్చి 20 (అఖండ భూమి న్యూస్):** మాచవరం మండలం తురకపాలెం గ్రామంలో రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని ఆ గ్రామ టిడిపి అధ్యక్షులు డాక్టర్ షేక్ అల్లావుద్దీన్ ఆధ్వర్యంలో గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు ఆశీస్సులతో 200 మంది వృద్ధులకు వితంతువులకు రంజాన్ తోఫా అందజేశారు. ఈ సందర్భంగా అల్లావుద్దీన్ మాట్లాడుతూ రంజాన్ మాసంలో పేదలకు అన్నదానం వస్త్ర దానం నగదును అందజేయడం వల్ల ఆ అల్లా ఎంతో దయ చూద్దామని ఈ సందర్భంగా ఆయన అన్నారు వృద్ధులకు వితంతువులకు నూతన వస్త్రాలు సేమియా జానీ మఖాన బాస్మతి రైస్ అందజేశారు ఈ కార్యక్రమంలో సీనియర్ టిడిపి నాయకులు కమల్ బుడే, మాజీ సర్పంచ్ షేక్ మాబు వలి మండల తెలుగు యువత అధ్యక్షులు షేక్ అస్సన్ వలి గ్రామ టిడిపి నాయకులు పాల్గొన్నారు

## "వివిధ పైర్లలో తగు జాగ్రత్తలు తీసుకోవాలి: ఏ డీ ఏ మోహన రావు





**గుంటూరు ( ఏబీ నెట్వర్క్ ) మార్చి 20 (అఖండ భూమి న్యూస్):** గుంటూరు డివిజన్ అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ శ్రీ ఎన్ మోహన్ రావు మరియు పెదకాకాని మండల వ్యవసాయ అధికారి రమణకుమార్ తో కలసి, పెదకాకాని మండలంలోని తక్కెలపాడు,ఉప్పలపాడు, గొల్లమూడి, నంబూరు గ్రామాలలో నిన్న కురిసిన వర్షాలకు వివిధ రకాల పంటలు ఏ విధంగా ఉన్నాయో అని పరిశీలించినారు. మెట్ట మొక్కజొన్న కొన్ని చోట్ల నేలకి ఒరిగాయని, కొంతమంది రైతులు పెసర.మినుము పిర్లు కోత కోసి ఉన్నాయని,ఓదెల పైన ఉన్నచో వాటిని తిరగతిప్పి ఆరబెట్టాలని సూచించారు. రాబోవు రెండు రోజులలో ఆకస్మిక వర్షాలు కురుస్తాయని,వా తావరణ శాఖ తెలిపినందున ఎవరూ మినుము పెసర పంటలు కోయ కుండా, తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు,అలానే రాబోవు సోమవారం నుంచి పెద కాకాని మండలంలో పెసర, మినుము కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ సంవత్సరం అనగా 2025 -26 కి పెసలు మద్దతు ధర క్వింటాకు =o 8767/- రూపాయలుగా మరియు మినుము క్వింటాకు =o7800/- రూపాయలుగా ప్రకటించి ఉన్నందున,ఎవరైతే రైతు సోదరులు పెసలు, మినుము ప్రభుత్వానికి అమ్మాలనుకున్నారో వారందరూ రెండు రోజుల్లో తమ యొక్క పంట నమోదును ఈ కేవైసీ స్థానిక ఆర్. ఎస్. కే కేంద్రాలలో నమోదు చేసుకోవాలని తెలిపినారు. రాబోవు రెండు రోజుల్లో కూడా వర్షాలు పడే అవకాశం ఉన్నందున రైతులెవరు పెసర, మినుము కోయవద్దని తెలిపినారు ఈ కార్యక్రమంలో స్థానిక వ్యవసాయ అధికారి శ్రీ కే రమణ కుమార్ మరియు విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్స్, జోష్న, రాకేష్, తేజదీప్, సాయి, లావణ్య, మరియు అశ్విని పాల్గొన్నారు..

## ఏకో టూరిజం ప్రాజెక్టు పనులను పరిశీలించిన కలెక్టర్





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 20 (అఖండ భూమి న్యూస్):** నిజాంసాగర్ వద్ద అభివృద్ధి చెందుతున్న ఎకో-టూరిజం ప్రాజెక్టు పనులను శుక్రవారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పరిశీలించారు. ప్రాజెక్టులో భాగంగా నిర్మాణంలో ఉన్న డీలక్స్ కాటేజీలు, సూట్ కాటేజీలు, స్పా యోగా సెంటర్, మెయింటెనెన్స్ బ్లాక్ , రెస్టారెంట్ బ్లాక్ పనులను వేగవంతం చేసి రాబోయే వర్షాకాలానికి ముందే పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. అదనంగా, ప్రాజెక్టుకు సంబంధించిన ఎంట్రీ ఆర్చ్ కోసం తగిన స్థలాన్ని త్వరితగతిన ఖరారు చేయాలని సూచించారు. ఈ పరిశీలనలో ఏ ఈ ఈ (టూరిజం), కాంట్రాక్టర్లు, ఎమ్మార్వో, ఎంపీడీవో, నీటిపారుదల శాఖ అధికారులు , స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## పాత్రికేయ మిత్రులకు బిజెపి చిలుకూరి రామ్ కుమార్ చిరు సత్కారం





**రౌతులపూడి మార్చి 20 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ జిల్లా రౌతులపూడి మండలం బలరాంపురం గ్రామంలో ఉగాది పర్వదినాన జిల్లా పూర్వపు అధ్యక్షులు చిలుకూరి రామకుమార్ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులకు చిరు సత్కారం చేశారు. ముందుగా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులందరికీ ఉగాది శ్రీ పరాభవ నామ సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.రామ్ కుమార్ గత పది సంవత్సరాలుగా హిందూ ధర్మానికి కట్టుబడి దేవాలయాలకు తనకు తోచిన సహాయం చేశారు. అదేవిధంగా గతంలో వందేమాతరం ఫౌండేషన్ ద్వారా విద్యార్థిని విద్యార్థులు అందరికి పుస్తకాలు పంపిణీ చేశారు. బిజెపి పార్టీకి చేసిన సేవలను గుర్తించి తనను బిజెపి పార్టీ పూర్వపు జిల్లా అధ్యక్షులుగా నియమించారన్నారు. అలాగే పార్టీకి వన్నె తెచ్చే విధంగా పనిచేస్తానని ఆయన అన్నారు.ఈ సందర్భంగా రామ్ కుమార్ మాట్లాడుతూ పాత్రికేయ మిత్రులు ఇటు సమాజానికి రాజకీయ నాయకులకు అనుసంధానంగా ఉంటూ ఎన్నో మరెన్నో విషయాలు ప్రజలకు తెలియజేస్తున్నారు అంటూ కొనియాడారు. అదేవిధంగా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు అందరికి కండువా వేసి సత్కారం చేసి మిత్రులందరికీ అల్పాహారం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో యువ మోర్చా జిల్లా అధ్యక్షులు చిట్రా పాపారావు,మండల అధ్యక్షులు లవుడు శ్రీనివాస్, యామల దొర ఎనముల రాజా ,మానెల్తి రమణ మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీపీఐ రాష్ట్ర వ్యాప్త ఆందోళనను జయప్రదం చేయండి



**యర్రగొండపాలెం మార్చి 20 (అఖండ భూమి న్యూస్):** అర్హులైన పేదలకు ఇళ్ళు, ఇంటి స్థలం, సాగుభూమి సాధనకై ఈ నెల 24న రాష్ట్ర వ్యాప్త ఆందోళన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి బాణాల రామయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక సీపీఐ కార్యాలయంలో గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన పేదలకు పట్టణాల్లో 2 సెంట్లు, గ్రామాల్లో 3 సెంట్ల ఇంటి స్థలం ఇవ్వాలన్నారు. ఇంటి నిర్మాణానికి రూ. 5 లక్షల ఆర్థిక సహాయం చేయాలన్నారు. భూమిలేని నిరుపేదలకు సాగుభూమి పంపిణీ చేయాలన్నారు. టిడ్కో ఇళ్ళు లబ్ధిదారులకు స్వాధీనం చేయాలన్నారు. బాడుగ ఇంట్లో ఉండే పేదవారికి ఇంటి అద్దె ప్రభుత్వమే చెల్లించాలన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల వాగ్దానాలు అమలు చేయాలన్నారు. భూ మాఫియాను అరికట్టాలన్నారు. అర్హులైనవారికి రేషన్కార్డులు, పెన్షన్లు ఇవ్వాలన్నారు. పట్టణాల్లో, గ్రామాల్లో దళితవాడల్లో శ్మశానవాటికలు ఏర్పాటుచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కెవి కృష్ణ గౌడ్, సీపీఐ మండల కార్యదర్శి మన్నె సాంబశివరావు, సీపీఐ నాయకులు వై.వెంకట శివయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ టి యు రాష్ట్ర అధ్యక్షుడిగా పులి ప్రసాద్ నియమకం

**గండేపల్లి మార్చి 20 :-** రిపబ్లికన్ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడిగా పులి ప్రసాద్ ను జాతీయ ఉపాధ్యక్షులు డాక్టర్ ఎం వెంకటస్వామి జాతీయ కార్యదర్శి కాలువగడ్డ రామచంద్ర లు నియమించారని అన్నారు అనంతరం వారు మాట్లాడుతూ ట్రేడ్ యూనియన్లు కార్మికుల హక్కులను రక్షించడానికి, మెరుగైన వేతనాలు, సురక్షితమైన పని పరిస్థితులు మరియు యజమానులతో సామూహిక చర్చల ద్వారా ప్రయోజనాలు పొందుతాయని ఇవి పని ప్రదేశంలో వివక్షను అరికట్టడం, చట్టపరమైన సలహాలు అందించడం మరియు కార్మికుల సంక్షేమానికి తోడ్పడటం వంటి ముఖ్యమైన పనులను నిర్వహిస్తాయి అన్నారు.

**కార్మికుల హక్కుల పరిరక్షణ:** అన్యాయమైన తొలగింపులు, వివక్ష మరియు వేధింపుల నుండి కార్మికులను రక్షించడం.

పని పరిస్థితుల మెరుగుదల కార్యాలయంలో భద్రతా ప్రమాణాలను పెంచడం, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కల్పించడం.

**ఫిర్యాదుల పరిష్కారం:** కార్మికుల సమస్యలను, ఫిర్యాదులను యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడం.



**సంక్షేమ కార్యక్రమాలు:** కార్మికులకు, వారి కుటుంబాలకు అవసరమైన విద్యా, వైద్య మరియు వినోద సౌకర్యాలను కల్పించడం.చట్టపరమైన మద్దతుకార్మిక చట్టాల ప్రకారం కార్మికులకు దక్కాల్సిన హక్కులను బోనస్ వంటివి ఇప్పించడం విద్య మరియు అవగాహన కార్మికులకు వారి హక్కులు, కల్పించడంలో ఆర్ టి యు ముందుండి పనిచేస్తుందని అన్నారు ఆర్ టి యు రాష్ట్ర అధ్యక్షులుగా నియమించిన జాతీయ ఉపాధ్యక్షులు డాక్టర్ ఎం వెంకటస్వామి గారికి జాతీయ కార్యదర్శి కాలువగడ్డ రామచంద్ర లకు కృతజ్ఞతలు తెలియజేసినారు

# శివ కేశవ ఆలయాలకు టిటిడి దత్తత: ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ కృషికి ప్రజల ప్రశంసలు





**జగ్గంపేట, మార్చి 20:(అఖండ భూమి న్యూస్):** తూర్పుగోదావరి జిల్లా "పూర్వజన్మ సుకృతముంటేనే ఇలాంటి దైవ కార్యక్రమాలు చేయగలుగుతాం" అని పేర్కొంటూ, జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ చేపట్టిన ఆలయ అభివృద్ధి చర్యలను నియోజకవర్గ ప్రజలు ప్రశంసిస్తున్నారు. శివ--కేశవ ఆలయాలను తిరుమల తిరుపతి దేవస్థానం (టిటిడి) దత్తత తీసుకోవడం పట్ల ప్రజల్లో ఆనందం వ్యక్తమవుతోంది. జగ్గంపేట మండలంలోని ఇర్రిపాక గ్రామం వద్ద ఏలేరు నది ఒడ్డున ఉన్న ఆలయాలకు ప్రత్యేక చారిత్రక నేపథ్యం లేకపోయినా, వాటి అభివృద్ధి కోసం ఎమ్మెల్యే నెహ్రూ చూపిన పట్టుదల ఫలితంగా టిటిడి దత్తత సాధ్యమైంది. ఈ మేరకు శుక్రవారం అధికారిక ఉత్తర్వులు వెలువడటంతో నియోజకవర్గవ్యాప్తంగా ఆనందోత్సాహాలు నెలకొన్నాయి. సాధారణంగా అనుకున్న లక్ష్యాలను సాధించడమే కాకుండా, అసాధ్యాన్ని సైతం సుసాధ్యం చేసే సంకల్పంతో ఎమ్మెల్యే నెహ్రూ ముందుకు సాగారని ప్రజలు పేర్కొంటున్నారు. ప్రజల సంక్షేమంతో పాటు ఆధ్యాత్మిక కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇవ్వడం ద్వారా ఆయనకు దైవానుగ్రహం లభించిందని అభిప్రాయపడుతున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూ, "దైవ సేవ చేసే అవకాశం రావడం భగవంతుని అనుగ్రహం. ఈ కార్యక్రమానికి నన్ను ఎన్నుకోవడం నా అదృష్టం" అని అన్నారు. ఆలయాల నిర్మాణం, అభివృద్ధి, మహా రుద్రాభిషేకం వంటి కార్యక్రమాలకు భక్తుల నుంచి విశేష స్పందన లభించిందని వివరించారు. దత్తత కార్యక్రమం అనంతరం భక్తులకు భారీ స్థాయిలో అన్నదానం నిర్వహించడం విశేషంగా నిలిచింది. ఈ బృహత్తర కార్యక్రమాన్ని రాజకీయాలకు అతీతంగా ప్రజలు, వివిధ వర్గాల నాయకులు ప్రశంసించడం గమనార్హం.

# నవోదయ ఫలితాల్లో ప్రత్తిపాడు శ్రీ లక్ష్మి నవోదయ అండ్ సైనిక్ కోచింగ్ సెంటర్ ప్రభంజనం

కోచింగ్ సార్ అయ్యప్పకు విద్యార్థుల తల్లిదండ్రులు ఘన సన్మానం

జిల్లాలో ఫస్ట్ ర్యాంక్ మా కోచింగ్ సెంటర్ దే (మేడిది వర్షిత్- 98.75 మార్కులు)

17 మంది పరీక్ష రాస్తే 10 మంది విద్యార్థులకు సీట్లు

అధినేత ఉగ్గిరాల అయ్యప్ప వెల్లడి





**ప్రత్తిపాడు,(అఖండభూమి న్యూస్ మార్చి 21):** జవహర్ నవోదయ ఆరో తరగతి ప్రవేశ పరీక్ష ఫలితాల్లో విశేష ప్రతిభ కనబరిచి శ్రీ లక్ష్మి నవోదయ అండ్ సైనిక్ ట్యూటోరియల్స్ కోచింగ్ సెంటర్ విద్యార్థులు 17 మందిలో 10 మంది విద్యార్థులు సీట్లు సాధించి అద్భుత ఫలితాలు నమోదు చేశారు.ఈ సందర్భంగా ప్రత్తిపాడులో ఉన్న కోచింగ్ సెంటర్లో విద్యార్థుల తల్లిదండ్రులు కోచింగ్ సార్ ఉగ్గిరాల అయ్యప్పను ఘనంగా సన్మానించారు.ఈ విజయానికి ప్రధాన కారణం అయ్యప్ప సార్ అందించిన కృషి,మార్గదర్శకత్వం,క్రమశిక్షణ తో కూడిన నాణ్యమైన బోధన అని తల్లిదండ్రులు ప్రశంసించారు.విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తూ,గ్రామీణ ప్రాంతాల పిల్లలకు ఉత్తమ అవకాశాలు కల్పిస్తున్నందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా శ్రీ లక్ష్మి నవోదయ అండ్ సైనిక్ ట్యూటోరియల్స్ కోచింగ్ సెంటర్ అధినేత ఉగ్గిరాల అయ్యప్ప మాట్లాడుతూ విద్యార్థుల కష్టంతో పాటు తల్లిదండ్రుల సహకారమే ఈ విజయానికి కారణమని పేర్కొన్నారు.భవిష్యత్తులో మరింత మంచి ఫలితాలు సాధించేందుకు కృషి చేస్తానని తెలిపారు.ఈ సందర్భంగా జిల్లాలో ఫస్ట్ ర్యాంక్ సాధించిన మేడిది వర్షిత్ తో పాటు మిస్త్రి వెంకట సీతాలక్ష్మి కావ్య, పసగొడుగుల యశస్విని, షేక్ హనీఫ్, దివిలి కుమార్, మేడిది ప్రిన్సి ప్రహర్షిత, బొడ్డేటి బాల శ్రీ దుర్గ, చిట్టూరి శ్రీ శివ కుశాల్, రేవూరి దొర దుర్గా ఏసుబాబు, సువర్ణం శ్రీ బాలాజీ అవినాష్ లను ఆయన అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు.పెద్దాపురం జవహర్ నవోదయ విద్యాలయకు 8 మంది,ఎటపాక (భద్రాచలం) నవోదయ విద్యాలయకు ఇద్దరు విద్యార్థులు,మొత్తం 10 మంది మొదటి విడతలో ఎంపికైనట్లు తెలిపారు.రెండో విడతలో కూడా మరి కొంతమందికి వచ్చే అవకాశం ఉన్నట్లు ఆయన మీడియాకు తెలిపారు.అలాగే ఇటీవల విడుదలైన సైనిక్ ప్రవేశ పరీక్ష ఫలితాల్లో ఆరుగురు అర్హత సాధించినట్లు తెలిపారు.వచ్చే విద్యా సంవత్సరానికి జరగబోయే నవోదయ ఆరో తరగతి ప్రవేశానికి హాస్టల్ సదుపాయంతో పాటు కోచింగ్ ఏప్రిల్ నెలలో ప్రారంభిస్తామని,ఆసక్తిగల తల్లిదండ్రులు తనను సంప్రదించాలని అయ్యప్ప కోరారు.

# ముస్లింలకు ప్రార్ధనా స్థలం కేటాయింపుపై ఉన్నతాధికారులతో మాట్లాడతాను : ప్రత్తిపాటి

నిరుపయోగంగా ఉన్న ఆర్‌డబి స్థలం ప్రార్థనలకు కేటాయించాలని ప్రత్తిపాటిని కోరిన పసుమర్రు టీడీపీ నాయకులు, గ్రామ ముస్లింలు

తూబాడు -- నాదెండ్ల మధ్యలో నిర్మించాల్సిన కిలోమీటర్ ఆర్ ఢ బి రోడ్డు అంచనాలు రూపొందించండి.

8 వ వార్డులో అవసరమైన చోట కొత్త విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయండి

ప్రజా సమస్యల పరిష్కార వేదికలో మాజీమంత్రి ప్రత్తిపాటి



**చిలకలూరిపేట మార్చి 20 (అఖండ భూమి న్యూస్):** ప్రార్థనా అవసరాల నిమిత్తం గ్రామ ముస్లింలు కోరిన విధంగా ఆర్‌డబీ స్థలం కేటాయించేలా సంబంధిత అధికారులతో మాట్లాడతానని మాజీమంత్రి శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు హామీ ఇచ్చారు.శు క్రవారం ఆయన స్థానిక క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ టీడీపీ నాయకులతో కలిసి ప్రజా సమస్యల పరిష్కార వేదిక (ప్రజా దర్బార్) నిర్వహించారు. ఈ సందర్భంగా పసుమర్రు కౌన్సిలర్ జాలాది సుబ్బారావు, గ్రామ టీడీపీ అధ్యక్షులు కొడాలి శ్రీనివాసరావు, పార్టీ నాయకులు దశరథ రామయ్య నేతృత్వంలో గ్రామానికి చెందిన ముస్లింలు ప్రత్తిపాటిని కలిసి సమస్యపై వినతి పత్రం అందించారు. స్థానికంగా అందుబాటులో ఉన్న ఆర్‌డబీ స్థలాన్ని తమ ప్రార్థనా అవసరాలకు కేటాయించేలా చూడాలని వారు ప్రత్తిపాటిని కోరగా, ఆయన వెంటనే స్పందించారు. ఆర్‌డబీ ఉన్నతాధికారులతో మాట్లాడి స్థలం కేటాయించేలా చూస్తానని గ్రామస్తులకు చెప్పారు.

**కిలోమీటర్ రోడ్డు సరిగా లేక ప్రమాదాలు....**

సాతులూరు -- దింతెనపాడు ఆర్‌డబీ రోడ్డులో తూబాడు -- నాదెండ్ల గ్రామాల మధ్యలోని కిలోమీటర్ బీటీ రోడ్డు నిర్మాణం పూర్తిచేయాల్సి ఉందని, మధ్యలో రోడ్డు బాగా లేకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని తూబాడు గ్రామస్తులు ప్రత్తిపాటికి తెలియచేశారు. గ్రామస్తుల వినతిపై స్పందించిన ఎమ్మెల్యే సదరు కొద్దిపాటి రోడ్డు నిర్మాణానికి సంబంధించిన అంచనాలు వెంటనే రూపొందించి, ఉన్నతాధికారులకు పంపాలని స్థానిక ఆర్ ఢ బీ ఈఈని ఆదేశించారు. అంచనాలు పంపాక తనకు చెబితే అధికారులతో మాట్లాడి పాలనా అనుమతులు వచ్చేలా చూస్తానన్నారు. తమ వార్డులో విద్యుత్ స్తంభాలు సరిగా లేవని, వర్షాకాలం వస్తే ఉన్న స్తంభాల్లో కొన్ని నేలకొరిగే అవకాశముందని 8వ వార్డు ప్రజలు ప్రత్తిపాటికి తెలియచేశారు. వెంటనే నూతన విద్యుత్ స్తంభాలు వేయాలని ప్రత్తిపాటి ఆర్‌డబీ అధికారుల్ని ఆదేశించారు. కార్యక్రమంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ , మున్సిపల్ మాజీ చైర్మన్ షేక్ రఫాని, టీడీపీ నాయకులు షేక్ మస్తాన్వలి, కొత్త కోటేశ్వరరావు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పోలీసులు ఇంటింటి తనిఖీలు.



**జి.మాడుగుల, మార్చి 20 (అఖండ భూమి న్యూస్):** ఆపరేషన్ వజ్రప్రహార్‌లో భాగంగా భీరం పంచాయతీ గడ్డిబంధ గ్రామంలో ఎస్సై సాయిరాం పడాల్, పోలీసులు కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ (జూరూూ) నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ఇళ్లన్నింటిని సవివరంగా తనిఖీ చేయడంతో పాటు వాహనాల రికార్డులను పరిశీలించారు. గ్రామంలో జనగణన ప్రక్రియను కూడా చేపట్టారు. తదుపరి గ్రామస్తులతో అవగాహన సమావేశం నిర్వహించి గంజాయి దుష్ప్రభావాలు, రోడ్డు భద్రతా నియమాల ప్రాముఖ్యతపై వివరించారు. శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజల సహకారం అవసరమని ఎస్సై సూచించారు. పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## మూలగపూడిలో ఉగాది వేడుకల లో పాల్గొన్న చిలుకూరి రాంకుమార్



**రౌతులపూడి మార్చి 20 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ జిల్లా రౌతులపూడి మండలం పూర్వపు జిల్లా అధ్యక్షులు చిలుకూరి రాంకుమార్ శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని, ములగపూడి గ్రామంలో ఆధ్యాత్మిక చైతన్యం వెల్లివిరిసింది. ముందుగా ఈ వేడుకల్లో ఆడపడుచులకు యువతకు మరియు గ్రామస్తులకు ఉగాది పర్వదినాన శ్రీ పరాభవ నామ సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ వేడుకల్లో భాగంగా చిలుకూరి రాంకుమార్ గ్రామాన్ని సందర్శించి, ప్రజలతో మమేకమై ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు నాయకులు యువత పాల్గొన్నారు.

# పాఠశాలల అభివృద్ధితోనే విద్యారంగంలో ఉత్తమ ఫలితాలు : ప్రత్తిపాటి

నిధుల కొరతను అధిగమిస్తూ.. మంత్రి లోకేశ్ పాఠశాలల్ని అభివృద్ధి చేస్తున్నారు.

పలు గ్రామాల్లో సీసీరోడ్లు, డ్రైన్ల నిర్మాణం, పాఠశాలల్లో మౌలిక వసతులకు శంకుస్థాపన చేసిన మాజీమంత్రి.

చిలకలూరిపేట, యడ్లపాడు మండలాల పరిధిలో రూ.80లక్షల విలువైన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ప్రత్తిపాటి.





**చిలకలూరిపేట మార్చి 20 (అఖండ భూమి న్యూస్):** ప్రభుత్వ పాఠశాలల్లో వసతుల కల్పనను విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారని, అన్ని సౌకర్యాలున్నప్పుడే విద్యార్థుల నుంచి ఉత్తమ ఫలితాలు వస్తాయనేది ఆయన నమ్మకమని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. శుక్రవారం ఆయన చిలకలూరిపేట, యడ్లపాడు మండల పరిధిలో రూ.80 లక్షల విలువైన పలు అభివృద్ధి పనులకు కూటమినాయకులతో కలిసి శంకుస్థాపన చేశారు.

**పోతవరం, రాజాపేట, గోపాలవారి పాలెంలో..**

పోతవరం ప్రభుత్వ పాఠశాలలో రూ.5 లక్షలతో నిర్మించనున్న మరుగుదొడ్లు, ప్రహరీ నిర్మాణం.. రాజాపేటలో రూ.5 లక్షలతో నిర్మించే సీసీరోడ్డు.. గోపాలవారి పాలెంలో రూ.20 లక్షలతో నిర్మించ తలపెట్టిన సీసీరోడ్లు, రూ.10లక్షలతో పూర్తి చేయనున్న ప్రభుత్వపాఠశాల మరమ్మతు పనులకు, రూ.10 లక్షలతో వేయనున్న గ్రావెల్ రోడ్డు (గోపాలవారి పాలెం నుంచి మురికిపూడి అడ్డరోడ్డువరకు ఉన్న పొలాల మార్గం) నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో గ్రామస్తుల్ని ఉద్దేశించి ప్రత్తిపాటి మాట్లాడారు. నిధుల కొరత ఉన్నా.. విద్యారంగ సమస్యల పరిష్కారం, విద్యార్థుల సౌఖ్యం కోసం ప్రభుత్వం ఉదారంగా వ్యవహరిస్తోందని, మంత్రి లోకేశ్ కృషి వల్లే ప్రభుత్వ పాఠశాలలు అన్ని వసతులతో కళకళలాడుతున్నాయని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు ఈ ఏడాది పదోతరగతి ఫలితాల సాధనలో నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే అగ్రస్థానంలో నిలపాలని ప్రత్తిపాటి పునరుద్ఘాటించారు.

**సీసీరోడ్లు, డ్రైన్లకు శంకుస్థాపన చేసిన ప్రత్తిపాటి...**

యడ్లపాడు మండలం బోయపాలెంలో ఎన్ జీ ఎన్ ఆర్ ఎస్ పథకం (ఉపాధి పథకం) పరిధిలో రూ.8లక్షలతో నిర్మించ తలపెట్టిన సీసీ రోడ్లు, డ్రైన్ల నిర్మాణానికి ప్రత్తిపాటి శంకుస్థాపన చేశారు. అనంతరం యడ్లపాడు మండల కేంద్రంలో రూ.20 లక్షలతో నిర్మించాల్సిన సీసీరోడ్లు, డ్రైన్ల నిర్మాణానికి స్థానిక నాయకులతో కలిసి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, కామినేని సాయిబాబు, టీడీపీ నాయకులు గంజి శ్రీనివాసరావు, సాగర్, పోపూరి వెంకయ్య, రామారావు, రత్తయ్య, రఘు రామారావు, ముద్దల నరసయ్య, షేక్ బుడే, పండు, శంకర్, రామకృష్ణ, షేక్ అలాభక్షు గ్రామ నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సంక్షేమమే మా ధ్యేయం

పాలమూరు జర్నలిస్టుల సంక్షేమ సంఘం లో వర్కింగ్ జర్నలిస్టులందరూ సభ్యులుగా నమోదు చేసుకోవాలి

శాశ్వత సభ్యత్వానికి రూ. వెయ్యి రుసుము

సభ్యులందరికీ యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ సౌకర్యం

మీడియా సమావేశంలో పాలమూరు జర్నలిస్టుల సంక్షేమ సంఘం అధ్యక్ష కార్యదర్శులు వాకిట అశోక్, కుమార్ మల్లు మధుసూదన్ రెడ్డి




**మహబూబ్నగర్ మార్చి 20 (అఖండ భూమి న్యూస్):** వర్కింగ్ జర్నలిస్టులందరికీ మేమున్నాం అంటూ భరోసానివ్వడం, జర్నలిస్టుల సంక్షేమమే అంతిమ లక్ష్యంగా పాలమూరు జర్నలిస్టుల సంక్షేమ సంఘం పనిచేస్తుందని సంఘం అధ్యక్షుడు వాకిట అశోక్ తెలిపారు. మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలోని సురవరం ప్రతాపరెడ్డి ప్రెస్ భవన్ లో పాలమూరు జర్నలిస్టుల సంక్షేమ సంఘం విధివిధానాలు రూపకల్పన కమిటీ తదితర విషయాలపై మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు వాకిట అశోక్ మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి సూచన మేరకు 15 మంది సభ్యులతో సంఘంగా ఏర్పడి రిజిస్ట్రేషన్ చేసి పకడ్బందీగా విధివిధానాలు రూపొందించినట్లు వెల్లడించారు. మహబూబ్నగర్ నియోజకవర్గ పరిధిలోని వర్కింగ్ జర్నలిస్టులందరినీ అన్ని కేటగిరీలు, విభాగాల వారిని సంఘములో సభ్యులుగా చేర్చుకొని ఆపద సమయంలో వారికి అండగా ఉంటామని తెలిపారు. మహబూబ్నగర్ నియోజకవర్గంలో పనిచేసే వర్కింగ్ జర్నలిస్టులు అందరూ రూపాయలు వెయ్యి చెల్లించి సంఘంలో శాశ్వత సభ్యత్వం పొందాలని కోరారు. సభ్యత్వం తీసుకున్న ప్రతి ఒక్కరికీ యాక్సిడెంటల్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించనున్నట్లు పేర్కొన్నారు. అనంతరం కార్యదర్శి మల్లు మధుసూదన్ రెడ్డి సంఘం విధివిధానాలను వివరించారు.

**ఏదైనా కారణం చేత వర్కింగ్ జర్నలిస్టు మరణించిన యెడల బాధిత కుటుంబ సభ్యులకు 25 వేల తక్షణ ఆర్థిక సాయం..**

వికలత్వం శాశ్విత వైకల్యం ఏర్పడినప్పుడు అత్యవసర వైద్య పరిస్థితుల్లో బాధపడుతున్న వారికి రూ.25 వేల ఆర్థిక సాయం

అనుకోని పరిస్థితుల్లో జర్నలిస్టు మరణించిన ఎడల వారి పిల్లల విద్యకు రూపాయలు 20,000 ఆర్థిక సాయం

**ఏదైనా యాక్సిడెంట్ ప్రమాదం జరిగినప్పుడు తీవ్రతను బట్టి రూపాయలు 10,000 నుంచి 50 వేల వరకు ఆర్థిక సాయం.**

ఇలా జర్నలిస్టులకు ఆపత్కాలంలో అండగా నిలుస్తూ ఆర్థిక భరోసాను అందించడమే కాకుండా పరిస్థితులను బట్టి ఆర్థిక సాయం విషయంలో అందరి సభ్యులు జర్నలిస్టుల సూచనలను పరిగణలోకి తీసుకొని ముందుకు వెళ్తామని తెలిపారు. ఈ సందర్భంగా పాలమూరు సంక్షేమ సంఘానికి తొలి చెక్కు రూపాయలు లక్ష అందజేసిన ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డికి సమావేశంలో సభ్యులందరూ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే యెన్నం ప్రతి నెల రూ. లక్ష అందజేయడం చాలా గొప్ప విషయం అని పేర్కొన్నారు. మహబూబ్నగర్ లోని వివిధ వ్యాపార వాణిజ్య విద్య వేత్తలు వివిధ సంఘాల ప్రముఖులు ముందుకు వచ్చి జర్నలిస్టుల సంక్షేమానికి ఆర్థిక సాయం అందజేయాలని ఈ సందర్భంగా సభ్యులు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో కోశాధికారి జిల్లెల రఘు, ఉపాధ్యక్షులు పల్లె ముని యాదయ్య, సహాయ కార్యదర్శి ఎం తిరుపతయ్య, కార్యవర్గ సభ్యులు కే రమాకాంత్ రెడ్డి, సతీష్ కుమార్, కే కేశవులు, సంతోష్ కుమార్, సతీష్ కుమార్ రెడ్డి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# కామారెడ్డి పట్టణంలోని ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ నివాసంలో షబ్బీర్ అలీని కలిసి

ఆశ వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రం అందజేశారు.

ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ఆశా వర్కర్లను ఉద్దేశించి మాట్లాడుతూ.

"ఆశా వర్కర్లు ఆరోగ్య రంగానికి వెన్నెముకలాంటివారు అన్నారు.





**మార్చి 20 (అఖండ భూమి న్యూస్):** మీ సమస్యలకు మూల కారణం గత ప్రభుత్వం అప్పులు చేసి మా నెత్తి పైన పెట్టాయి అవి సవరించుకుంటూ ముందున్న సమస్యలు తీర్చుకుంటూ ప్రభుత్వాన్ని నడిపిస్తున్నాం అన్నారు. గ్రామీణ స్థాయిలో ప్రజలకు ప్రాథమిక ఆరోగ్య సేవలు అందించడంలో మీ పాత్ర ఎంతో కీలకం అని అన్నారు. గర్భిణీ స్త్రీల సంరక్షణ నుంచి చిన్నారుల టీకాల వరకు, ప్రతి కుటుంబం ఆరోగ్యంగా ఉండేలా మీరు నిరంతరం కృషి చేస్తున్నారు. ముఖ్యంగా కోవిడ్ మహమ్మారి సమయంలో మీరు ప్రాణాలను సైతం పణంగా పెట్టి సేవలందించారు గుర్తు చేశారు. మీ సేవలను ప్రభుత్వం ఎంతో గౌరవంగా గుర్తిస్తుంది అని అన్నారు. మీరు ప్రస్తావించిన సమస్యలు తక్కువ గౌరవ వేతనం, క్రమరహిత చెల్లింపులు, అధిక పనిభారం, ప్రోత్సాహకాలలో జాప్యం వంటి అంశాలు మీ రోజువారీ జీవనంపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని మీరు నాకు విన్నవించారు. మీ సమస్యలపై నాకు పూర్తిగా అవగాహన ఉంది. మీరు చేసే పనికి తగిన ప్రతిఫలం అందేలా, ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది అని అన్నారు. మీ డిమాండ్లలో ముఖ్యంగా కనీస వేతనం పెంపు, స్థిరమైన వేతన వ్యవస్థ, పింఛన్, ఈఎస్ఐ, పీఎఫ్ వంటి సామాజిక భద్రతా పెండింగ్‌లో ఉన్న ప్రోత్సాహకాలను వెంటనే విడుదల చేయడం వంటి అంశాలను ప్రాధాన్యతగా తీసుకుంటామని అన్నారు. ఈ విషయాలను ఆరోగ్య శాఖ మంత్రితో త్వరలోనే చర్చించి, స్పష్టమైన నిర్ణయాలు తీసుకునేలా కృషి చేస్తాను అని అన్నారు. అవసరమైతే ముఖ్యమంత్రి దృష్టికి ఈ సమస్యలను తీసుకెళ్లి, రాష్ట్ర స్థాయిలో పరిష్కారం దిశగా చర్యలు చేపడతాము అని అన్నారు. అవసరమైతే అసెంబ్లీలో కూడా ఈ అంశాన్ని ప్రస్తావించి, చర్చించి మీకు న్యాయం జరిగేలా చేస్తాం అన్నారు. మీ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉంది. మీ డిమాండ్లలో న్యాయమైన మరియు ఆమోదయోగ్యమైన అభిమానులను నెరవేర్చలా చూస్తాను అన్నారు. ఈ సందర్భంగా ఆశా వర్కర్లు షబ్బీర్ అలీకి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐరేని సందీప్ కుమార్, కాంగ్రెస్ కౌన్సిలర్లు నాయకులు సిఐటియు గౌరవ జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ముదాం అరుణ్, దశరథ్ సిఐటియు నాయకులు మరియు భారీ సంఖ్యలో ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక శోభతో పంచాంగ ఆవిష్కరణ...!

చండూరులో "శ్రీ పరభవ నామ సంవత్సర" నూతన పంచాంగం విడుదల





**చండూరు మండలం మార్చి 20 (అఖండ భూమి న్యూస్):** నల్లగొండ జిల్లా మునుగోడు నియోజకవర్గ పరిధిలోని చండూరు మున్సిపాలిటీ కేంద్రంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది..స్థానిక పురాతన మరియు ప్రసిద్ధ ఆలయాలైన శ్రీ మార్కండేశ్వర స్వామి దేవాలయం మరియు శ్రీ విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయాల ప్రాంగణంలో "పెండ్యాల వారి శ్రీ పర భావ నామ సంవత్సర (2026-2027)" నూతన పంచాంగాన్ని అత్యంత వైభవంగా ఆవిష్కరించారు..కార్యక్రమ విశేషాలు : విశ్వా వసు నామ సంవత్సరాలు ముగిసి, రాబోయే నూతన తెలుగు సంవత్సర కాలగణనను తెలియజేసే ఈ పంచాంగాన్ని ఆలయ అర్చకులు మరియు ప్రముఖుల సమక్షంలో శాస్త్రోక్తంగా విడుదల చేశారు..ఈ సందర్భంగా పండితులు మాట్లాడుతూ, పెండ్యాల వారి పంచాంగం గత అనేక సంవత్సరాలుగా సామాన్య ప్రజలకు సైతం అర్థమయ్యే రీతిలో తిథి, వార, నక్షత్ర, యోగ, కరణాలతో పాటు గ్రహగతులు మరియు రాశి ఫలాలను ఖచ్చితత్వంతో అందిస్తోందని కొనియాడారు,ఈ పంచాంగం రాబోయే కాలంలో సామాన్యులకు నిత్య జీవితంలో ముహూర్తాల నిర్ణయానికి, పండుగల నిర్వహణకు ఎంతగానో ఉపయోగపడుతుందని నిర్వాహకులు ఈ సందర్భంగా తెలియజేశారు..

# ఎమ్మెల్యే వేముల వీరేశం కు 'ప్రభుత్వ విప్' పదవి దక్కడం హర్షణీయం: కురుపాటి గణేష్...!





**చండూరు మండలం మార్చి 20 (అఖండ భూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్ర శాసనసభ ప్రభుత్వ విప్‌గా నకిరేకల్ నియోజకవర్గ శాసనసభ్యులు వేముల వీరేశం నియమితులైనందుకు కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షులు మరియు ఇందిరమ్మ గృహ కమిటీ సభ్యులు కురుపాటి గణేష్ ఒక ప్రకటనలో హార్థిక శుభాకాంక్షలు తెలియజేశారు..ఈ సందర్భంగా కురుపాటి గణేష్ మాట్లాడుతూ..నిరంతరం ప్రజల పక్షాన నిలుస్తూ,నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తున్న వేముల వీరేశం ప్రభుత్వ విప్‌గా బాధ్యతలు అప్పగించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు..వీరేశం వారి కష్టానికి, నిబద్ధతకు తగిన గుర్తింపు లభించిందని, ఈ పదవి ద్వారా నకిరేకల్ నియోజకవర్గంతో పాటు జిల్లా మరింత అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు..అభివృద్ధికి ఊతం : ప్రభుత్వ విప్‌గా ఆయన నియామకం వల్ల నియోజకవర్గ సమస్యలు ప్రభుత్వం దృష్టికి వేగంగా వెళ్తాయని, నిధుల మంజూరులో ప్రాధాన్యత లభిస్తుందని పేర్కొన్నారు..వేముల వీరేశం నాయకత్వంలో నకిరేకల్ నియోజకవర్గం బంగారు నకిరేకల్‌గా మారుతుందని, కార్యకర్తలు మరియు ప్రజలు ఈ వార్త విన్నప్పటి నుండి సంబరాలు జరుపుకుంటున్నారని కురుపాటి గణేష్ ఈ సందర్భంగా తెలిపారు...

# రంపచోడవరంలో శ్రీరామనవమి ఉత్సవాలకు ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ






**రంపచోడవరం, మార్చి 20;(అఖండ భూమి న్యూస్):** పోలవరం జిల్లా కేంద్రం రంపచోడవరంలో ఉన్న శ్రీవిరాట్ విజయ ఆంజనేయస్వామి సమేత శ్రీకోదండరామాలయంలో జరగనున్న శ్రీరామనవమి ఉత్సవాల సందర్భంగా ఆహ్వాన పత్రికను ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ సోళ్లబుజ్జి రెడ్డి, స్థానిక శాసన సభ్యురాలు మిరియాల శిరీష దేవి పాల్గొని ఆహ్వాన పత్రికను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ పల్లాల రామిరెడ్డి, కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ, శ్రీరామనవమి ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించాలని కోరారు.ఈ విషయాన్ని హిందూ ధర్మ ప్రచార భక్త మండలి సమన్వయకర్త నల్లమిల్లి వెంకటరామారెడ్డి ఒక ప్రకటనలో వెల్లడించారు.

# అగ్ని ప్రమాద బాధితులకు ఆల్ఫా ఫుల్ గాస్పల్ మినిస్ట్రీస్ గోర్స చేయూత






**రౌతులపూడి మార్చి 20 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ జిల్లా రౌతులపూడి మండలం రాఘవపట్నం పంచాయతీ సార్లంక గ్రామం లో జనవరి 12వ తారీఖున జరిగిన అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయిన విషయం అందరికీ తెలిసిందే. మన్య ప్రాంతమైన జల్దాం పంచాయతీ సార్లంక గ్రామంలో అగ్ని ప్రమాదంలో 33 ఇండ్లు కాలిపోయి నిరాశ్రయులైన అగ్ని ప్రమాద బాధితులకు ' ఆల్ఫా ఫుల్ గాస్పెల్ మినిస్ట్రీస్' - గోర్స. స్వచ్ఛంద సేవా సంస్థ డైరెక్టర్ బ్రదర్ (రవి చీకట్ల) 33 కుటుంబాలకు సరిపోయే వంట పాత్రలు పంపిణీ చేయడం జరిగింది. అనంతరం మెడికల్ క్యాంప్ నిర్వహించి రోగులకు ఉచితంగా వైద్యం చేసి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగినది. గ్రామస్తులకు ఏ అవసరమైన విప్పర్తి సమర్పణరావు 77300 66330 నంబర్ కు ఫోన్ చేయాలని తెలిపారు.

# గ్యాస్ బుకింగ్‌లో సాంకేతిక సమస్యలు... గోకవరం వినియోగదారుల ఆవేదన



**గోకవరం, మార్చి 20 (అఖండ భూమి న్యూస్):** తూర్పుగోదావరి జిల్లా లో వంటగ్యాస్ బుకింగ్‌లో తలెత్తుతున్న సమస్యలతో గోకవరం మండలంలోని ఇండియన్ గ్యాస్ వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్యాస్ బుక్ చేసేందుకు ప్రయత్నిస్తే రిజెక్ట్ అవుతుందని, కొన్ని సందర్భాల్లో ఇప్పటికే బుక్ చేసి సిలిండర్ తీసుకున్నట్లుగా సందేశాలు వస్తున్నాయని వినియోగదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కామరాజుపేట, కొత్తపల్లి, గోకవరం తదితర గ్రామాలకు చెందిన వినియోగదారులు మాట్లాడుతూ, గత రెండు మూడు నెలలుగా గ్యాస్ సరఫరాలో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయని తెలిపారు. తాము గ్యాస్ బుక్ చేయకపోయినా బుక్ అయినట్లు సందేశాలు రావడం అనుమానాలకు తావిస్తున్నదని పేర్కొన్నారు. ఒకవైపు ప్రభుత్వం గ్యాస్ కొరత లేదని ప్రకటిస్తుండగా, మరోవైపు బుకింగ్‌లో ఇలాంటి సమస్యలు రావడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. తక్షణమే ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని సమస్యను పరిష్కరించాలని, తమకు హక్కుగా అందాల్సిన గ్యాస్ సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని వినియోగదారులు డిమాండ్ చేస్తున్నారు. అలాగే బుకింగ్ వ్యవస్థలో జరుగుతున్న లోపాలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఇదిలా ఉండగా, రాజమండ్రిలోని రోహిణి తేజ ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకురాలు ప్రశాంతి స్పందిస్తూ, గ్యాస్ బుకింగ్ వ్యవస్థ పూర్తిగా సాంకేతిక పద్ధతిలో నిర్వహించబడుతోందని తెలిపారు. ఎక్కడా కృత్రిమ కొరతలు లేదా అవకతవకలు లేవని స్పష్టం చేశారు. ఐవీఆర్ఎస్‌లో తలెత్తిన సాంకేతిక సమస్యల కారణంగా ఇబ్బందులు ఏర్పడుతున్నాయని, వాటిని త్వరితగతిన పరిష్కరించేందుకు సిబ్బంది రాత్రింబవళ్లు పనిచేస్తున్నారని పేర్కొన్నారు. వినియోగదారులు ఆందోళన చెందకుండా తమకు అందాల్సిన గ్యాస్‌ను పొందాలని సూచించారు.

# పదవతరగతి పరీక్ష కేంద్రాలకు ఎవరికి మొబైల్ ఫోన్లు అనుమతిలేదు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 20 (అఖండ భూమి న్యూస్):** విద్యార్థులు, విద్యాశాఖ అధికారులు, సంబంధిత అధికారులు ,సిబ్బంది. మొబైల్ ఫోన్లు పరీక్షా కేంద్రాలకు తీసుకురావద్దు. ఎవరైనా అతిక్రమిస్తే చర్యలు. జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్ శుక్రవారం అన్నారు. పదవ తరగతి వార్షిక పరీక్షల నిర్వహణపై జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్ చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంటల్ ఇన్విజిలేటర్లు (డిఇలు)తో జూమ్ లింక్ ద్వారా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జూమ్ మీటింగ్ ద్వారా దిశా నిర్దేశం చేస్తూ పరీక్షా కేంద్రాలకు ఎవరూ మొబైల్ ఫోన్లు తీసుకురావద్దని, ఎవరికి అనుమతి లేదని జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్ స్పష్టం చేశారు.మొబైల్ ఫోన్లు పరీక్షా కేంద్రాలకు తీసుకువస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సందర్భంగా పరీక్షల నిర్వహణలో కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, ప్రశాంత వాతావరణంలో పరీక్షలు సజావుగా జరిగేలా చూసుకోవాలని ఆయన ఆదేశించారు. పరీక్ష కేంద్రాలలో అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించి విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. నిబంధనలు కచ్చితంగా పాటిస్తూ పారదర్శకంగా పరీక్షలు నిర్వహించాలని, ఎటువంటి అక్రమాలకు అవకాశం లేకుండా పర్యవేక్షణను బలోపేతం చేయాలని తెలిపారు.ఈ సమావేశంలో చీఫ్ సూపరింటెండెంట్లు, డిఇలు , సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# శాసనసభ విప్ గా వేముల వీరేశంకు ఘన సత్కారం...!

మర్యాదపూర్వకంగా కలిసిన డిసిసి పున్న కైలాష్ నేత



**నల్లగొండ జిల్లా మార్చి 20 (అఖండ భూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్ర శాసనసభ విప్‌గా నకిరేకల్ నియోజకవర్గ శాసనసభ్యులు వేముల వీరేశం గారు నియమితులైన సందర్భంగా, నల్లగొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ (డిసిసి) అధ్యక్షులు పున్న కైలాష్ నేత గారు ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వేముల వీరేశంకి పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో ఘనంగా సత్కరించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు..ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం : ఈ భేటీ సందర్భంగా పున్న కైలాష్ నేత గారు మాట్లాడుతూ...ఉద్యమకారుడిగా, సామాన్య ప్రజల గొంతుకగా పేరున్న వేముల వీరేశం గారికి శాసనసభ విప్ వంటి కీలక బాధ్యతలు దక్కడం సంతోషదాయకమని అన్నారు..ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,వీరేశం అన్న పనితీరును గుర్తించి ఈ పదవిని అప్పగించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు..నకిరేకల్ నియోజకవర్గంతో పాటు జిల్లా అభివృద్ధిలో ఆయన కీలక పాత్ర పోషిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు..కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి,ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి కలిసి పనిచేస్తామని ఈ సందర్భంగా నేతలు పునరుద్ఘాటించారు..ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు,కార్యకర్తలు మరియు అనుబంధ సంఘాల ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు..నకిరేకల్ నియోజకవర్గ ప్రజలు కూడా తమ ఎమ్మెల్యేకు రాష్ట్రస్థాయి పదవి దక్కడం పట్ల సంబరాలు జరుపుకుంటున్నారు...

## బిజెపి కార్యాలయంలో 'ప్రజావారధి'

# పలు అంశాలపై వచ్చిన విజ్ఞాపనలు



**రాజమహేంద్రవరం, మార్చి 20 (అఖండ భూమి న్యూస్):** 'మీ సమస్య... మా బాధ్యత' అనే నినాదంతో ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా నిలుస్తూ ప్రజా సమస్యల పరిష్కారం దిశగా భారతీయ జనతా పార్టీ రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న 'జనతా వారధి' కార్యక్ర మాన్ని స్థానిక క్వారీ ఏరియాలోని పార్టీ జిల్లా కార్యాలయంలో శుక్రవారం నిర్వహించారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అడబాల రామకృష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రజల నుండి వినుతులను స్వీకరించారు. గ్రామాల్లో మంచినీటి సమస్యలు, పాలమూరులో డ్రైనేజీ, రోడ్లు, సిటిఆర్ రోడ్ లో పెరిగిన దొంగతనాలు, వికలాంగులు పింఛన్ల తదితర సమస్యలపై పలు వినపత్రాలు వచ్చాయి. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఈ కార్యక్రమం కొనసాగుతోందని అడబాల రామకృష్ణ తెలిపారు. ప్రజాసేవే పరమావధిగా,ప్రతి సమస్యకు పరిష్కారం చూపే దిశగా నిరంతరం భారతీయ జనతా పార్టీ కృషి చేస్తుందని తెలిపారు. ఈరోజు వచ్చిన సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చేస్తామన్నారు. కార్యక్రమ జోనల్ ఇన్చార్జ్ బొమ్మలు దత్తు, రాష్ట్ర నాయకులు రేలంగి శ్రీదేవి, జనతా వారధి జిల్లా కన్వీనర్ శివరామ కృష్ణంరాజు, కో కన్వీనర్ బండి సత్య ప్రసాద్, యానాపు ఏసు, పడాల హత్తి రామ్, వీర వీరాంజనేయులు రాయుడు బాబ్జి మాస్టర్.మీనాక్షి, జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నా రు.

## సమాజంలో శాంతి భద్రతలు కాపాడటానికి సహకరించాలి

గంజాయి, సైబర్ నేరాలపై అవగాహన.

విద్యార్థులు, గ్రామస్తులతో ఎస్సై మమేకం.




**జి.మాడుగుల, మార్చి 20 (అఖండ భూమి న్యూస్):** సమాజంలో శాంతి భద్రతలు కాపాడటానికి ప్రజలు, విద్యార్థులు బాధ్యతగా వ్యవహరించాలని ఎస్సై సాయిరాం పడాల్ సూచించారు. జి.మడుగుల మండలంలోని పెదలోచలి పంచాయతీ చాకిరేవు గ్రామం మరియు జి.మాడుగుల జీటిడబ్ల్యూఏ బాలుర పాఠశాలలో అవగాహన కార్యక్రమాలు ఎస్సై సాయిరాం పడాల్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. చాకిరేవు గ్రామాన్ని పోలీస్ సిబ్బందితో కలిసి సందర్శించి గ్రామస్తులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గంజాయి దుష్ప్రభావాలు, సైబర్ నేరాలు, రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన కల్పించారు. అలాగే జి.మాడుగుల జీటిడబ్ల్యూఏ బాలుర పాఠశాలను సందర్శించి విద్యార్థులతో మమేకమై మంచి ప్రవర్తన, ఆరోగ్య పరిరక్షణ, చదువుపై దృష్టి సారించాలని సూచించారు. విద్యార్థులకు గంజాయి వినియోగం వల్ల కలిగే నష్టాలు, సైబర్ నేరాలపై ప్రత్యేకంగా అవగాహన కల్పించారు. పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## పులి చంపిన 3 పశువులకు ఎమ్మెల్యే సత్యప్రభ చేతుల మీదుగా రూ.66వేలు నష్టపరిహారం పంపిణీ



**ప్రత్తిపాడు,మార్చి 20 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం,ఏలేశ్వరం ఫారెస్ట్ రేంజ్ పరిధిలో సంచరించిన రాయల్ బెంగాల్ టైగర్ చంపిన మూడు పెంపుడు మూగ జీవాల యజమానులకు నష్ట పరిహారాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అటవీశాఖ పంపిణీ చేసింది.పులి దాడిలో మొత్తం మూడు పెంపుడు జంతువులకూ కలిపి మొత్తం రూ. 66,000 లను నష్ట పరిహారాన్ని ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా చేతుల మీదుగా అందచేశారు.ఈ పులి జిల్లాలో 10 రోజుల పాటు సంచరించి ఈ మార్చి 12 న తాడువాయి గ్రామంలో నెక్కంటి శ్రీనివాసరావు గేదె దూడను పులి దాడిచేసి చంపినందుకు ఈ బాధితునికి నష్ట పరిహారంగా రూ. 16,000 లు,13 న అచ్చింపేట గ్రామంలో బొట్టా చినసత్యనారాయణ ఆవు దూడను పులి చంపినందుకు నష్టం పరిహారంగా రూ. 25,000 లు,15 న మండపం గ్రామంలో పోలం తమ్మయ్య గేదె దూడను పులి చంపినందుకు కూడా నష్టం పరిహారంగా రూ. 25,000 లు చొప్పున విడివిడిగా డి.డి రూపంలో ప్రభుత్వం అందజేసింది.ఈ డిడిలను ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ చేతులు మీదుగా శుక్రవారం పంపిణీ చేశారు.పులి దాడిలో చనిపోయిన పశువులకు నష్టపరిహారాన్ని సకాలంలో మంజూరు చేయించడంలో అతి వేగంగా నష్ట పరిహారాన్ని పంపిణీ చేయడంలోనూ కాకినాడ జిల్లా అటవీ శాఖాధికారి ఎన్.రామచంద్రరావు చూపిన చొరవ అభినందనీయం. ప్రస్తుతం పులి రాజవొమ్మంగి అటవీశాఖ రేంజ్ పరిధిలోనికి వెళ్ళిపోయిందని ఈ నష్టపరిహారాన్ని పంపిణీ సందర్భంగా అటవీశాఖ అధికారులు మీడియా ముఖంగా ప్రకటించారు.ఈ నష్టపరిహారం పంపిణీ కార్యక్రమంలో ఏలేశ్వరం ఫారెస్ట్ రేంజ్ అధికారి దుర్గ రాంప్రసాద్,డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ జాన్సన్,శంఖవరం ఫారెస్ట్ సెక్షన్ అధికారి గంటిమళ్ళ నాగేశ్వరరావు,రౌతులపూడి ఫారెస్ట్ సెక్షన్ అధికారి పైడా శ్యాంకుమార్, కొత్తూరు అటవీ బీట్ ఆఫీసర్ పెయ్యల వెంకటరమణ, బవురువాక అటవీ బీట్ ఆఫీసర్ బుర్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

## జనసేన సభ్యత్వ డ్రైవ్‌కు ఉత్సాహం.. గడువు 24 వరకు పొడిగింపు

-గొలుగొండ మండలంలో ఇంటింటి ప్రచారం -- సభ్యులకు బీమా సదుపాయాలు



**గొలుగొండ మార్చి 20 (అఖండ భూమి న్యూస్):** జనసేన పార్టీ నిర్వహిస్తున్న ఉద్యమి సభ్యత్వ నమోదు కార్యక్రమం శరవేగంగా కొనసాగుతున్న నేపథ్యంలో గడువును ఈ నెల 24వ తేదీ వరకు పొడిగించినట్లు నర్సీపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జ్ రాజాన వీర సూర్యచంద్ర తెలిపారు. ఈ నిర్ణయం పార్టీ అధ్యక్షుడు, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ తీసుకున్నట్లు పేర్కొన్నారు. గొలుగొండ మండలంలోని లింగంపేట, కేడీపేట, గొలుగొండ గ్రామాల్లో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో ఇంటింటికి వెళ్లి సభ్యత్వ నమోదు చేపట్టారు. గ్రామస్తులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి భారీగా సభ్యత్వాలు పొందారు. కార్యక్రమాన్ని రాజాన వీరసూర్యచంద్ర పర్యవేక్షించారు. నియోజకవర్గంలో ఈ కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తోందని తెలిపారు. క్రియాశీలక సభ్యత్వ రుసుమును రూ.500 నుంచి రూ.400కు తగ్గించినట్లు చెప్పారు. సభ్యులకు రూ.5 లక్షల ప్రమాద భీమా, శాశ్వత వైకల్యానికి రూ.2 లక్షలు, ప్రమాదంలో గాయపడితే రూ.50 వేల సహాయం అందిస్తామని వెల్లడించారు. పార్టీ సభ్యత్వాన్ని ఉద్యమి, సాధక్, ప్రదాతగా మూడు వర్గాలుగా విభజించినట్లు తెలిపారు. కార్యక్రమంలో గండం దొరబాబు, ప్రసాద్ బాబు, అబ్బా నాయుడు, వాసు వెంకటేష్, పరవాడ బాబురావు, బొడ్డు సూరిశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ లోకి ఇరవై కుటుంబాలు చేరిక



**యర్రగొండపాలెం మార్చి 20 (అఖండ భూమి న్యూస్):** ఒంగోలు జరిగిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సెగ్గం శ్రీనివాసరావు సమక్షంలో యర్రగొండపాలెం బీజేపీ మండల అధ్యక్షులు మాదాల సూర్యనారాయణ ఆధ్వర్యంలో యర్రగొండపాలెం మండలం నుంచి భారతీయ జనతా పార్టీలో ఇరవై కుటుంబాలు చేరారు. గోళ్ళవీడిపి గ్రామం నుంచి వల్లెం చెన్నకేశవులు ఆధ్వర్యంలో పది కుటుంబాలు, రామచంద్రపురం గ్రామం నుంచి బంకా యల్లారావు ఆధ్వర్యంలో పది కుటుంబాలు చేరారు. వీరికి బిజెపిపార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. నరేంద్ర మోడీ పరిపాలనలో ఆకర్షితులై బిజెపి పార్టీలో చేరడం జరిగింది. బీజేపీ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో నక్కా వెంకటేశ్వర్లు, సొసైటీ డైరెక్టర్, యర్రగొండపాలెం మండల మహిళా అధ్యక్షురాలు చెన్నబోయిన రమణ, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పప్పుశెట్టిపాలెం ఘటనపై మాజీ ఎమ్మెల్యే గణేష్‌పై టీడీపీ నేతల తీవ్ర విమర్శలు

దుర్వినియోగం నిరూపితమై నిధుల రికవరీ తర్వాత విమర్శలు చేయడం హాస్యాస్పదం.





**గొలుగొండ మార్చి 20 (అఖండ భూమి న్యూస్):** గొలుగొండ మండలం పప్పుశెట్టిపాలెం పంచాయతీలో జరిగిన అవినీతిని దాచిపెట్టేందుకు మాజీ ఎమ్మెల్యే పెట్ల గణేష్ రాజకీయ బురదజల్లుతున్నారని అనకాపల్లి పార్లమెంట్ టీడీపీ ఉపాధ్యక్షులు అడిగర్ల అప్పలనాయుడు, మండల అధ్యక్షులు చిటికెల వేణుగోపాల్ తీవ్రంగా విమర్శించారు. జమ్మదేవిపేటలో గ్రామస్తులు సొంత నిధులతో నిర్మించిన భవనానికి వైసీపీ ప్రభుత్వం అండతో సర్పంచ్ దంపతులు దొంగ బిల్లులు సృష్టించి రూ.1,51,108 దుర్వినియోగం చేశారని ఆరోపించారు. అధికారుల విచారణలో అవకతవకలు నిర్ధారణ కావడంతో నిధులు రికవరీ చేసిన తరువాత కూడా దానిని కక్షసాధింపు చర్యగా చూపించడం హాస్యాస్పదమని ఎద్దేవా చేశారు. తప్పు చేసిన వారిని వెనకేసుకొస్తూ అధికారులను బెదిరించడం మానుకోవాలని హెచ్చరించారు. గతంలో అయ్యన్నపాత్రుడిని ఇబ్బంది పెట్టిన ఘటనలను ప్రజలు మరచిపోలేదని పేర్కొన్నారు. అభివృద్ధిపై దృష్టి పెట్టకుండా ప్రజలను తప్పుదోవ పట్టించడం గణేష్‌కు తగదని మండిపడ్డారు. కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# ప్రకృతితో ముడిపడిన పండుగ ఉగాది

-ఉగాది పురస్కార మహోత్సవంలో ఎంపీ పురందేశ్వరి







**రాజమహేంద్రవరం మార్చి 20 (అఖండ భూమి న్యూస్):** ప్రకృతితో ముడిపడిన పండుగ ఉగాది అని ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు. కాలం ఒక ప్రవాహం లాంటిది, గడిచిన, రాబోయే కాలం ఎలా ఉండబోతుంది అన్నది ఉగాది పంచాంగం అందిస్తుందన్నారు. తెలుగు క్యాలెండర్ మారడమే కాకుండా ప్రకృతి పురి విప్పి నాట్యమాడుతూ, కొత్త చిగురుతో ఆహ్వానం పలికేది ఉగాది అని ఆమె పేర్కొన్నారు. శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది పురస్కార మహోత్సవం స్థానిక జెకె గార్డెన్స్ లో ఎంపీ పురందేశ్వరి ఆధ్వర్యంలో గురువారం ఘనంగా జరిగింది. ఆత్మీయ వాతావరణంలో సందడిగా సాగిన ఈ వేడుకలో కవిపండితులకు, కళాకారులకు సత్కారం చేసారు. ఈసందర్భంగా ఎంపీ పురందేశ్వరి మాట్లాడుతూ అందరికీ ఉగాది శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కొత్త సంవత్సరం అందరికీ సుఖ సంతోషాలు కలిగించాలని ఆకాంక్షించారు. పరాభవ నామ సంవత్సరం అంటే ఓటమి అనే భావనతో చాలా మంది ఆందోళన చెందుతారని, అయితే దుర్గుణాలకు, దురాచారాలకు పరాభవంగా, మంచికి విజయంగా భావించాలన్నది నిగూఢ అర్థం అని ఆమె విశ్లేషించారు. ఉగాది పచ్చడి అంటే షడ్రుచుల సమ్మేళనమని ఎంపీ పురందేశ్వరి తెలిపారు. చేదు స్వీకరిస్తేనే, వెంటనే తీపి వస్తుందని గుర్తించాలని అన్నారు. పంచాంగం మన జీవన శైలిలో అంతర్భాగమని, రాశుల గమనంతో పాటు మన గమనం ఎలా ఉండబోతుంది అన్నది పంచాంగ శ్రవణం ద్వారా తెలుసుకుని తద్వారా నడుచుకోవడానికి వీలవుతుందని ఎంపీ పురందేశ్వరి అన్నారు. తొలుత విజయశంకర ప్రభుత్వ సంగీత నృత్య పాఠశాల ప్రిన్సిపల్ పసుమర్తి శ్రీనివాస శర్మ శిష్యబృందం నృత్య ప్రదర్శనతో అలరించారు. జ్యోతి ప్రజ్వలన అనంతరం పుల్లెల సత్యనారాయణ పంచాంగ శ్రవణం చేసారు. ఎంపీ పురందేశ్వరి, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, ఎమ్మెల్యేలు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, మద్దిపాటి వెంకట్రాజు, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ, రుడా చైర్మన్ బొడ్డు వెంకట రమణ చౌదరి, జిల్లా బిజెపి అధ్యక్షుడు పీక్కి నాగేంద్ర, బత్తుల వెంకట లక్ష్మి, ఓలేటి సత్యనారాయణ, తదితరుల చేతులమీదుగా మహామహోపాధ్యాయ విశ్వనాథ గోపాలకృష్ణ శాస్త్రి, తెలుగు వెలుగు అరిపిరాల నారాయణరావు, మహామహోపాధ్యాయ దోర్బల ప్రభాకర శర్మ , సిహెచ్. కూర్మయ్య, తలారి వాసు, జిత్ మోహన్ మిత్ర, గూటం స్వామి, చాగంటి మాలతి, శ్రీపాద సీతామహాలక్ష్మీ, గొడవర్తి రమాదేవి, సీనియర్ జర్నలిస్ట్ సత్య తదితరులను సత్కరించారు. అనంతరం ఎంపీ పురందేశ్వరిని మహిళా బృందం ఘనంగా సత్కరించింది. ఈకార్యక్రమంలో కూటమి నాయకులు బొమ్ముల దత్తు, యర్రా వేణుగోపాలరాయుడు, పైడికొండల మాణిక్యాల రావు, నీరుకొండ వీరన్న చౌదరి, అడబాల రామకృష్ణ, క్షత్రియ బాలసుబ్రహ్మణ్యం సింగ్, నర్శిపల్లి హారిక, వాడ్రేవు అలివేలు, లక్ష్మీనారాయణ జవ్వార్ మద్దిపాటి రజని, వీరా వీరాంజనేయులు, యానాపు ఏసు, కాలెపు సత్య సాయిరాం, తగరం సురేష్, పడాల నాగరాజు, శ్రీవిద్య, పన్నాల లక్ష్మి సంతోషి, కొత్తపల్లి గీత, శెట్టిపల్లి శివనాగరాజు, మరుకుర్తి నరేష్ యాదవ్, రవిశంకర్, కొల్లాపు శీను, రాము ,అధికారుల లక్ష్మి, మీనాక్షి రెడ్డి ,రామారావు, అడపా వరప్రసాద్ ,కందుకూరి రమేష్ ,డాక్టర్ ఉమా, ఈశ్వర్, పెద్ద ఎత్తున కార్యకర్తలు కూటమి నాయకులు పార్లమెంట్ పరిధిలో ఉన్న పెద్దలు, యువకులు, మహిళలు ,పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# యువత ఆకాంక్షలకు కూటమి ప్రభుత్వం రెక్కలు తొడుగుతోంది

యువగళం పాదయాత్రలో ఇచ్చిన మాటను మంత్రి లోకేష్ నిలబెట్టుకుంటున్నారు

జగన్ హయాంలో సాక్షి కేలండర్ తప్ప... జాబ్ కేలండర్ విడుదల చేయలేదు

10,060 ఉద్యోగాలతో జాబ్ క్యాలెండర్ విడుదలపై యువత హర్షం వ్యక్తం చేస్తోంది

-యర్రగొండపాలెం టీడీపీ ఇంఛార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు




**యర్రగొండపాలెం మార్చి 20 (అఖండ భూమి న్యూస్):** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 10,060 ఉద్యోగాలతో జాబ్ క్యాలెండర్ విడుదల చేయడం పట్ల యువతకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ కూటమి ప్రభుత్వం మరోసారి తన చిత్తశుద్ధిని నిరూపించిందని యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు తెలిపారు. యర్రగొండపాలెం పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ... యువగళం పాదయాత్రలో యువనేత నారా లోకేష్ ఇచ్చిన హామీలు కార్యరూపం దాల్చుతున్నాయి. యువత నమ్మకానికి ప్రభుత్వం నిలబెట్టుకుంటోంది. ఎన్నికల సమయంలో ఇచ్చిన మాటలు అధికారంలోకి వచ్చిన తర్వాత మరచిపోయే రాజకీయాలకు ముగింపు పలుకుతూ...హామీ ఇస్తే అమలు చేస్తాం.. చెప్పిందే చేస్తాం అనే నిబద్ధతతో సీఎం చంద్రబాబు పనిచేస్తున్నారు. జగన్ మోహన్ రెడ్డి జాబ్ కేలండర్ విడుదల చేస్తామని... సాక్షి కేలండర్ విడుదల చేశారు. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు తన తన సామాజికి వర్గానికి, తన పార్టీ నాయకులకు పదవులు తప్ప... యువతకు ఉద్యోగాలు రాలేదు. ఐదేళ్లలో ఒక్క జాబ్ కేలండర్ కూడా విడుదల చేయకుండా యువతను జగన్ మోసం చేశారు. యువత సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న ఉద్యోగ అవకాశాలకు ఇప్పుడు స్పష్టమైన దారి కనిపిస్తోంది. జాబ్ క్యాలెండర్ విడుదలతో నిరుద్యోగుల్లో కొత్త ఆశలు చిగురించాయి. ఉద్యోగాల విషయంలో అయోమయం కాదు.. అవకాశాల క్యాలెండర్ ఇదే. ఇప్పటికే రాష్ట్రంలో ప్రైవేట్ రంగంలో 6.28 లక్షల ఉద్యోగావకాశాలు కల్పించడం చిన్న విషయం కాదు. ప్రభుత్వం రంగంలో 21 నెలల్లోనే 35 వేల ఉద్యోగాలను భర్తీ చేసింది. యువత జీవితాలను మార్చగల శక్తి సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్‌కు మాత్రమే ఉంది. యువత ఆకాంక్షలను అర్థం చేసుకుని, వారి భవిష్యత్తుకు రెక్కలు తొడిగే ప్రభుత్వంగా కూటమి ప్రభుత్వం నిలుస్తోంది. నిరుద్యోగ యువతను నమ్మించి మోసం చేసే పాలన ముగిసింది...నమ్మకం ఇచ్చి.. అవకాశం ఇచ్చి.. భవిష్యత్తు నిర్మించే పాలన మొదలైందని ఎరిక్షన్ బాబు తెలిపారు. కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు చిట్యాల వెంగళరెడ్డి మరియు నాయకులు పాల్గొన్నారు.


## గొలుగొండలో భారీ చోరీ చేదించిన పోలీసులు -- మైనర్ దొంగ అరెస్ట్

-మూడు ప్రత్యేక బృందాలతో పోలీసుల దర్యాప్తు వేగవంతం

-17 ఏళ్ల బాలుడు అరెస్ట్ -- దాచిన చోటు నుంచి రూ. 5లక్షలు విలువైన బంగారం, వెండి స్వాధీనం

-వేసవిలో దొంగతనాలపై అప్రమత్తంగా ఉండాలి: సీఐ రేవతమ్మ హెచ్చరిక





**గొలుగొండ మార్చి 20 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా గొలుగొండ మండలంలోని జి.కొత్తూరు గ్రామంలో జరిగిన భారీ చోరీ కేసును పోలీసులు చాకచక్యంగా ఛేదించారు. ఈ విషయాలను నర్సీపట్నం రూరల్ సీఐ రేవతమ్మ శుక్రవారం గొలుగొండలో నిర్వహించిన మీడియా సమావేశంలో వెల్లడించారు. ఈనెల 13న రొంగల దేముడు ఇంట్లో ఎవరూ లేని సమయంలో 2.5 తులాల బంగారం, వెండి ఆభరణాలు చోరీకి గురైనట్లు ఫిర్యాదు చేయగా, డీఎస్పీ పి.శ్రీనివాసరావు ఆదేశాల మేరకు సీఐ రేవతమ్మ, ఎస్ఐ పి.రామారావు ఆధ్వర్యంలో మూడు ప్రత్యేక బృందాలు దర్యాప్తు ప్రారంభించాయి. వాహన తనిఖీల సందర్భంగా అనుమానాస్పదంగా ప్రవర్తించిన 17 ఏళ్ల బాలుడిని అదుపులోకి తీసుకుని విచారించగా, అతడు నేరాన్ని ఒప్పుకుని దాచిన ప్రదేశం నుంచి 32.42 గ్రాముల బంగారం, 75.820 గ్రాముల వెండి ఆభరణాలను అప్పగించాడు. స్వాధీనం చేసుకున్న సొత్తు విలువ సుమారు రూ.5 లక్షలు ఉంటుందని పోలీసులు తెలిపారు. ఫిర్యాదుదారుడు గతంలో ఒక వ్యక్తికి తన ఇంట్లో ఆశ్రయం ఇవ్వగా, ఆ వ్యక్తి ద్వారా బాలుడికి ఇంటి వివరాలు తెలిసి ఈ చోరీకి పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. పట్టుబడిన బాలుడు పాత నేరస్తుడని, గతంలో కూడా పలు చోరీల్లో పాల్గొన్నట్లు విచారణలో బయటపడింది. ఈ సందర్భంగా సీఐ రేవతమ్మ మాట్లాడుతూ వేసవి కాలంలో దొంగతనాలు పెరిగే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గుర్తు తెలియని వ్యక్తులను ఇళ్లలోకి అనుమతించవద్దని, సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే 100 లేదా 112కు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

## హంద్రీనీవా నుండి మార్చి చివర వరకు సాగునీరు ఇవ్వాలి సిపిఎం



**దేవనకొండ మార్చి 20 (అఖండ భూమి న్యూస్):** రబి సీజన్ పంటలు ఇంకా సాగులో ఉన్నందున మార్చి చివరి వరకు హంద్రీనీవా నుండి సాగు నీటిని విడుదల చేయాలని సిపిఎం పార్టీ జిల్లా నాయకులు బి వీరశేఖర్ పార్టీ మండల కమిటీ సభ్యులు ముక్కెళ్ల అశోక్, యూసుఫ్ బాషా లు డిమాండ్ చేశారు శుక్రవారంనాడు స్థానిక సిఐటియూ కార్యాలయం నందు వారు మాట్లాడుతూ పంది కోన రిజర్వాయర్ నుండి వచ్చే సాగునీరు ను గత మూడు రోజులుగా నిలుపుదల చేశారని పంట చివరి దశలో సాగునీరు అందక రైతులు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని కావున వెంటనే హంద్రీ నీవా కాలువకు సాగునీటిని విడుదల చేయాలని వీరశేఖర్ డిమాండ్ చేశారు, హంద్రీ నీవా కాలువ ద్వారా మండలంలో వేరుశనగ, మొక్కజొన్న ,మిరప మరియు కూరగాయ పంటలు సాగు చేశారని తీరా చివరి దశలో పంట చేతికి వచ్చే సమయంలో సాగునీరు ను నిలుపుదల చేయడం సరైన చర్య కాదని హంద్రీనీవా అధికారులు క్షేత్రస్థాయిలో తగినంత సమాచారం తీసుకొని సాగునీటిని నిలుపుదల చేయాల్సి ఉండిందని అయితే అధికారులు గుడ్డిగా తమకు నచ్చిన పద్ధతుల్లో సాగునీటిని నిలుపుదల చేశారని విమర్శించారు, వెంటనే హంద్రీనీవా కు నీటిని విడుదల చేయాలని మార్చి చివరిదాకా నీటిని విడుదల చేస్తే చేతికొచ్చిన పంటలు రైతులు కందుతాయని పేర్కొన్నారు రైతులకు నష్టం కలిగితే అన్ని హంద్రీనీవా అధికారులు మరియు ప్రభుత్వమే బాధ్యత వహించాలనీ వారు పేర్కొన్నారు ఇప్పటికే మండలంలో అధిక వర్షాల వలన,పండిన పంటకు సరైన గిట్టుబాటు ధర లేకపోవడం,నిజమైన ఉల్లి రైతులకు పరిహారం రాకపోవడం తో రైతులు తీవ్ర ఆర్థికపరమైన ఇబ్బందులు గురవుతున్నారని మరొకసారి తెలిసి రైతులకు అన్యాయం చేయొద్దని వారు పేర్కొన్నారు అధికారులు మొండిగా వస్తే సిపిఎం పార్టీ రైతులతో కలిసి విస్తృత ఆందోళనలు నిర్వహిస్తామని వారు పేర్కొన్నారు.

## పంచాయతీ కార్యదర్శిగారూ... తాగునీరు ఇప్పించండి

గడిచిన 25 రోజులుగా తాగునీటికై ప్రజల ఇక్కట్లు




**శంఖవరం మార్చి 20 (అఖండ భూమి న్యూస్):** మండల కేంద్రం శంఖవరంలోని మూడు ప్రధాన వీధుల్లోని ప్రజలు గడిచిన 25 రోజులుగా తాగునీరు లేక తీవ్ర ఇక్కట్లు ఎదుర్కొంటుండడంతో పంచాయతీ కార్యదర్శి గారు... తాగునీరు ఇప్పించండి... మాట నిలుపుకోండంటూ సచివాలయం 1కు చేరుకుని మధ్యవీధి ప్రజలు మొరపెట్టుకున్నారు. దీనిపై ప్రజల పక్షాన్న, వారి మద్ధతుతో సామాజిక కార్యకర్త మేకల కృష్ణ, బొమ్మిడి సత్యనారాయణ (చిట్టిబాబు) తొలుత స్థానిక ఎంపిడిఓ కిశోర్ కు, ఆర్ డబ్ల్యుఎస్ ఎస్ఇ కు పిర్యాదు చేసారు. దీనితో ఆర్ డబ్ల్యుఎస్ జెఇ మారుతీ రాము, పంచాయతీ కార్యదర్శి అప్పలరాజు క్షేత్రస్థాయికి చేరుకుని ప్రజల తాగునీటి ఇక్కట్లను పరిశీలించి, 48 గంటల్లోగా తాగునీటి సమస్యను పరిష్కరిస్తామని స్థానికులకు హామీనిచ్చారు. అధికారులు హామీనైతే ఇచ్చారు గాని, వారిచ్చిన 48 గంటలు కాదు కదా... 148 గంటలు దాటినప్పటికీ అధికారుల్లో ఎటువంటి చలనం లేకపోయే సరికి, శంఖవరంలో సచివాలయం 1కు చేరుకున్న ప్రజలు తాగునీటికి మీరు తీసుకుంటామన్న చర్యలు ఏమైపోయాయని పంచాయతీ కార్యదర్శిని డిమాండ్ చేసారు. ఇంటి పన్నులపై ఉన్న శ్రద్ధ, ప్రజలకు మౌళిక సౌకర్యాల కల్పనలోనూ ఉండాలని, ప్రజలకు తాగునీరు కల్పించడమనేది పంచాయతీ కార్యదర్శికి ప్రధాన కర్తవ్యమని, ఇప్పటికైనా ఆర్ డబ్ల్యుఎస్, పంచాయతీ అధికారులు దృష్టి సారించి, తాగునీటి సమస్య పరిష్కరించకపోతే జిల్లా కలెక్టర్ వద్దకు వెళతామని మేకల కృష్ణ అన్నారు. దీనిపై పంచాయతీ కార్యదర్శి అప్పలరాజు మాట్లాడుతూ పైపులైన్ కాంట్రాక్టర్ అందుబాటులోకి రాకపోవడంతో ఆలస్యమైనదని, సోమవారం నాటికి పనులు పూర్తిచేసి, ప్రజలకు తాగునీటి సరఫరా చేస్తామని హామీనిచ్చారు. కార్యక్రమంలో గ్రామస్తులు గాడికొయ్యల ప్రకాష్, పిల్లా రాఘవ, రేలంగి సుబ్బారావు, దాసరి బాబులు (హరేరామ్), చల్లపల్లి సుబ్బారావు, రామకుర్తి లింగయ్య, రేలంగి సూర్య, పెనుపోతుల మణికంఠ, కర్రి శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.

## నందికొట్కూరు నియోజకవర్గం ముస్లిం సోదరులకు పవిత్ర రంజాన్ సందర్భంగా శుభాకాంక్షలు..!!

వైయస్సార్సీపి రాష్ట్ర యువజన విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్..బైరెడ్డి.సిద్ధార్థ రెడ్డి




**నందికొట్కూరు మార్చి 20 (అఖండ భూమి న్యూస్):** నియోజకవర్గ సమన్వయకర్త డా. దారా.సుధీర్ ,వైసిపి రాష్ట్ర యువజన విభాగ వర్కింగ్ ప్రెసిడెంట్ బైరెడ్డి.సిద్ధార్థ రెడ్డిపవిత్ర రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని ముస్లిం సోదరులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రంజాన్ మాసం అనేది విశ్వాసం,నియమశీలత, త్యాగం,కరుణ వంటి మహోన్నత విలువలను మన జీవన విధానంలో ప్రతిబింబించే ఆధ్యాత్మిక యాత్ర అని పేర్కొన్నారు.ఉపవాస దీక్షలు మనస్సును పరిశుభ్రం చేయడమే కాకుండా,అవసరంలో ఉన్నవారి పట్ల సానుభూతి కలిగించే గొప్ప సాధనమని అన్నారు.సమాజంలో ఐక్యత,సోదరభావం,పరస్పర గౌరవం మరింత బలపడేలా ముస్లిం సోదరులు దానధర్మాలు,సేవా కార్యక్రమాల ద్వారా రంజాన్ యొక్క నిజమైన స్ఫూర్తిని చాటి చెబుతారని పేర్కొన్నారు.ఈ పవిత్ర సందర్భంలో ప్రతి ఇంటా ఆనందం వెల్లివిరియాలని,ప్రతి హృదయంలో శాంతి నిండాలని,సమాజంలో సౌభ్రాతృత్వం చిరస్థాయిగా నెలకొనాలని నియోజకవర్గ సమన్వయకర్త డా.దారా.సుధీర్ ,వైసిపి రాష్ట్ర యువజన విభాగ వర్కింగ్ ప్రెసిడెంట్ బైరెడ్డి.సిద్ధార్థ రెడ్డి ఆకాంక్షించారు.విశ్వాసం మనకు దారి చూపుతుంది.దయ మనలను కలుపుతుంది.సేవ మన సమాజాన్ని ఉన్నత స్థాయికి తీసుకెళ్తుంది -- ఇదే రంజాన్ సందేశం అని వారు స్పష్టం చేశారు.

# యర్రవరం గ్రామ పంచాయతీలో సీసీ రోడ్ నిర్మాణం అనుమతులపై వివరణ కోరిన మాజీ సర్పంచ్ నీరుకొండ

సాకులు చెబుతున్న అధికారులు...





**ఏలేశ్వరం, మార్చి 20 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ జిల్లా ఏలేశ్వరం మండలం యర్రవరం గ్రామంలో ప్రభుత్వ ధనంతో ప్రజల ప్రభుత్వ కమ్యూనిటీ స్థలం మధ్యలోంచి ఎటువంటి అనుమతులు లేని అనధికార ప్రయివేట్ పొలంలోకి సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టడంపై, మాజీ సర్పంచ్ నీరుకొండ సత్యనారాయణ ఆగ్రహం వ్యక్తం చేశారు.యర్రవరం గ్రామ పంచాయతీ అభివృద్ధి అధికారిని సీసీ రోడ్డు నిర్మాణం,పై తగు వివరణ కోరగా నిరాకరిస్తున్నాడన్నారు.పంచాయతీ అభివృద్ధి అధికారిగా బాధ్యతలు తీసుకుని మూడు నెలల గడుస్తున్నా,ఇప్పటివరకు విధులు నిర్వహించిన కార్యదర్శి బాధ్యతలు అప్పగించ లేదంటూ పొంతనలేని సమాధానం చెబుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదే విషయంపై మండల పరిషత్తు అభివృద్ధి అధికారికి ఫిర్యాదు చేశారు ఈ సందర్భంగా నీరుకొండ సత్యనారాయణ మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వ ధనాన్ని దుర్వినియోగం దిశగా యర్రవరం గ్రామపంచాయతీ అధికారులు పనిచేస్తున్నారని అన్నారు.గ్రామంలో ప్రజల ప్రభుత్వానికి సంబంధించిన స్థలంలోంచి ఎటువంటి అనుమతులు లేని ప్రైవేట్ వ్యక్తుల పొలాల్లోకి సిమెంట్ రోడ్డు నిర్మాణం చేపట్టడంపై వివరణ ఇవ్వాలని కోరారు. ఇప్పటికే ఇదే విషయంపై జిల్లా కలెక్టర్, జిల్లా పంచాయతీ అధికారి, తదితర జిల్లా స్థాయి అధికారులకు తెలియపరచడం జరిగిందని అన్నారు. ఇదే విషయంపై గ్రామ కార్యదర్శిని వివరణ కోరగా నాకు ఇంకా బాధ్యతలు అప్పగించలేదు అంటూ హాస్యస్పదంగా బదులిస్తున్నారని తెలిపారు.తక్షణమే దీనిపై సంభందిత చర్యలు చేపట్టి అక్రమాలకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

# పాదయాత్రగా భద్రాచలం బయలుదేరిన ఏలూరు రాములోరి భక్తులు

జెండా ఊపి ప్రారంభించిన బిజెపి నాయకులు సింగిలిదేవి సత్తిరాజు



**ప్రత్తిపాడు, మార్చి 20 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం ఏలూరు గ్రామానికి చెందిన సుమారు 35 మంది భద్రాచలం పాదయాత్రగా బయలుదేరారు.ఈ పాదయాత్రను కాకినాడ జిల్లా కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు మరియు మాజీ అన్నవరం దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ మెంబెర్ సింగిలిదేవి సత్తిరాజు జెండా ఊపి ప్రారంభించారు.పాదయాత్రకి వెళ్తున్న భక్తుడు కొట్టేటి నాని మాట్లాడుతూ సుమారుగా 11 సంవత్సరాలగా పాదయాత్రగా శ్రీరామనవమికి సీతారాముల కళ్యాణానికి పాదయాత్రగా బయలుదేరి వెళ్లి శ్రీరామ కళ్యాణాన్ని తిలకిస్తామని,భద్రాద్రి శ్రీ సీతారాముల ఆశీస్సులు మా ఏలూరు గ్రామంపై ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు.ఈ పాదయాత్రలో దాడిశెట్టి శేషగిరి,బారసాల కృష్ణ,రొంగల చిన్నా,నామ మణికంఠ,కంబాల ధర్మయ్య,ఒడుగుల రావు,ఉంగరాల కృష్ణ,సత్యం శెట్టి సాయి,రాము తదితరులు భక్తులు పాదయాత్రలో పాల్గొన్నారు.

# గొలుగొండ కేజీబివిలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

మహిళల సాధికారతపై అవగాహన -- సమానత్వమే సమాజ ప్రగతికి మార్గమని పిలుపు





**గొలుగొండ మార్చి 20 (అఖండ భూమి న్యూస్):** గొలుగొండ మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ అధికారి కె. శ్రీగౌరి అధ్యక్షతన స్థానిక కేజీబీవీ పాఠశాలలో శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన చిడిగుమ్మల పిహెచ్సీ వైద్యాధికారి డాక్టర్.అనిత మహిళా దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు. సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో కీలకమని, వారు విద్య, ఉద్యోగాలు, రాజకీయ రంగాల్లో ముందుకు వచ్చి ఆదర్శంగా నిలవాలని సూచించారు. మహిళలు పిల్లలను చిన్నప్పటి నుంచే సన్మార్గంలో తీర్చిదిద్దాలని, లింగ వివక్ష లేకుండా ఆడ, మగ పిల్లలను సమానంగా చూడాలని తెలిపారు. ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టి పోషకాహారం తీసుకుంటే కుటుంబం కూడా ఆరోగ్యంగా ఉంటుందని చెప్పారు. మహిళా శిశు సంక్షేమ శాఖ అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సీడీపీఓ ఆధ్వర్యంలో మహిళా సిబ్బందిని సన్మానించి మమెంటోలు, సాలువాలు అందజేశారు. 2026 మహిళా దినోత్సవ థీమ్ "రైట్స్, జస్టిస్, యాక్షన్ ఫర్ ఆల్ వుమెన్ అండ్ గర్ల్స్"కు అనుగుణంగా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్, వన్ స్టాప్ సెంటర్, డిసిపియు, ఆరోగ్య శాఖ సిబ్బంది, శిశు గృహ సిబ్బంది, కేజీబీవీ విద్యార్థులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.


# కూటమి ప్రభుత్వానికి మంచి బుద్ధిని ప్రసాదించాలని ప్రజలకు మంచి చేయాలని సూపర్ సిక్స్ అమలు చేయాలని శ్రీ పరాభవ నామ సంవత్సరం





**మార్చి 20 (అఖండ భూమి న్యూస్):** పూజలు నిర్వహించిన మాజీ ఎంపీ మార్గాని భరత్ గారి కుటుంబం గత కొన్ని నెలలుగా అనేక సంఘటనలు లడ్డు కల్తీ, పాల కల్తీ, విచ్చలవిడి మద్యం మాఫియా, అక్రమ కట్టడాలు, ఇలా చెప్పుకుంటే పోతే అంతా ప్రజాకంటక పాలన అని భరత్ అన్నారు, కార్యకర్తలకు బీమా పత్రాలు అందచేసిన భరత్.. రాజమహేంద్రవరం; అఖండ భూమి; రాజమండ్రి సిటీ పార్టీ కార్యాలయం నందు ఉగాది వేడుకలు. పాల్గొన్న పార్టీ శ్రేణులు శ్రీ పరాభవ నామ సంవత్సరం ఉగాది వేడుకలు పార్టీ కార్యాలయంలో తమ కుటుంబ సభ్యులతో నిర్వహించిన వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధికార ప్రతినిధి రాజమండ్రి మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ గారు, పాల్గొన్న పార్టీ సి.ఈ.సి సభ్యులు, మాజీ రుడా చైర్మన్ రౌతు సూర్య ప్రకాశరావు గారు, పార్టీ శ్రేణులు, వివిధ విభాగాల అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు తొలుత లక్షివారపు పేట, పార్టీ నాయకులు మహాలక్ష్మి వారి మిత్ర బృందం ఆధ్వర్యంలో సోమాలమ్మ అమ్మ వారి జాతర లో పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు పండితులు విశ్వనాథ శాస్త్రి గారి ఆధ్వర్యంలో పూజా కార్యక్రమం, పంచాంగ శ్రవణము నిర్వహించారు. భరత్ గారు మాట్లాడుతూ శ్రీ పరాభవ నామ సంవత్సరం ఉగాది పండుగ ఆంధ్ర రాష్ట్ర ప్రజల వారి కుటుంబాలు, అలాగే ప్రత్యేకముగా రాజమండ్రి ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని అలాగే ప్రస్తుత అలాగే కొత్త తెలుగు సంవత్సరాది రోజున కార్యకర్తలకు తొలి విడతగా ని బీమా పత్రాలను అందచేసిన భరత్ గారు, త్వరలో అందరికీ ఈ బీమా పత్రాలు అందచేసే కార్యక్రమం జరుగుతున్నది అని తెలిపారు. పూజ కార్యక్రమం అనంతరం ప్రసాద వితరణ చేసిన మార్గాని భరత్.

# రంజాన్ ప్రత్యేక ప్రార్థనల ఏర్పాట్లను పరిశీలించిన ; మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, టీడీపీ.నాయకులు



**చిలకలూరిపేట మార్చి 20 (అఖండ భూమి న్యూస్):** పవిత్రమైన రంజాన్ పండుగను పురస్కరించుకుని పట్టణంలోని అడ్డరోడ్డు సెంటర్ వద్ద ఉన్న ఈద్గా వద్ద ముస్లిం సోదరులు శనివారం నాడు ఈద్-ఉల్-ఫితర్ నమాజ్ చేసుకునేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ సందర్భంగా అక్కడ జరుగుతున్న పనులను మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పఠాన్ సమద్ ఖాన్ టిడిపి మైనార్టీ సెల్ విభాగం నేతలు అంజుమన్ కమిటీ సభ్యులు పరిశీలించారు ఈ కార్యక్రమంలో పఠాన్ జాఫర్ ఖాన్, షేక్ జానీభాష అజారుద్దీన , వేట పాలెం సుభాని, ముల్లా కరీముల్లా, మూట కరిముల్లా, రియాజ్,మజారుద్దీన్, బ్యాంక్ బాజీ,షేక్ దరియావలి , ఖాసిం, షా వలి,అహమ్మద్,ఉమర్, అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు.

# ఈ పరాభవ నామ సంవత్సరంలో అందరికీ మంచి జరగాలి

– ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్

– పంచాగం శ్రవణానికి కుటుంబ సభ్యులతో హాజరు



**రాజమహేంద్రవరం మార్చి 20 (అఖండ భూమి న్యూస్):** శ్రీ పరాభవ నామ సంవత్సరంలో ప్రజలందరికీ మంచి జరగాలని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్, ఆయన సతీమణి మాజీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి భవానీ ఆకాంక్షించారు. శ్రీ పరాభవనామ సంవత్సరా (ఉగాది) న్ని పురస్కరించుకుని స్థానిక తిలక్ రోడ్డులోని రెడ్డీస్ కన్వెన్షన్ హాల్లో తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యుల కోసం ఏర్పాటు చేసిన ఉగాది ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన పంచాగం శ్రవణానికి ఆయన కుటుంబ సభ్యులైన మాజీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి భావనీ, మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు, నగర తొలి మహిళ మేయర్ ఆదిరెడ్డి వీర రాఘవమ్మ, ఆయన సోదరి అపర్ణ తదితరులతో కలిసి హాజరయ్యారు. అలాగే వారితో పాటు టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ కూడా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ముందుగా వినాయక పూజ చేసి బ్రాహ్మణులు పంచాగ శ్రవణం చేశారు. అనంతరం ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ తెలుగు సంస్కృతి వినూత్నం, పండుగలు విభిన్నమైనవి అని అన్నారు. ఉగాది పచ్చడి జీవితాన్ని ప్రతిబింబిస్తుందని.. పులుపు, తీపి, వగరు, చేదు, కారం వంటి రుచులు ఉంటాయన్నారు. జీవితంలో కష్టసుఖాలు, ఆనంద దుఃఖాల్లాగే ఈ రుచులన్నీ కలగలిసి ఉంటాయని వివరించారు. తెలుగు పండుగలు సంక్రాంతి మొదలుకొని అన్ని పండుగలకు విశిష్టత ఉందన్నారు ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్. తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలోనే గోదావరి పుష్కరాలు నిర్వహించే గౌరవం తనకు దక్కిందన్నారు ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ప్రజా సంక్షేమం విషయంలో కూటమి ప్రభుత్వం వెనుకడుగు వేయడం లేదన్నారు.

**జాబ్ క్యాలెండర్ :** తెలుగు సంవత్సరాది ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని జాబ్ క్యాలెండర్‌ను కూటమి ప్రభుత్వం ప్రకటించిందన్నారు. నిర్దేశిత సమయంలో పరీక్షలు నిర్వహించి పోస్టుల భర్తీ చేయనుందన్నారు. ఇకపై ప్రతి ఏటా ఉగాదికి ప్రభుత్వ ఉద్యోగాల ప్రకటన ఉంటుందని నిరుద్యోగ యువతకు ఉగాది సందర్భంగా మంత్రి లోకేశ్ హామీ ఇచ్చారని అన్నారు. యువతకు ఆయన ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారని వివరించారు. ఇక పోటీ పరీక్షలకు సిద్ధం కావాలంటూ నిరుద్యోగ యువతకు ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. అలాగే వికలాంగులకు ఉగాది కానుకగా దివ్యాంగ శక్తి పథకం పేరిట ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం చేసే సౌలభ్యాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రారంభించడం దివ్యాంగులకు ఇచ్చే ప్రాధాన్యతల్లో ఒకటన్నారు.

**నగరాభివృద్ధికి విశేష కృషి :** నగరాభివృద్ధికి తాను విశేషంగా కృషి చేస్తున్నట్టు తెలిపారు. నగరంలో సుమారు రూ. 290 కోట్లతో అభివృద్ధి పనులు జరుగుతుండగా వాటిలో కొన్నింటికి ప్రారంభోత్సవాలకు జరగ్గా మరి కొన్ని ప్రారంభించుకోవాల్సి ఉందన్నారు. కూటమి అధికారంలోకి వచ్చిన ఈ 20 నెలల్లో అనేక సవాళ్లను ఎదుర్కొన్నామన్నారు. మంచి పాలన అందించగలుగుతున్నామన్నారు. నగరంలో ఇంకా అనేక అభివృద్ధి పనులు చేయాల్సి ఉందని పుష్కరాల నాటికి అన్ని పనులు పూర్తవుతాయన్నారు.


**వైకాపా అన్ని విధాలుగా దిగజారిపోయారు :** కాగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్ని విషయాల్లో చాలా నీచంగా దిగజారిపోతున్నారని మండిపడ్డారు. ప్రతి చిన్న అంశాన్ని రాజకీయం చేయాలని చూస్తుండడం సరైన విధానం కాదన్నారు. ఈ విషయంలో నగరానికి చెందిన ఒక మాజీ ప్రజా ప్రతినిధి అయితే నీచాతి నీచంగా వ్యవహరిస్తున్నారని దుయ్యబట్టారు. ఏది ఏమైనా దేవుడి కరుణ... దయ అందరిపై ఉండి ఈ శ్రీపరాభవనామ సంవత్సరంలో అందరికీ మంచి జరగాలని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ఆకాంక్షించారు. తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో అభిమానులు పాల్గొన్నారు.

# మూలస్థాన అగ్రహారం శివాలయం అర్చకులు కాళ్లకూరి సత్యనారాయణమూర్తికి జిల్లా ఉగాది పురస్కారం



**ఆలమూరు,మార్చి 20(అఖండ భూమి న్యూస్):** ఆలమూరు మండలం మూలస్థాన అగ్రహారం శివాలయం అర్చకులు ప్రముఖ శైవాగమ పండితులు కాళ్లకూరి సత్యనారాయణమూర్తికి జిల్లా ఉత్తమ అర్చకులుగా ఉగాది పురస్కారం దక్కింది. శ్రీ పరాభవ నామ సంవత్సరం ఉగాది వేడుకలు అమలాపురం కలక్టర్ కార్యాలయం వద్ద జరిగింది.జిల్లా ఎండోమెంట్ అసిస్టెంట్ కమిషనర్ వి.సత్యనారాయణ, ఆర్డీవో జి.మమ్మీ లు ఆయనను సత్కరించి ఈ పురస్కారం అందించారు.పురష్కారం అందుకున్న కాళ్లకూరిని ఆలయ చైర్మన్ ఉప్పులూరి సత్తిపండు,ఈవో మద్దూరి శివరామకృష్ణ లు అభినందించారు.

# ఓడలరేవు బీచ్ లో సముద్ర స్నానానికి దిగి విద్యార్థి గల్లంతు



**అల్లవరం ( అఖండ భూమి న్యూస్)** అల్లవరం మండలం ఓడలరేవు బీచ్ లో విషాదకరమైన సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది సముద్ర స్నానానికి స్నేహితులుతో కలిసి స్నానం చేస్తుండగా విద్యార్థి గల్లంతయ్యాడు అతను అమలాపురం నారాయణపేట కు చెందిన దొమ్మేటి లోకేష్ (16) గా గుర్తించారు .అతని ఆచూకీ కోసం మెరైన్ పోలీసులు,గజ ఈతగాళ్లు తో గాలింపు చర్యలు చేపట్టారు. మిగిలిన వారు సురక్షితంగా ఒడ్డుకు చేరుకోగా లోకేష్ ఆచూకీ లభ్యం కాలేదు.

# ఘనంగా డాక్టర్ యం. శ్రీనివాసరావు జన్మదిన వేడుకలు



**త్రిపురాంతకం మార్చి 20 (అఖండ భూమి న్యూస్):** త్రిపురాంతకం మండలంలోని స్థానిక వైద్యులు డాక్టర్ యం. శ్రీనివాసరావు డిప్యూటీ డిఎంహెచ్ఓ పుట్టినరోజు సందర్భంగా యర్రగొండపాలెం నియోజకవర్గం మాలఐక్య వేదిక ఆధ్వర్యంలో శుక్రవారం ఆయన నివాసంలో కేక్ కటింగ్ చేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ యం. శ్రీనివాసరావు సమాజానికి అంకితభావంతో సేవలందిస్తూ అనేకమంది రోగులకు నూతన జీవాన్ని ప్రసాదించారని, ఆయన వైద్య నైపుణ్యం, కరుణతో కూడిన వైఖరి ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించిందని, పేదలకు అందుబాటులో చికిత్స అందించాలనే సంకల్పంతో నిరంతరం కృషి చేస్తున్నారని, ఆయన సేవలు వైద్య రంగంలో ఆదర్శప్రాయంగా నిలుస్తున్నాయని, కాబట్టి ఇలాంటి మహనీయుల సేవలు సమాజానికి మార్గదర్శకంగా నిలవాలని ఆకాంక్షిస్తూ, ఆయన అందిస్తున్న వైద్య సేవలను స్మరించుకోవటం ఎంతో గర్వకారణమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాల ఐక్యవేదిక అధ్యక్షులు ఎలిసేల కోటేశ్వరరావు, అంబేద్కర్ అధ్యక్షులు తప్పెట్ల జ్ఞానయ్య, బొందలపాటి బాల నాసర్ (శశి బిల్డర్ ), మాలపాటి మోహన్ దాస్ , పాడిబండ్ల సుబ్రహ్మణ్యం, బొందలపాటి చిన్న వెంకట స్వామి, గొట్టిముక్కుల నాసరయ్య, యోహాను, అంజి, కనకయ్య, రమేష్ అంబేద్కర్ యూత్ తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన చిలకలూరిపేట వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్ కరిముల్లా

టీడీపీ పట్టణ అధ్యక్షుడు సమద్ ఖాన్





**చిలకలూరిపేట మార్చి 20( అఖండ భూమి న్యూస్):** పవిత్ర రంజాన్ పర్వదినం సందర్భంగా నియోజకవర్గ ,ముస్లిం సోదర, సోదరీమణులకు చైర్మన్ కరిముల్లా, టీడీపీ పట్టణ అధ్యక్షుడు సమద్ ఖాన్ పండగ శుభాకాంక్షలు తెలియ చేశారు.ఎంతో పవిత్రమైన రంజాన్ మాసం అంతా నియమనిష్ఠలతో, కఠోరమైన ఉపవాసాలతో,దైవ ప్రార్థనలతో గడపి, పేద వారికి సాయం చేస్తూ భక్తి శ్రద్ధలతో జరుపుకుంటారన్నారు. త్యాగం, సేవానిరతి, పవిత్రతలకు ప్రతీకైన రంజాన్ పర్వదినం జిల్లా ప్రజలు ఘనంగా జరుపుకోవాలని సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. దైవ చింతన, భక్తి శ్రద్ధలతో కఠిన ఉపవాస దీక్షలు ఆచరిస్తూ ముస్లిం సోదరులు అల్లాహ్ ను కొలవడం ఆదర్శప్రాయమని తెలిపారు. అల్లాహ్ కృపతో ఈ రంజాన్ పర్వదినం ప్రతి ఒక్కరి జీవితాలలో కొత్త వెలుగులు నింపాలని తెలిపారు.

**ప్రత్యేక చర్యలు....**

రంజాన్ (ఈద్ ఉల్ ఫితర్) సందర్భంగా ఈద్గా ల వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేయడానికి భారీ సంఖ్యలో ముస్లిం సోదరులు మసీదులకు రానున్న నేపథ్యంలో పోలీస్ సిబ్బంది అందరూ అప్రమత్తంగా ఉంటూ బందోబస్తు విధులు నిర్వహించాలని, వాహనాల రాకపోకలకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రణాళికాబద్ధంగా ట్రాఫిక్ క్రమబద్ధీకరణ చర్యలు చేపట్టాలని వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్ కరిముల్లా ,పట్టణ అధ్యక్షుడు సమద్ ఖాన్ తెలిపారు.

# ముస్లీం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు

ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు పఠాన్ రసూల్ ఖాన్

మీడియా ఇంచార్జ్( ఆవుల. ఏసుబాబు )బిట్టు





**యర్రగొండపాలెం మార్చి 20 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం నియోజకవర్గంలోని ముస్లీం మైనారిటీ సోదరులకు యర్రగొండపాలెం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు పఠాన్ రసూల్ ఖాన్ రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పఠాన్ రసూల్ ఖాన్ మాట్లాడుతూ రంజాన్ మాసం పరమ పవిత్రమైనదని అన్నారు.ఈ మాసంలో పేదవారికి సంపాదించిన దానిలో కొంతమేర ధాన ధర్మాలు చేయడం గొప్ప విషయమన్నారు.వేసవిని సైతం లెక్క చేయకుండా ఉపవాసాలు ఉండటం చాలా కష్టమైన అంశమని తెలిపారు. నియమ నిష్ఠలతో నెల రోజుల పాటు ఉపవాసాలు ఉండి రంజాన్ పండుగ జరుపుకుంటున్న ముస్లీం సోదరులు సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.యర్రగొండపాలెం మొట్టమొదటి ప్రెస్ క్లబ్ రిజిస్ట్రేషన్ నెంబర్ 317/2021 మీడియా ఇంచార్జ్( ఆవుల. ఏసుబాబు )బిట్టు

# పప్పుశెట్టిపాలెం కేసుపై మాజీ ఎమ్మెల్యే గణేష్ ఆగ్రహం.. రాజకీయ ఒత్తిల్లు వలనే కుట్రలు

-పప్పుశెట్టిపాలెం కేసులో సర్పంచ్ దంపతులకు మద్దతుగా మాజీ ఎమ్మెల్యే గణేష్

-రాబోయే ఎన్నికల్లో మేమే గెలుస్తాం- అధికారులపై కేసులు వెంటాడుతాయి





**గొలుగొండ మార్చి 20 (అఖండ భూమి న్యూస్):** రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గి వైసీపీ నాయకులపై అక్రమ కేసులు బనాయిస్తే భవిష్యత్తులో భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని మాజీ ఎమ్మెల్యే పెట్ల గణేష్ హెచ్చరించారు. గొలుగొండ మండలం పప్పుశెట్టిపాలెం పంచాయతీ నిధుల దుర్వినియోగం ఆరోపణల నేపథ్యంలో 41ఏ నోటీసులు అందుకున్న సర్పంచ్ మాకిరెడ్డి విజయలక్ష్మి దంపతులు గురువారం గొలుగొండ పోలీస్ స్టేషన్‌లో విచారణకు హాజరయ్యారు. విషయం తెలుసుకున్న గణేష్ వెంటనే స్టేషన్‌కు చేరుకొని సర్పంచ్ దంపతులకు మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఎస్ఐ రామారావుతో కేసు వివరాలు తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఇది పూర్తిగా రాజకీయ కుట్ర అని ఆరోపించారు. గ్రామాల్లో అభివృద్ధి చేస్తున్న వైసీపీ నాయకులను ఇబ్బంది పెట్టడమే లక్ష్యంగా కేసులు పెడుతున్నారని విమర్శించారు. పోలీసులు రాజకీయ ఒత్తిళ్లకు లోనవ్వకుండా నిష్పక్షపాతంగా వ్యవహరించాలని సూచించారు. తమకు అధికారంలోకి వచ్చిన తర్వాత ఇలాంటి కేసులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ ఎస్వి గిరిబాబు, ఎంపీపీ గజ్జలపు మణికుమారి, వైస్ ఎంపీపీ సుర్ల ఆదినారాయణ, సర్పంచ్లు అప్పారావు, వైసీపీ నాయకులు జక్కు అప్పలస్వామి నాయుడు మరియు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య సేవా సంఘం ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ ప్రారంభించిన జగ్గంపేట సీఐ తిరుపతిరావు, ఎస్సైలు

ప్రారంభం రోజు దాత రాష్ట్ర ఆర్యవైశ్య డైరెక్టర్ కొత్త వెంకటేశ్వరరావు ( కొండబాబు)



**కాకినాడ జిల్లా జగ్గంపేట మార్చి 20 (అఖండ భూమి న్యూస్):** జగ్గంపేట ఆర్యవైశ్య సేవా సంఘం, వాసవి క్లబ్, వనిత క్లబ్, వాసవి బిటెక్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం వేసవికాలంలో కాకినాడ రోడ్లో గల బాలాజీ జ్యువెలర్స్ ఎదురుగా నిర్వహిస్తున్న ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమం రాష్ట్ర ఆర్యవైశ్య డైరెక్టర్ కొత్తకొండ బాబు ఆర్థిక సహాయంతో నిర్వహించిన మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని జగ్గంపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ తిరుపతిరావు ప్రారంభించగా అతిధులుగా జగ్గంపేట, గండేపల్లి, కిర్లంపూడి ఎస్సైలు రఘునాధరావు, శివ నాగబాబు, సతీష్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ తిరుపతిరావు మాట్లాడుతూ ఆర్యవైశ్య సేవా సంఘం, వారి అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో దాతల సహకారంతో ప్రతి సంవత్సరం వేసవికాలం నాలుగు నెలలపాటు ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని రాష్ట్రం నుంచే కాకుండా దేశ విదేశాల్లో ఉన్న ఆర్యవైశ్యులు కూడా ఈ మజ్జిగ పంపిణీలో పాల్పంచుకోవడం ఈ సందర్భంగా వారిని కూడా అభినందిస్తున్నామని ఆయన అన్నారు. అనంతరం ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో ఆర్య వైశ్య సేవా సంఘం జగ్గంపేట అధ్యక్షులు కొత్త కొండబాబు ఆధ్వర్యంలో బ్రహ్మశ్రీవేదమూర్తులు,వాస్త,జ్యోతిష్యరత్న, గ్రామపురోహితులు, మామిళ్లపల్లి అయ్యప్ప శర్మ వారిచే శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది పంచాంగ శ్రవణం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మానేపల్లి బంగారాజు, ధారా శ్రీనివాస్, నీట్టల శ్రీనివాస్, బొండా వీర సత్య, ముమ్మిడివరపు లలిత బాబు, కంచర్ల బాబు తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు సంస్కృతికి ప్రతీక ఉగాది

పరాభవ ఉగాది ప్రజలందరికీ మేలు చేకూర్చాలి...

రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల మోహనరావుకు గండేపల్లి మండల టిడిపి నాయకులు ఉగాది శుభాకాంక్షలు...



**కాకినాడ జిల్లా గండేపల్లి మార్చి 20 (అఖండ భూమి న్యూస్):** పరాభవ నామ ఉగాది సంవత్సరం తెలుగు ప్రజలు మరీ ముఖ్యంగా గండేపల్లి మండల ప్రజల జీవితాల్లో ఆయురారోగ్యాలు, ఆనందాలు నింపాలని రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్, గండేపల్లి మండల టిడిపి అధ్యక్షులు పోతుల మోహనరావు ఆకాంక్ష వ్యక్తం చేశారు. గండేపల్లి మండలం సింగరం పాలెం గ్రామం లో గండేపల్లి గ్రామ టిడిపి అధ్యక్షులు బొల్లం రెడ్డి రామకృష్ణ ఆధ్వర్యంలో శ్రీ పరాభవ నామ ఉగాది శుభాకాంక్షలు తెలియజేసి ఘనంగా సత్కరించారు. పంచాంగ శ్రవణం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మోహనరావు మాట్లాడుతూ తెలుగు సంస్కృతికి ప్రతీక ఉగాది అని, వసంత మాసం లో వచ్చే ఈ పండుగకు ప్రకృతి అంతా శోభాయమానంగా ఉంటుందన్నారు. ఈ సంవత్సరంలో అందరికీ మేలు జరగాలన్నారు. ఎన్డీఏ కుటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్, ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఆధ్వర్యంలో అటు రాష్ట్రంలోనూ, ఇటు నియోజకవర్గంలోనూ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలతో నియోజకవర్గాన్ని ప్రగతి పదంలో నడిపిస్తున్నారని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో కంటిపూడి రామయ్య, బొల్లంరెడ్డి రామకృష్ణ, వెంపాటిరాజు, ఆళ్ల సత్తిబాబు, పైల వెంకన్న, ముంగర సూర్యారావు, వెంపాటి సతీష్, చిటికెల కన్నబాబు, నాలం వీరబాబు, ఉప్పలపాటి సత్తిబాబు, ఉండవిల్లి రాధాకృష్ణ, వెంపాటి రాంబాబు, కంటిపూడి సత్యనారాయణ, చాగంటి కృష్ణమోహన్, బొల్లిన సత్యనారాయణ, గారపాటి రమణ, అంబటి సుబ్బారెడ్డి, నాళం శ్రీను, కోమ్ముకూరి శ్రీను, గుర్రం శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomiteluguDaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559